ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు

# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

## OFFICIAL REPORT

గురువారము, ఫిబ్రవరి 18, 2010

13 వ శా. స. IV సమావేశము, వాల్యూం -- I నంబరు --3

శక సంవత్సరము – 1931, మాఘం – 29

**THURSDAY, THE 18th FEBRUARY, 2010**

13 L.A. IV SESSION, VOL— I No. - 3

29 - Magh, 1931 - S.E.

#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు – 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | ః | శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి |
| ఉప సభాపతి | : | శ్రీ నాదెండ్ల మనోహర్ |
| కార్యదర్శి | ః | శ్రీ ఎస్. రాజ సదారాం |
| సంయుక్త కార్యదర్శులు | ః | శ్రీ డి.శివరావు |
| | | శ్రీ ఎం.వి.వి.సత్యానందం |
| ఉప కార్యదర్శులు | ః | శ్రీ పి. సత్యనారాయణ |
| | | శ్రీ కె. సుభాష్ చంద్రబోసు |
| | | శ్రీ ఎ. రాంరెడ్డి |
| | | శ్రీమతి వి.గిరిజాసుందరి |
| సహాయ కార్యదర్శులు | ః | శ్రీ ఎస్. జయరాం |
| | | శ్రీ కె. సత్యనారాయణరావు |
| | | శ్రీ మహ్మద్ జహీరుద్దీన్ |
| | | శ్రీమతి ఎ. సత్య సాయిలక్ష్మి |
| | | శ్రీ జి. వెంకటకృష్ణ |
| | | శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు |
| | | శ్రీమతి వి. ప్రభ |
| | | శ్రీమతి వై. వెంకట రమణమ్మ |
| | | శ్రీమతి బి. నర్సమ్మ |
| | | శ్రీ పి. రవీందర్ రెడ్డి |
| | | శ్రీమతి ఎ. బెనడిక్టా స్వామి |
| | | శ్రీమతి టి. సుశీల |
| | | శ్రీ ఎమ్.వి.ఎస్. బాపిరాజు |
| చీఫ్ రిపోర్టర్ | ః | శ్రీ ఎల్. తిరుమలరావు |

-------------

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

## అధికార నివేదిక

( 13వ శాసనసభ : )

(4వ సమావేశము : 3వరోజు)

... ....గురువారము, ఫిబ్రవరి 18, 2010

సభ ఉ. గం. 9.00 లకు ప్రారంభమైనది

( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు )

----------

# విషయ సూచిక

1. సభా కార్యక్రమము

వాయిదా తీర్మానముల అనుమతి గురించి

2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు (అనుబంధము –1 & 2)

3. జీరో అవర్

4. సంతాప ప్రతిపాదన

ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ వి.ఎన్.గౌడ్ మృతి పట్ల

5. ప్రభుత్వ బిల్లు

2010, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆస్తులకు (నష్టము కలుగకుండా నివారించు మరియు నష్టపరిహారమును వసూలుచేయు) బిల్లు (ప్రవేశపెట్టబడినది)

6. ప్రకటన

గవర్నరు ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చకు వివిధపార్టీలకు కేటాయించిన సమయం గురించి

7. జీరో అవర్(కొనసాగింపు)

8. గవర్నరు ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ

9. సభా కార్యక్రమము

మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించిన బిల్లుల చెల్లింపుపై ప్రభుత్వ వివరణ గురించి

10. గవర్నరు ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ (కొనసాగింపు)

&&&&&&&&&

# ఆంధ్రప్రదేశ్ శాసన సభ

## గురువారం తేది 18 ఫిబ్రవరి, 2010

(The House met at 9.00 A.M of the Clock of the House and the Hon'ble Speaker was in the Chair.)

## సభా కార్యక్రమము

### వాయిదా తీర్మానముల అనుమతి గురించి

MR. SPEAKER: The Adjournment Motion given notice of by Sri V. Ramakrishna Babu garu and others regarding the alleged high handedness of Police on women workers of Mid-Day Meals Scheme is disallowed.

The Adjournment Motion given notice of by Smt. Vanga Geetha Viswanadh garu and others regarding the problems of the ryots due to spurious seeds and shortage of fertilizers is disallowed.

The Adjournment Motion given notice of by Sri G. Mallesh garu and others regarding the attempts to alienate Government land pertaining to DBR Mills in the City and the need to provide compensation to the workers who lost their livelihood is disallowed.

The Adjournment Motion given notice of by Sri Julakanti Ranga Reddy garu regarding the attempts to encroach upon 22 acres of land of DBR Mills at Bakaram in Hyderabad is disallowed.

We are on fourth day of Assembly. మనకు గవర్నర్స్ అడ్రస్‌పై చర్చ వుంది, బడ్జెట్‌పై చర్చ వుంది. కాబట్టి, అన్ని అంశాలను అందులో చర్చించే అవకాశం వుంది. అందువల్ల, all are disallowed. Let us go to Question-Hour. మనం క్వశ్చన్ అవర్ పూర్తి చేసుకుందాము. ఇప్పుడు, క్వశ్చన్ అవర్ we can take up. Now, Q.No. 1445. Minister for Panchayath Raj.

(ఈ సందర్భంగా ప్రతిపక్ష పార్టీలకు చెందిన గౌరవ సభ్యులు ప్లకార్డులు ప్రదర్శిస్తూ సభకు అంతరాయం కలిగించసాగారు )

చెప్పాను కదండీ. బడ్జెట్‌పై జరిగే చర్చలో మీరు అన్ని విషయాలు ప్రస్తావించవచ్చు. అప్పుడు, ఏం మాట్లాడినా sky is the limit. దయచేసి సహకరించండి. Let us not waste time by demanding adjournment motions. My request is - క్వశ్చన్ అవర్ పూర్తి చేసుకుందాము, దయచేసి సహకరించండి.

(Interruptions)

Please. Let us not waste time. Please take your seats. Everything is important. కాదనడం లేదు. మనకింకా చర్చించడానికి గవర్నర్స్ అడ్రస్‌పై చర్చ వుంది. బడ్జెట్‌పై చర్చ వుంది. ఇంకా డిమాండ్స్ కూడా వున్నాయి. అప్పుడు చర్చించడానికి అవకాశముంది.

(Interruptions)

Q.No. 1445. Minister for Panchayath Raj.

(Interruptions)

Please take your seats. Please take your seats. Please take your seats.

(Interruptions)

Please take your seats. I will ask the Government to make a statement.

(Interruptions)

Please resume your seats. I will direct the Government to make a statement. The Government to please prepare a statement and make statement on Mid-Day-Meals Scheme.

(Interruptions)

మిడ్డే మీల్స్ స్కీం మీద స్టేట్‌మెంట్ చేయమని గవర్నమెంట్‌కు చెప్పాను కదా. ముందుగా క్వశ్చన్ అవర్ పూర్తి చేసుకుందాము.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

## మబ్బుమీద పల్లె నుండి పొలకల వరకు రోడ్డు

ప్రశ్న నెం. 21(1445)

శ్రీ జి. వీరశివా రెడ్డి (కమలాపురం)– గౌరవనీయులైన పంచాయతీ రాజ్ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ. మబ్బుమీద పల్లె నుండి పోలాకల వరకు నాబార్డు క్రింద చేపట్టిన రోడ్డు నిర్మాణాన్ని అర్థాంతరంగా నిలిపి వేసిన విషయం వాస్తవమేనా,

ఆ. రోడ్డు కోసం అటవీ భూమిని సేకరిస్తున్నారా,

ఇ. భూ సేకరణకు నిధుల కొరత మూలంగా రోడ్డు నిర్మాణం పూర్తి కాలేదా,

ఈ రోడ్డును పూర్తి చేయడానికి తీసుకొంటున్న చర్యలేమిటి?

**పంచాయతీ రాజ్ శాఖ మంత్రి (శ్రీ బొత్స సత్యనారాయణ):**

అ. నాబార్డు RIDF XI క్రింద నీరుకొండ మీదుగా మిట్టమీద పల్లి నుండి పోలటాల దేవాలయం వరకు మంజూరు చేయడమయింది. 2.760 కిలోమీటర్ల బి.టి రోడ్డును పూర్తి చేసిన తరువాత అటవీ శాఖ అభ్యంతరాల మూలంగా పనిని నిలిపి వేయడమయింది.

ఆ,ఇ. అటవీ శాఖ నుండి రోడ్డు పని కోసం అనుమతిని పొందే ప్రక్రియ జరుగుతున్నది.

ఈ. వాస్తవ పరిపాలన మంజూరు రూ. 167.50 లక్షలు కాగా, రూ. 285.00 లక్షలకు సవరించిన పరిపాలన మంజూరు కోసం చేసిన ప్రతిపాదనను నాబార్డుకు పంపడమయింది.

శ్రీ జి. వీరశివారెడ్డి ః అధ్యక్షా, పోలటాల దేవస్థానం క్షేత్రానికి నాబార్డు క్రింద రోడ్డు శాంక్షన్ అయ్యి, మూడు, నాలుగు సంవత్సరాలు గడిచిపోయింది. ఫారెస్టు క్లియరెన్స్ కోసం డబ్బు కట్టమని ఫారెస్టు డిపార్టుమెంటు వాళ్లు రాశారు. ఆ డబ్బు కడితే, ఫారెస్లు క్లియరెన్స్ జరిగి రోడ్డు నిర్మాణం పూర్తవుతుంది. కానీ, ఫారెస్టు క్లియరెన్స్ కోసం డబ్బు కట్టనందువల్ల ఆ రోడ్డు పని ఆగిపోయింది. ఆ క్షేత్రానికి ప్రతి సోమవారం కొన్ని వందల వాహనాలలో భక్తులు వెళుతుంటారు. మొన్న శివరాత్రికి దాదాపు రెండు లక్షల మంది భక్తులు వెళ్లడం జరిగింది. కాబట్టి, ఇంతటి ప్రాముఖ్యతగలిగిన ఆ రోడ్డు పనులు డబ్బు లేకపోవడం వల్ల నిల్చిపోవడం దురదృష్టకరం. ఫారెస్టు క్లియరెన్స్ కోసం అవసరమైన డబ్బు నిమిత్తం నాబార్డు రుణం కోసం అడిగితే వారు ఇవ్వమని క్లియర్‌గా చెప్పేశారు. అందువల్ల, ఫారెస్టు క్లియరెన్స్ కోసం అవసరమైన రూ. 42 లక్షలు ప్రభుత్వం వెంటనే చెల్లించి, ఆ రోడ్డు నిర్మాణం పనులు పూర్తి చేయించవలసిందిగా మీ ద్వారా పంచాయతీరాజ్ శాఖ మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ బొత్స సత్యనారాయణ ః అధ్యక్షా, గౌరవ సభ్యులు ప్రస్తావించిన రోడ్డు 2006 వ సంవత్సరం జనవరి నెలలో శాంక్షన్ చేయడం జరిగింది. నిర్మాణ పనులను శ్రీనివాస కన్‌స్ట్రక్షన్ కంపెనీకి 9.99 శాతం తక్కువకే ఎండార్స్ చేయడం జరిగింది. అయితే, రోడ్డు నిర్మాణ ప్రాంతం మధ్యలో రిజర్వు ఫారెస్టు వుండటం వలన, వారు 2.70 కి.మీ. పనిచేసి మిగతా పనిని నిలుపుదల చేయడం జరిగింది. వారు చేసిన పనికిగాను, వారికి రూ. 27.85 లక్షలు మాత్రమే చెల్లించడం జరిగింది. ఆ కంపెనీ ఒప్పందం మేరకు పని పూర్తిచేయనందువలన ఆ కంపెనీకి కాంట్రాక్టు క్యాన్సిల్ చేయడం జరిగింది. తదుపరి, రిజర్వు ఫారెస్టు క్లియరెన్స్ కోసం కేంద్ర ప్రభుత్వం యొక్క మినిస్ట్రీ ఆఫ్ ఎన్విరాన్‌మెంట్‌కు ప్రతిపాదనలు పంపించడం జరిగింది.

ఉ.9.10

ఏదైతే 4.93 హెక్టార్ల అటవీ భూమి వుందో దానికి సంబంధించిన క్లియరెన్స్ కోసం రూ. 48.26 లక్షలను అటవీ శాఖకు చెల్లించాలని వారు చెప్పడం జరిగింది. దానికి సంబంధించిన మొత్తం ప్రతిపాదనలు తయారుచేయడం జరిగింది. అయితే అప్పటికీ ఇప్పటికీ ప్రైస్ ఎస్కలేషన్ చోటు చేసుకుంది కాబట్టి రివైజ్డ్ ఎస్టిమేట్స్ ప్రకారం అది రూ. 165 లక్షల నుంచి రూ. 285 లక్షలకు పెరిగింది. ఈ ప్రతిపాదనలను కూడా నాబార్డుకు పంపడం జరిగింది. నాబార్డును క్లియరెన్స్ కోసం అడుగుతున్నాం . అది వచ్చిన వెంటనే తగు చర్యలు తీసుకుంటామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ జి. వీరశివారెడ్డి ః రివైజ్డ్ ఎస్టిమేట్స్ గవర్నమెంటుకు పంపించారు. ఫారెస్ట్ క్లియరెన్స్ కోసం గవర్నమెంటు ఫారెస్ట్ డిపార్టుమెంటుకు డబ్బు కట్టాలి. ఆ డబ్బు కట్టనిదే వారు క్లియరెన్స్ ఇవ్వరు. రివైజ్డ్ఎస్టిమేట్స్‌ను నాబార్డు ఆమోదిస్తుంది గానీ ఫారెస్ట్ డిపార్టుమెంటుకు ప్రభుత్వం డబ్బు కట్టనిదే పని జరగదు. ఖచ్చితంగా ప్రభుత్వం ఫారెస్ట్ డిపార్టుమెంటుకు డబ్బు చెల్లించాలి. కాబట్టి వెంటనే ఆ మొత్తాన్ని చెల్లించే ఏర్పాటు చేసి పనులు మొదలు పెట్టాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ బొత్సా సత్యనారాయణ ః అధ్యక్షా, ఏదైతే రూ. 48.26 లక్షలుందో అది ప్రభుత్వం కట్టేది కాదు. అది ఎస్టిమేషన్‌లోనే ఇన్‌క్లూడ్ అయి వుంటుంది కాబట్టి నాబార్డు టోటల్ ఎమౌంటును శాంక్షన్ చేయవలసిన అవసరం వుంది. నాబార్డు ఇంతకు ముందు ఇలాంటి చాలా పనులకు మంజూరు ఇవ్వడం జరిగింది. ఈ కేసులో కూడా తొందరగా నాబార్డు నుంచి మంజూరు తీసుకరావడానికి ప్రయత్నం చేస్తామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

## ఎన్.పి.డి.సి.ఎల్ లో వస్తువుల సేకరణ

**ప్రశ్న నెం.22**(1347)

సర్వశ్రీ పి.శంకర్ రావు(సికిందరాబాద్ కంటోన్‌మెంటు) – గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) రాష్ట్రంలో వివిధ పరికరాలను సేకరించడంలో విద్యుత్‌శాఖాధికారులు వందల కోట్లాది రూపాయలను దుర్వినియోగం చేశారన్న విషయం వాస్తవమేనా,

ఆ) వరంగల్‌లోని ఎన్‌పిడిసియల్ అధికారులు ట్రాన్స్‌ఫార్మర్లు, పిన్ ఇన్సులేటర్లు, ఎ.బి.స్విచ్చులు, స్తంభాలు, కండక్టర్లు, శాకిల్స్, ఎర్త్ రాడ్డులు అనేక తదితర సంబంధిత పరికరాలను సేకరించడంలో రూ. 100 కోట్ల వరకు దుర్వినియోగం చేశారన్న విషయం కూడా వాస్తవమేనా,

ఇ) అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

భారీ నీటిపారుదల శాఖామంత్రి( ముఖ్యమంత్రి తరపున)(శ్రీ పొన్నాల లక్ష్మయ్య)ః

అ) లేదండీ

ఆ) లేదండీ

ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

డా. పి. శంకర్‌రావు ః అధ్యక్షా, మంత్రిగారి సమాధానం వింటుంటే చాలా బాధగా వుంది. ప్రతి దానికీ no, no, does not arise అని అంటున్నారు. ఈ పదాలు తీసేసి, ఏదైనా ప్రజలకు కొద్దిగా సమాచారం తెలియజేసే విధంగా వుంటే బాగుంటుంది. There is a news item in Eenadu paper in the month of December,2009. ఎలక్ట్రిసిటీ బోర్డులో వివిధ పరికరాల కొనుగోలుకు సంబంధించి వరంగల్ లో రూ. 100 కోట్ల గోల్‌మాల్ జరిగిందని పత్రికలలో వచ్చింది. ఈ విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా రాలేదా? ఒకవేళ వచ్చివుంటే దానిపై ఏమైనా ఎంక్వైరీ వేశారా, లేదా? ఎంక్వైరీ వేస్తే, ఎంక్వైరీ వేసిన వారెవరు, ఏ అధికారితో వేశారు, ఎప్పుడు వేశారు? సదరు ఎంక్వైరీ అధికారి ఏదైనా రిపోర్టు ఇచ్చారా? ఆ రిపోర్టుతో ప్రభుత్వం సంతృప్తి చెందిందా? సంతృప్తి చెందకుంటే ఏమి చర్యలు తీసుకున్నారో మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య ః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పినదాన్ని బట్టి చూస్తుంటే, డిసెంబరులో వచ్చిన వార్తాపత్రికల కథనం మేరకు ఈ ప్రశ్న వచ్చినట్లుగా కనబడుతోంది.

మిస్టర్ స్పీకర్ ః అసెంబ్లీలో ప్రశ్నలు వార్తాపత్రికల ఆధారంగా రాకూడదు.

డా. పి. శంకర్‌రావు ః సార్, ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా వుండి, ప్రజా సమస్యల పరిష్కారానికి పత్రికలు కృషి చేస్తున్నాయి.

మిస్టర్ స్పీకర్ ః దినపత్రికలలో వచ్చిన వార్తలను ముందు మీరు ఒకసారి వెరిఫై చేయండి. The Questions in the Assembly should not be based on the news items published in Newspapers. కావాలంటే మీరు ఆ సమాచారాన్ని వాడుకోవచ్చు, మీ లైన్ చెప్పవచ్చు . కానీ దాని ఆధారంగానే అసెంబ్లీలో చర్చ జరగకూడదు.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య ః సార్, ఏదేమైనా ఈ వార్తా కథనానికి కారణం – ఈ సమస్యను పూర్తిగా అర్థం చేసుకునే పరిస్థితి వారికి లేనందువల్లే . సార్, సాధారణంగా ఎలక్ట్రిసిటీ బోర్డులో issuance of Work Orders, Closures కంటిన్యుయస్‌గా ప్రతి సంవత్సరమూ జరుగుతూనే వుంటాయి. ఉదాహరణకు 2006-07 లో 3388 వర్క్ ఆర్డర్స్ ఇష్యూ చేస్తే, రూ. 1.94 కోట్ల మేరకు ఇంకా క్లోజ్ చేయవలసినవి 118 వున్నాయి. 2007-08 లో 2374 వర్క్ ఆర్డర్స్ ఇష్యూ చేస్తే, రూ. 20 కోట్ల వరకు ఇంకా 119 వర్క్ ఆర్డర్స్ క్లోజ్ చేయవలసినవి వున్నాయి. 2008-09 లో 2953 వర్క్ ఆర్డర్స్ ఇష్యూ చేస్తే, వాటిలో ఇంకా 345 క్లోజ్ చేయవలసిన అవసరం వుంది. అదే విధంగా ఈ సంవత్సరం ఇప్పటికే 2198 వర్క్ ఆర్డర్స్ ఇష్యూ చేస్తే క్లోజ్ చేయవలసినవి 1971 వున్నాయి. This is an on going process. What happened in 2009? They are trying to close the Work Orders. Work Orders close చేయని 23 మంది సెక్షన్ ఆఫీసర్స్‌ను – మీరు వర్క్ ఆర్డర్స్ క్లోజ్ చేయడం లేదు, పూర్తి స్థాయిలో క్లోజ్ చేయాలని చెప్పి వారిని డ్యూటీ నుంచి రిలీవ్ చేసి కేవలం ఇదే పని మీద ఉండండని చెప్పడం జరిగింది. 2009 లో నిజామాబాదు జిల్లాలో ఈ కార్యక్రమాన్ని తీసుకుంటే, సెప్టెంబర్-అక్టోబర్ నాటికి 18 మంది సెక్షన్ ఆఫీసర్స్ తమ ధర్మాన్ని నిర్వర్తించి, పూర్తి సాయిలో వర్క్ ఆర్డర్స్‌ను క్లోజ్ చేస్తే వారిని మళ్లీ డ్యూటీలోకి తీసుకున్నాం . ఇంకా ఐదుగురు డ్యూటీ లోకి రాలేదు. ఈ పరిస్థితి కొనసాగుతున్న నేపథ్యంలో – వంద కోట్ల గోల్‌మాల్ జరిగిందని వచ్చిన వార్తా కథనానికి అర్థం లేదు. గతం నుంచే ఈ కార్యక్రమం జరుగుతోంది, త్వరితగతిన పూర్తి చేయాలనే ఉద్దేశ్యంతో అధికారులకు బాధ్యత అప్పగించే కార్యక్రమం చేస్తున్నాం . గౌరవ సభ్యులు మాట్లాడుతూ, ఎంక్వైరీ వేశారా అని అడిగారు . ట్రాన్స్‌కో విజిలెన్స్ వాళ్లు దీని మీద ప్రత్యేకంగా దృష్టి సారించారు. వీళ్లు మరొక రెండు మాసాలలో పూర్తి స్థాయిలో చేస్తారు. ఎందుకంటే చాలా వర్క్ ఆర్డర్స్ వున్నాయి కాబట్టి వాటి మీద దృష్టి పెట్టవలసిన అవసరం వుంది. ఈ ప్రశ్న సందర్భంగా ఈ శాఖకు సంబంధించిన విషయాలను సమీక్షించే సందర్భంలో రెండు అంశాలపై గౌరవ సభ్యులకు సమాచారం అందించడానికి ప్రయత్నం చేస్తున్నాను. ఒకటి – ఒక కమిటీని ఏర్పాటు చేస్తున్నాం To ensure transparency, issue and closing of work orders etc., by competent experts to formulate a fool-proof system with the aid of I.T tools. Today, I am ordering constitution of a committee to have fool-proof system, (2) Against the guilty, if any found, after the enquiry by the Vigilance Commission the Government will take action.

డా. పి. శంకర్‌రావు ః చాలా సంతోషం సార్. ఎనర్జీ డిపార్టుమెంటులో వున్న సెక్రటరీగారు గానీ, ట్రాన్స్‌కో లో వున్న సియండి గారు గానీ , చాలా మంచి అధికారులున్నారు. ప్రజలకు ముఖ్యంగా కావలసింది వాటర్, కరెంటు . ఈ శాఖలకు సంబంధించి మంచి

అధికారులున్నారు, చాలా సంతోషం . ప్రభుత్వానికి మంచి పేరు వచ్చే విధంగా వాళ్లు కృషి చేస్తున్నారు. కావున ప్రభుత్వానికి, ముఖ్యమంత్రిగారికి, మంత్రులకు ఈ సందర్భంగా నా అభినందనలు తెలియజేస్తున్నాను.

శ్రీ యస్. వెంకటవీరయ్య (సత్తుపల్లి)ః అధ్యక్షా, వివిధ కంపెనీలు ఎలక్ట్రిసిటీ బోర్డుకు సప్లై చేస్తున్న ట్రాన్స్‌ఫార్మర్స్ విషయంలో గ్యారంటీకి సంబంధించిన నిబంధనలు 2009 లో ఏమైనా సవరించారా? వివిధ పరికరాలకు సంబంధించిన కొనుగోలు విషయంలో .... అని మొదటి ప్రశ్నలోనే వుంది. నేను ఒక్క వరంగల్ కంపెనీకి సంబంధించే అడగడం లేదు. రాష్ట్రంలో ఆయా కంపెనీలు సప్లై చేస్తున్న ట్రాన్స్‌ఫార్మర్స్‌కు ఐదు సంవత్సరాల గ్యారంటీ ఇవ్వాలనే నిబంధన వున్నది. అయితే మధ్యలోనే అవి కాలిపోతున్నాయి. ఆవిధంగా అవి ఫెయిల్ అయినప్పుడు కంపెనీల నుంచి ఎమౌంటును రాబట్టడానికి ప్రభుత్వం తీసుకుంటునన చర్యలేమిటి? రాష్ట్రంలో వున్న ట్రాన్స్‌కో, డిస్కం తదితర వాటికి ఏ నిబంధనల మేరకు, ఏ గ్యారంటీ మీద ట్రాన్స్‌ఫార్మర్స్ సప్లై చేస్తున్నారు ? అవి ఫెయిల్ అయితే రీప్లేస్‌మెంటుకు వున్న నిబంధనలేమిటి? 2009 లో కంపెనీలకు అనుగుణంగా ....

మిస్టర్ స్పీకర్ ః ఈ ప్రశ్న వేరు, మీరు అడుగుతున్న విషయం వేరు.

శ్రీ యస్. వెంకటవీరయ్య ః వివిధ పరికరాలని ప్రశ్నలోనే వుంది కాబట్టి ఇవన్నీ వస్తాయి సార్. ఎ.బి.స్విచ్చులు, పోల్స్ సప్లై లో కూడా అవకతవకలు జరిగాయి. వాటిని సవరించి రైతాంగానికి నాణ్యమైన ట్రాన్స్‌ఫార్మర్స్, ఎ.బి.స్విచ్చులు అందజేయడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేమిటి? ఇచ్చిన గ్యారంటీ పీరియడ్ కంటే ముందే అవి ఖరాబైతే, వాటి రీప్లేస్‌మెంటుకు ప్రభుత్వం అవలంబిస్తున్న విధానమేమిటో చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య ః అధ్యక్షా, రీప్లేస్‌మెంటు గానీ, సరఫరా చేసిన వాటిల్లో నాణ్యత లోపిస్తే ప్రభుత్వం అవలంబిస్తున్న విధివిధానాలేమిటని సభ్యులు అడిగారు. ఎవరైతే మాన్యుఫాక్చరింగ్ ఏజన్సీల వాళ్లున్నారో వారు ఈ ట్రాన్స్‌ఫార్మర్స్‌కు ఐదు సంవత్సరాల గ్యారంటీ ఇవ్వవలసి వుంటుంది. ఈ ఐదు సంవత్సరాల కాలంలో ఎలాంటి రిపేర్లు వచ్చినా వారే పెట్టుకోవలసి వుంటుంది. ఇంకా ఏవైనా వివరాలు కావాలంటే దయచేసి రాసివ్వండి, నేను మీకు రాతపూర్వకంగా సమాధానం పంపిస్తాను.

MR. SPEAKER: Q.No.23(1654), Minister for Home. I think the member is not there and we will go to next Question. Now, Q.No.24(1443).

ఉ.9.20

## మహబూబ్‌నగర్ జిల్లాలో ఎత్తిపోతల సాగునీటి ప్రాజెక్టులు

ప్రశ్న నెం.24(1443)

Sarvasri A. Revanth Reddy(Kodangal) G. Jaipal Yadav(Kalwakurthy), Smt. K. Seetha Dayakar Reddy(Dewarakadra), P. Ramulu(Achampet), Y. Yella Reddy (Narayanapet) - Will the Minister for Major Irrigation & Medium Irrigation be pleased to state:

a) the estimated amount in crores by which the Government had taken up Kalwakurthi, Bhima, Nettempadu and Koil Sagar Lift Irrigation Schemes in Mahabubnagar District,
b) the progress of the said projects,
c) the number of crores spent so far; and
d) project-wise details of the period by which they will be completed?

**MINISTER FOR MAJOR & MEDIUM IRRIGATION (SRI PONNALA LAKSHMAIAH):**

a) The agreement value of projects are furnished as under:

| | Agreement Value(Rs. in crores) |
|---|---|
| (i) Mahatma Gandhi Kalwakurthy Lift Irrigation scheme (Six packages) | 2849.16 |
| (ii) Koilsagar Lift Irrigation Scheme (2 packages) | 360.18 |
| (iii)Rajiv Bhima Lift Irrigation Scheme (19 packages) | 1555.24 |
| (iv) Jawahar Nettempadu Lift Irrigation Scheme (14 packages) | 1294.31 |

b) The progress achieved so far in these projects are Given as under:

| | |
|---|---|
| (i) Mahatma Gandhi LIS | 55.45% |
| (ii) Koilsagar LIS | 59.84% |
| (iii)Rajiv Bhima LIS | 70.08% |
| (iv) Jawahar Nettempadu LIS | 65.08% |

c) The details of expenditure incurred so far on these projects are given as under:

| | |
|---|---|
| (i) Mahatma Gandhi Kalwakurthy LIS | 1580.55 crores |
| (ii) Koilsagar LIS | 215.55 crores |
| (iii) Rajiv Bhima LIS | 1090.00 crores |
| (iv) Jawahar Nettempadu LIS | 849.00 crores |

d) The projects are scheduled to be completed as per the details furnished below:

(i) Mahatma Gandhi Kalwakurthy Lift Irrigation Scheme 30-06-2013

(ii) Koilsagar Lift Irrigation Scheme 30-06-2012
(iii) Rajiv Bhima Lift Irrigation Scheme 30-06-2012
(iv) Jawahar Nettempadu Llift Irrigation Scheme 30-06-2012

శ్రీ జి.జైపాల్ యాదవ్ః అధ్యక్షా, మహబూబ్ నగర్ జిల్లాలోని నాలుగు లిఫ్ట్ ఇరిగేషన్లను 2004వ సంవత్సరంలో జలయజ్ఞంలో చేర్చడం జరిగింది. మంత్రిగారు సమాధానంలో ఆ ప్రాజెక్టుల కాలపరిమితి కూడా చెప్పారు. మహబూబ్ నగర్ జిల్లాలో ఎత్తిపోతల పథకాలు వట్టిపోతల పథకాలు అయ్యాయి. మహబూబ్ నగర్ జిల్లా పేదల జిల్లా, కూలీల జిల్లా, ఆకలి జిల్లా. దేశంలో వెనుకబడ్డ జిల్లాల్లో ఐదింటిలో ఇది ఒకటి. అదే విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వెనుకబడ్డజిల్లాలో అనంతపూర్ జిల్లా తరువాత మహబూబ్ నగర్ జిల్లా రెండవది. గత సమావేశాలలో మంత్రిగారు ఈ ప్రశ్నకు సమాధానం చెప్పడం జరిగింది. అప్పుడూ, ఇప్పుడూ మంత్రిగారి సమాధానంలో మార్పులేదు. మాట మీదనే ఉన్నారు. పురోగతి, ప్రగతి అంటున్నారు. కాని ఎక్కడా పురోగతి, ప్రగతి లేదు. జలయజ్ఞం అని మంచి పేరు పెట్టారు. ఈ యజ్ఞం భగ్నం అయిపోయింది.

నాలుగు లిఫ్ట్ ఇరిగేషన్‌లలో కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ చాలా ముఖ్యమైనది. దాని పేరు మార్చి మహాత్మాగాంధీ లిఫ్ట్ ఇరిగేషన్ అని పేరు పెట్టినందుకు చాలా సంతోషపడ్డాము. కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ వల్ల సాగునీరు రాకుండా, కాల్వలు రాకుండా పక్కదారి పట్టింది. కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ కల్వకుర్తితో ప్రారంభం అయింది. ఆ ప్రాజెక్టు కల్వకుర్తి ప్రాంతానికి లక్షా ఇరవై వేల ఎకరాలకు సాగునీరు అందించే పథకం . మీరు ఎప్పటిలోగా ఆ నీటిని అందిస్తారు? రాజీవ్ భీమా ఎత్తిపోతల పథకం గురించి పత్రికలలో ఈ విధంగా వచ్చింది. దోచుకుందాం రా, కల్వకుర్తి కాని, భీమా కాని నిబంధనలకు పాతర, నీటిపారుదల శాఖ పెద్ద మనసు, గుత్తేదార్లకు ...........

మిస్టర్ స్పీకర్ఃమీరు డిమాండ్సులో ఎలాబరేట్‌గా మాట్లాడండి.

శ్రీ జి. జైపాల్ యాదవ్ః జవహర్ నెట్టెంపాడు ఎత్తిపోతల పథకంలో కాల్వలు త్రవ్వుతున్నారు. కాని హెడ్ వర్క్స్ చేయడం లేదు. అప్పటి ఎస్టిమేట్సుకు, ఇప్పటి ఎస్టిమేట్సుకు అమౌంట్ విషయంలో రెండింతలు అయింది. ఆ విధంగా అమౌంట్ పెంచడం జరిగింది కాని పనులు జరగడం లేదు. కోయిల్‌సాగర్ ఎత్తిపోతల పథకంలో ఇప్పటి వరకు ఎక్కడా లిఫ్ట్ పెట్టలేదు, కాలువలు త్రవ్వలేదు. మంత్రిగారు డి ప్రశ్నకు సమాధానం చెబుతూ కల్వకుర్తి ఎత్తి పోతల పథకం తే.30.6.2013, కోయిల్ సాగర్ ఎత్తిపోతల పథకం తే.30.6.2012, రాజీవ్ భీమా ఎత్తిపోతల పథకం తే. 30.6.2012, జవహర్ నెట్టెంపాడు ఎత్తిపోతల పథకం తే.30.6.2012 నాటికి పూర్తి చేస్తామని చెప్పారు.

దివంగత నేత రాజశేఖర్ రెడ్డిగారు ఉన్నప్పుడు మహబూబ్‌నగర్‌కు ప్రథమ ప్రాధాన్యత ఇచ్చి, ప్రాజెక్ట్సును 2009 నాటికి పూర్తి చేస్తామని, రూ.7వేల కోట్లతో 8 లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తామని అన్నారు. కాని ఆ మాటలన్నీ నీటి మూటలయ్యాయి. మహబూబ్‌నగర్ జిల్లాపైన ఎందుకంత వివక్ష? త్రవ్విన కాల్వల హెడ్‌వర్క్స్ చేయలేదు. అక్కడ గరిక మొలిచింది. కుందేళ్లు తిరుగుతున్నాయి. సాగునీరు రాలేదు. అవన్నీ ఎప్పటిలోగా పూర్తి చేస్తారో మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ ఎ.రేవంత్ రెడ్డిః మహబూబ్ నగర్ జిల్లాకు సంబంధించిన ప్రాజెక్ట్సు వివరాలు, ఖర్చులు ఇచ్చారు. కాంట్రాక్టర్సుకు అనుకూలంగా కాలంతోపాటు ధరలు పెంచే ప్రయత్నం చేస్తున్నారు. 28వ ప్యాకేజిలో 70వేల ఆయకట్టు కోసం టెండర్స్ పిలిచారు. వర్క్స్ స్టార్ట్ అయిన తరువాత మూడు సంవత్సరాల తరువాత 70 వేల ఎకరాల ఆయకట్టుకు టెండర్సు పిలిచినా 27 వేలఆయకట్టు దొరకడం లేదు. కాబట్టి టెండర్సు పిలిచినట్టుగా చేయాలంటే కాంట్రాక్టర్సుకు ఇంకా అదనంగా రూ.150 కోట్లు ఇవ్వాలని అన్నారు. ఇపిసి విధానంలో అసలు ఆయకట్టు లేకుండా ప్రభుత్వం టెండర్సు పిలిచి, మోబిలైజేషన్ అడ్వాన్స్ ఇచ్చి పనులు చేస్తామని, మూడు సంవత్సరాల తరువాత ఆయకట్టు లేదంటే ప్రభుత్వానికి వచ్చిన నష్టం ఎంత? అది ఏవిధంగా పూర్తి చేస్తారో చెప్పాలి. టెండర్సు పిలిచినప్పుడు ఎస్కలేషన్ కాస్ట్ ఇపిసి విధానంలో లేదు. మెటీరియల్ ధరలు పెరిగితే ఎస్కలేషన్ కాస్ట్ ఇవ్వవచ్చునని నిర్ణయం తీసుకున్నారు. ఎలక్ట్రో మెకానిక్‌ల వాటికి ఒక్క రూపాయి కూడా పెంచడానికి అవకాశం లేదు. భీమాకు సంబంధించిన దానిలో దాదాపు రూ.33కోట్లు అదనంగా పేమెంట్ చేయాలని ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది. వాటికి సంబంధించి ఈ రోజు పత్రికలలో ప్రధానంగా వచ్చింది. భీమా ప్రాజెక్టు ఎఐబిపి క్రింద అప్రూవల్ పొందింది. దీనికి సంబంధించిన నిధులు కేంద్ర ప్రభుత్వం 90 శాతం విడుదల చేసినా ఇప్పటివరకు ఆ సంబందిత పనులకు పూర్తి స్థాయిలో పేమెంట్సు ఇవ్వకుండా ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారు? వాటిని ఎప్పటిలోగా విడుదల చేస్తారు? దీనికి సంబంధించి ఏమి చర్యలు తీసుకుంటున్నారో చెప్పాలని కోరుతున్నాను.

ఉ 9.30

శ్రీ పొన్నాల లక్ష్మయ్య ః అధ్యక్షా, గౌరవ సభ్యులు జైపాల్ యాదవ్ గారు ఇంట్రడక్టరీ రిమార్క్స్ అయితే చేశారు. రాజశేఖర్ రెడ్డి గారి ప్రాజెక్టులు నీటిమూటలు అవుతున్నాయని అంటున్నారు. వాటి జోలికి నేను వెళ్లదలచుకోలేదు. కానీ, దత్తత తీసుకోకపోయినా మొట్టమొదటిసారిగా మహబూబ్ నగర్ జిల్లాలో ఏడు వేల కోట్ల రూపాయల పైచిలుకు పనులు వివిధ దశలలో వున్న వాస్తవాన్ని గుర్తించమని కోరుతున్నాను. నేను వివరాల్లోకి పోదలచుకోలేదు. పనులు జరిగే విషయంలో జాప్యం గానీ, మిగతా కారణాలు ఏమైనా దానికి తప్పనిసరిగా సమాధానాలు వుంటాయి. తరువాత ప్రభుత్వం చిత్తశుద్ధితో ఈ

ప్రాజెక్టులు పూర్తి చేయాలనే సంకల్పంతోటి పూర్తి చేస్తున్న విషయాన్ని మరొక్కసారి గుర్తుకు తీసుకువస్తున్నాను. హెడ్ వర్క్స్ పూర్తికావడం లేదని అంటున్నారు. నా దగ్గర ఈ నాలుగు ప్రాజెక్టులకు సంబంధించి అన్ని అంశాలు వున్నాయి. దీనికి పర్సెంటేజ్ ఆఫ్ ప్రోగ్రెస్ నేను ఇదివరకే చెప్పి వున్నాను కాబట్టి ఒక్కొక్క విషయంలో దీనికి చెప్పాలంటే తప్పనిసరిగా చెప్పవచ్చు. దాదాపు 40,50 ప్యాకేజీల ప్రోగ్రెస్ రిపోర్టు కూడా నా దగ్గర వుంది. ఇదేదైనా గానీ త్వరితగతిన పూర్తి చేయాలనే సంకల్పంతో చేస్తున్నాము. ముఖ్యంగా భూసేకరణలో దాదాపు 87,88 శాతం మేరకు భూములు తీసుకున్న విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేస్తున్నాను. అత్యంత క్లిష్టమైన సమస్య నిర్వాసితులకు సంబంధించిన సమస్యలు వున్నాయి, అయినప్పటికీ కూడా ఈ దిశలో ప్రోగ్రెస్ వున్నదనే విషయం కూడా మీ దృష్టికి తీసుకువస్తున్నాను. అదే విధంగా రివైజ్డ్ ఎస్టిమేట్స్ చేస్తున్నారని అంటున్నారు. ఇక్కడ ఒప్పందాల మేరకు మాత్రమే, ఒకవేళ ఎస్కలేషన్ క్లాజ్ వుంటే తప్ప స్టీలు, సిమెంటు, ఫ్యూయల్‌కు ఒప్పందాలలో వుండి వుంటే తప్ప రివైజ్డ్ ఎస్టిమేట్స్ లేనే లేవు అనే విషయాన్ని వాళ్ల దృష్టికి తీసుకువస్తున్నాను. ఎందుకంటే ఈ రివైజ్డ్ ఎస్టిమేట్స్ అనే పదం లేకుండా నిర్ణీత ధరలకే నిర్మాణ సంస్థలు ఒప్పందాలు ఏర్పరుచుకున్న నేపథ్యంలో ఆ ఒప్పందాల మేరకు పనులు పూర్తి చేస్తున్న విషయాన్ని కూడా తీసుకువస్తున్నాను. అదే విధంగా రేవంత రెడ్డి గారు 28 ప్యాకేజీల గురించి మాట్లాడారు. 70 వేల ఎకరాలకు గాను 20 వేల ఎకరాలకు కూడా రావడం లేదని మాట్లాడారు. ఈ విషయాన్ని నేను వారికి వ్రాతపూర్వకంగా ఇస్తాను సమాధానం అయిన తరువాత. దయచేసి మిగతా ప్రశ్నలకు సమాధానం చెబుతాను. మిగతా దానికి మీముందే, ఇక్కడే ప్రశ్నా సమయం అయిపోయిన తరువాత మీ ముందే కూర్చొని మాట్లాడి సమాధానం ఇస్తాను, లేకపోతే వ్రాతపూర్వకంగా ఇస్తాను. రెండవది ఎలక్ట్రికల్. ఎలక్ట్రో మెకానికల్ వాటికి లేకపోయినా ఎస్కలేషన్ కాస్ట్ క్రింద ప్రభుత్వంలో పావులు కదుపుతున్నారా అని ఈ రోజు వచ్చిన వార్తకు అనుగుణంగా వాళ్లు అడిగారు. ఏది ఏమైనా, ఎవరేది ప్రారంభించినా ప్రభుత్వం మాత్రం ఒప్పందాల మేరకే నిర్ణయాలు తీసుకుంటుంది. ఒప్పందాల మేరకే చెల్లింపులు జరుగుతాయనే విషయాన్ని స్పష్టంగా తెలియజేస్తున్నాను. ఇకపోతే భీమా ప్రాజెక్టు విషయంలో ఏఐబిపి విషయంలో పేమెంట్స్ లేవనే విషయాన్ని దృష్టికి తీసుకువచ్చారు. ఈ విషయంలో ఇప్పటికే ఏఐబిపి నుంచి 1165 కోట్ల 61 లక్షల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వానికి అందింది. ఈ ప్రాజెక్టులో ఇప్పటి వరకూ 12 వందలు అంటే మనకు వచ్చినదాని కంటే ఎక్కువగా ఖర్చు పెట్టిన విషయాన్ని వారి దృష్టికి తీసుకువస్తున్నాను. భీమా ప్రాజెక్టులో కేవలం 14 కోట్ల రూపాయలు మాత్రమే చెల్లింపులకు తయారుగా వున్నాయనే విషయాన్ని, ఎక్కువగా లేవనే విషయాన్ని ఏఐబిపి నుండి వచ్చిన నిధులన్నింటినీ కూడా ఈ ప్రాజెక్టులో ఖర్చు పెట్టిన విషయాన్ని వారి దృష్టికి తీసుకువస్తున్నాను. ప్యాకేజీ నెంబరు 28 విషయంలో దయచేసి మీరు ప్రస్తావించిన అంశాలు No such proposal is there. ఎగ్స్ట్రా అమౌంట్ పే చెయ్యడానికి ఇది ఊహాజనితమైన ప్రశ్న.

SRI P. ASHOK GAJAPATHI RAJU (Vizianagaram): Mr. Speaker, Sir, I have a submission to you. When an answer to a question is lengthy generally, the Ministers keep a copy of it on the Table of the House so that all the Members can see it. You please issue direction accordingly.

శ్రీ కె. దయాకర్ రెడ్డి (మక్తల్)ః స్పీకర్ సర్, గత సమావేశంలోనే మహబూబ్ నగర్ జిల్లాలోని ప్రాజెక్టుల మీద వచ్చిన చర్చ సందర్భంగా పొన్నాల లక్ష్మయ్య గారు చాలా స్పష్టంగా దీనిలో కన్ఫ్యూజన్ వుందంటే ఒక మీటింగ్ ఏర్పాటు చేస్తాను, కన్ఫ్యూజన్ అంతా క్లియర్ చేస్తానని చెప్పారు. ఏ కారణం చేతనో ఇప్పటి వరకూ చేయలేదు. కోయిల్ సాగర్ ప్రాజెక్టు స్టేజ్-1 2008, మార్చినాటికి పూర్తి కావాలి. రెండుసార్లు దానికి ఎక్స్టెన్షన్ ఇచ్చారు. ఒక్క రూపాయి కూడా పెనాల్టీ ఇంపోజ్ చెయ్యలేదు. కాంట్రాక్టర్ మీద ఆ ప్రేమ ఎందుకు వుందో చెప్పాలి. రెండవదేమంటే స్టేజ్-2 2009, మార్చిలో కంప్లీట్ కావాలి. దానికి రెండుసార్లు ఎక్స్టెన్షన్ ఇచ్చారు. 30.01.2012కి కంప్లీట్ చేస్తామని ఆ రోజు సభలో చెప్పారు. ఇప్పుడు మళ్లీ ఎక్స్టెన్షన్ ఇచ్చిన సంగతి ఏ రివ్యూలో రాలేదు కానీ దానికి ఎక్స్టెన్షన్ ఇచ్చారా, ఎందుకు ఇవ్వవలసి వచ్చింది అనేది ఒకటి. అక్కడ వున్న ఐబిఆర్ సెల్ మీద ఆ రోజు వాళ్లు కాంట్రాక్ట్ పొంది అగ్రిమెంట్ చేసిన 24 గంటలలోనే 57 కోట్ల రూపాయలు పెంచిన ప్రభుత్వం రెండు, మూడు సార్లు ఎక్స్టెన్షన్ ఎందుకు ఇస్తుంది, ఎవరి కోసం ఇస్తుంది ప్రభుత్వ ధనాన్ని? ఇంతవరకూ కనీసం 50 శాతం కూడా కంప్లీట్ కాకుంటే ఏమి చర్యలు తీసుకుందో చెప్పాలని కోరుతున్నాను.

అదే విధంగా భీమా ప్రాజెక్టుకు 520 కోట్ల రూపాయలు కేటాయించి 116 కోట్ల రూపాయలు ఖర్చు చేసిన మాట దృష్టిలో వుంది. భీమా ప్రాజెక్టులో పార్ట్ అయినటువంటి సంగం మండలం రిజర్వాయరు కంప్లీట్ అయి వున్నా గత మూడు సంవత్సరాలుగా ఇప్పటి వరకూ షట్టర్స్ బిగించక పోవడంతో ఎక్కడా అక్కడ నీళ్లు వాడుకొనే పరిస్థితి లేదు. దానికి కారణం ఏమిటో చెప్పాలి, ఇబ్బందులు ఎందుకు వుంది అనేది చెప్పాలి. ఇది కూడా ఎప్పటిలోగా పూర్తి చేస్తారు?

మిస్టర్ స్పీకర్ ః ఇన్ని ప్రశ్నలు ఇంతమంది అడిగితే కష్టం. సీ, ఇది అడ్మిషన్ కూడా ఎందుకు చేశామంటే చాలా ఇంపార్టెంట్ అని, ఒక డిస్ట్రిక్ట్‌కు సంబంధించింది కాబట్టి అడ్మిట్ చేయడం జరిగింది.

శ్రీ రావుల చంద్రశేఖర రెడ్డి (వనపర్తి)ః ధన్యవాదాలు సర్. మంత్రిగారికి ఈ యొక్క పేరు వుంది సార్ మాట మీద నిలబడతారని. ఎప్పుడూ మాట తప్పలేదు, అదే మాట మనకు చెబుతారు. ఏమీ మార్పు లేదు సర్. ఆయన మాటలలో ఇంకొక గొప్పతనం కూడా వుంది. ఆయన మాటలలో వరద పారుతుంది గానీ కాలవలలో నీరు ఎక్కడా ఇప్పటి వరకూ పారలేదు గౌరవనీయులైన మంత్రి వచ్చిన తరువాత. ఇదే హౌస్‌లో 2008 నాటికి భీమా ప్రాజెక్టు పూర్తి చేస్తామని గౌరవనీయులైన గవర్నరు గారి చేత చెప్పించారు. బడ్జెట్ ప్రసంగంలో చెప్పించారు. మంత్రి గారు కూడా చెప్పారు. శాఖ మారలేదు,

మాట మారలేదు, నీళ్లు పారలేదు. ఇది మనందరి అనుభవం. మళ్లీ ఇవాల్టికొచ్చేటప్పటికి ఒకసారేమో 2008లో పూర్తవుతుందని అన్నారు, 2010కి మార్చారు. దానికి ఇప్పుడు మళ్లీ 2012 అని దానికి ఆన్సర్ వచ్చింది. ప్రతిసారీ రెండు సంవత్సరాలు పెంచుతూ వస్తున్నారు. నేను అడుగుతున్నాను అసలు మీ దగ్గర ప్రాజెక్టులకు సంబంధించి కార్యాచరణ ప్రణాళిక ఏమి వుంది? ఆయన ఒక మాట అన్నారు. మేము స్టార్ట్ చేశాము. ఈ మూడు, నాలుగు సంవత్సరాలలోనే మహబూబ్‌నగర్ జిల్లాలోని ఈ నాలుగు ప్రాజెక్టులకు పరిపాలనా అనుమతి ఇవ్వడం, ప్రారంభం కావడం కూడా జరిగింది. కోయిల్‌సాగర్ గానీ, నెట్టెంపాడు గానీ, భీమా గానీ, కల్వకుర్తి గానీ వాటికి కొత్తగా యాడ్ ఏమయిందంటే ఒక దానికి రాజీవ్ గాంధీ పేరు, ఒక దానికి మహాత్మా గాంధీ పేరు ......

( అంతరాయం )

నేను స్పెసిఫిక్ క్వొశ్చన్‌కే వస్తున్నాను. ఇదే హౌస్‌లో భీమా ప్రాజెక్టుకు సంబంధించి మంత్రిగారు ఒక మాట ఇచ్చారు. భీమా ప్రాజెక్టులో రెండు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌లు వున్నాయి. రంగ సముద్రం, శంకర సముద్రం అని రెండు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌లు వున్నాయి. ఆ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌లలో భూసేకరణ కోసం డబ్బు చెల్లించాలి. హౌస్‌లో ఏమి చెప్పారంటే అంతా అయిపోయింది, మీకు తెలవదా అన్నారు. నేను నిజమే అని అనుకున్నాను, బయటకు వెళ్లాను కానీ ఇప్పటికీ అయిపోలేదు, అక్కడనే వున్నాయి. ఒక్క పైసా పేమెంట్ జరగలేదు. I am coming to that. ఒకవేళ ప్రభుత్వంలో ఆర్థిక పరిస్థితి ఇబ్బందులలో వుందని తేటతెల్లం చేయండి, మభ్య పెట్టవద్దు. రైతుల భూములు మొత్తం తీసుకున్నాము. పంటలు వేయనీయడం లేదు. డ్రైగా వున్నాయి, చెట్లు మొలుస్తున్నాయి, గడ్డి మొలుస్తుంది, అడవులుగా మారుతున్నాయి తప్ప అక్కడ పనులు జరగడం లేదు. పంటలు వేసుకోవడం లేదు. పేమెంట్ జరగడం లేదు. This is one. I am coming to the second thing. పునరావాసం సర్. ఏవైతే గ్రామాలు నీటి మునకలు వేస్తున్నాయో పునరావాసం చేయాలి కదా. మీరు నోటిఫై చేశారు. ఊర్ల ప్రక్కన బ్లాస్ట్ చేశారు. ఇళ్లన్నీ పగుళ్లు వచ్చాయి. ప్యాకేజీలకు సంబంధించి ఈ పునరావాస పనులన్నీ కూడా నత్తతో పోటీపడినాయి.

MR. SPEAKER: Minister garu, have you promised in the House to have a meeting?

శ్రీ పొన్నాల లక్ష్మయ్య ః వారం రోజుల్లోగా సమావేశం ఏర్పాటు చేస్తాము.

( అంతరాయం )

మిస్టర్ స్పీకర్ ః సిడవున్, సిడవున్. మీరు కూర్చుంటే నేను మాట్లాడతాను. మీరు కూడా కూర్చోండి. పేరుంటే అందరికీ ఇవ్వలేమండీ. 6,7 పేర్లుంటే అందరికీ ఇవ్వలేము.

ఉ.9.40

మీరు ఆన్సర్ ఇవ్వండి. You will have a meeting.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: సమాధానంలో లేని అంశాలకు తప్పని సరిగా వారం రోజుల లోపు, అసెంబ్లీ సమావేశాలు లేని రోజు మధ్యాహ్నం పూట ఒక సమావేశం ఏర్పాటు చేస్తాము. సమావేశ నిర్ణయాలు కూడా చెబుతాము.

మిస్టర్ స్పీకర్: నాకు చెప్పనక్కర లేదు. వాళ్లను కన్‌విన్స్ చేయండి.

(తెలుగుదేశం పార్టీకి చెందిన శ్రీ ఆర్. చంద్రశేఖర రెడ్డి చే అంతరాయం)

MR. SPEAKER: Chandra Sekhar Reddy garu, please sit down. You are a senior Legislator.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: అధ్యక్షా, సభలో ప్రస్తావన వచ్చింది కాబట్టి మీకు కూడా తెలియజేస్తామని అన్నాను.

MR. SPEAKER: O.K. Thank You.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: అధ్యక్షా, గౌరవ సభ్యులు దయాకర్ రెడ్డి గారు, 57 కోట్ల రూపాయలు పెంచామని అన్నాము. ఇది ఊహాజనితం. ఒప్పందాలకు అనుగుణంగా అన్నీ చేస్తున్నామని నేను స్పష్టం చేసాను. ఎక్కడైనా పెంచినట్లు ఆధారాలుంటే మాకు పంపించండి. ప్రభుత్వం తప్పని సరిగా చర్య తీసుకుంటుంది. రెండవది ...

(తెలుగుదేశం పార్టీ శాసనసభ్యుల చే అంతరాయం)

మిస్టర్ స్పీకర్ : మినిస్టర్ గారూ, ఒక్క నిమిషం కూర్చోండి. దయాకర్ రెడ్డి గారూ మీరు కూడా కూర్చోండి. మీరు ఎగ్జైట్ కావొద్దు. కూర్చోండి. రాములు గారూ, చంద్రశేఖర రెడ్డి గారూ కూర్చోండి.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: అధ్యక్షా, నా దగ్గర సమాచారం అంతకన్నా లేదు. వారి దగ్గర సమాధానం ఉంటే ఇవ్వమనండి. తప్పని సరిగా బాధ్యుల మీద చర్యలు తీసుకుంటాము. అదే విధంగా భీమా ప్రాజెక్టుకు సంబంధించి సంగంబండ దగ్గర షటర్స్ బిగించలేకపోతున్నారనే మాట వచ్చింది.

రెండు, మూడు సంవత్సరాల నుండి అక్కడ ఈ సమస్య ఉంది. వారి సహకారం కావాలి. ముంపుకి సంబంధం లేకపోయినా, నీటి నిలువ ఉంచక ముందే, వారి ఆందోళనకు అనుగుణంగా పనులు జరుగుతున్నాయనే విషయం వారికి కూడా తెలుసు. వారు సహకరించాలని తప్పని సరిగా కోరుతున్నాను. మిత్రులు చంద్రశేఖర రెడ్డి గారు ఒక విషయం ప్రస్తావించారు. గత అసెంబ్లీ సమావేశంలో అడిగిన ప్రశ్నకు అనుబంధంగా ల్యాండ్ అక్విజిషన్ ఏదైతే ఉందో ఓల్డ్ ఎఫ్.టి.ఎల్ కి సంబంధించిన అంశం మీద, దాదాపు ఇరవై కోట్ల రూపాయలు అవసరం ఉందని అంటే, ఈ ఓల్డ్ ఎఫ్.టి.ఎల్, న్యూ ఎఫ్.టి.ఎల్ మధ్య వచ్చిన వివాదాన్ని పరిష్కరించడానికి , నియమ నిబంధనలకు అనుగుణంగా కమిటీ వేసి, రాష్ట్ర చరిత్రలో మొదటిసారి అటువంటి సమస్య పరిష్కారం అయ్యిందని మనవి చేస్తున్నాను. దానికి డబ్బులు ఇవ్వమని కోరారు. నిన్ననే ఉన్న నిధుల్లో నుండి ఒక కోటి యాభై లక్షల రూపాయలు ఇచ్చాము. నేను ఉన్నది చెబుతున్నాను. అబద్ధాలు ఆడవలసిన పని లేదు. నిన్న దానికి ఆర్డర్స్ ఇచ్చాము. ఇంకా పద్దెనిమిదిన్నర కోట్ల రూపాయలు ఇవ్వవలసి ఉన్నది. ఈ డబ్బుని వచ్చే రెండు, మూడు మాసాలలో తప్పనిసరిగా పూర్తి స్థాయిలో చెల్లిస్తామని చెబుతున్నాను.

(తెలుగుదేశం పార్టీకి చెందిన శాసనసభ్యులచే అంతరాయం)

MR. SPEAKER: One minute. Please sit down. మీరు చెప్పిన దాని ప్రకారం మినిస్టర్ గారు మీకు ప్రామిస్ చేశారు. వారం రోజుల్లో మీటింగ్ పెడతామని చెప్పారు. తరువాత ఇంకా మూడు, నాలుగు వారాలు అసెంబ్లీ సమావేశాలు జరుగుతాయి. You have a meeting. తరువాత మీరు కన్విన్స్ కాక ఏదైనా ప్రాబ్లమ్ ఉంటే నా దగ్గరకు రండి. We will go to the next question.

Question No. 1500 ...............

(ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీకి చెందిన శాసనసభ్యులు వెల్ వద్దకు వచ్చారు)

Please go back. మీకు చాలా టైం ఇచ్చాను. ఒకొక్క క్వశ్చన్‌కి ఆరు నిమిషాల టైం ఉంటుంది. ఈ ప్రశ్నకు దాదాపు ముప్పై నిమిషాల సమయం ఇవ్వడం జరిగింది. యు కెనాట్ హైజాక్ ది టైం అఫ్ ది హౌస్. మినిస్టర్ గారు మీటింగ్ పెడతామని చెప్పారు. ఆ మీటింగ్‌లో అన్నీ ఇవ్వండి. అంతకంటే మీకు ఇంకేమి అవసరం లేదు. మీరు రిటన్‌గా మినిస్టర్ గారికి పంపించండి. వారం రోజుల్లో మీటింగ్ పెడుతున్నారు. మీ జిల్లా ఎం.ఎల్.ఏలందరూ కూర్చొని డిస్కస్ చేసుకోవచ్చు.

(తెలుగుదేశం పార్టీకి చెందిన శాసనసభ్యులచే తీవ్ర అంతరాయం)

మీరు కూర్చోండి. మినిస్టర్ గారు మీటింగ్ పెడతారు. మీటింగ్ పెట్టేంతవరకూ ఆగలేరా? వారం రోజులల్లో మీటింగ్ పెడుతున్నారు. మీ వ్యూస్‌ని ఎక్స్ఛేంజ్ చేసుకొని అవసరమైతే మళ్లీ సభకి రావచ్చు.

(ఈ దశలో తెలుగుదేశం పార్టీకి చెందిన శాసనసభ్యులు తమ తమ స్థానాలకు వెళ్లారు)

శ్రీ పి. రాములు: అధ్యక్షా, నేను అడిగేది ఏమిటంటే, మీ పర్మిషన్‌తో మంత్రి గారిని నేను రెండు,మూడు విషయాలను అడిగాను. కల్వకుర్తి, ఎత్తిపోతల పథకం అదే విధంగా ఈ ప్రాజెక్టులన్నీ నత్తకు తాతలుగా నడుస్తున్నాయి.

మిస్టర్ స్పీకర్: పేపర్ సెట్టింగ్ ఇక్కడ సబ్జెక్ట్ కాదు. I am again saying. మీరు పేపర్‌లో ఉన్న దానిని కోట్ చేయవచ్చు. But it cannot become a subject of discussion here. పేపర్ తీసుకొచ్చి డిస్కషన్ పెడతామంటే ఎట్లా? పేపర్ బయట చదువుకోవచ్చు.

శ్రీ పి. రాములు: సార్, మంత్రి గారు కల్వకుర్తి ఎతిపోతల పథకాన్ని 2013 నాటికి, కోయిల్ సాగర్ ప్రాజెక్టును 2012 నాటికి, రాజీవ్ భీమా ప్రాజెక్టును 2012 నాటికి, నెట్టెంపాడు ప్రాజెక్టును 2012 నాటికి పూర్తి చేస్తాము, ఇప్పటికీ దాదాపు యాభై అయిదు శాతం నుండి అరవై శాతం నిధులు ఖర్చు చేసామని చెప్పారు. మంత్రి గారు చాలా తెలివిగా చెప్పారు. ఈ సంవత్సరం బడ్జెట్ కేటాయింపులో కల్వకుర్తి ప్రాజెక్టుకు 4500 కోట్ల రూపాయలు కేటాయిస్తే 140 కోట్ల రూపాయలు, భీమా ప్రాజెక్టుకు 520 కోట్ల రూపాయలు కేటాయిస్తే 116 కోట్ల రూపాయలు, నెట్టెంపాడు ప్రాజెక్టుకు 353 కోట్ల రూపాయలు కేటాయిస్తే 121 కోట్ల రూపాయలు, కోయిల్ సాగర్ ప్రాజెక్టుకు 90 కోట్ల రూపాయలు కేటాయిస్తే 24 కోట్ల రూపాయలు ఖర్చు చేయడం జరిగింది. మంత్రి గారు టోటల్ బడ్జెట్ కేటాయించిన దానిని ఇక్కడ ఆన్సర్‌గా ఇచ్చారు. ఈ ఆర్థిక సంవత్సరంలో వీటికి ఎన్ని నిధులు కేటాయించారు, ఎంత ఖర్చు పెట్టారు అనేది చూపించ లేదు. కల్వకుర్తి ఎత్తిపోతల పథకం ద్వారా మా అచ్చంపేట నియోజకవర్గానికి, ప్రభుత్వ లెక్కల ప్రకారం లక్ష ఎకరాల సాగునీటికి, త్రాగునీటికి రూపొందించిన పథకం. ఈ పథకం వల్ల అక్కడున్నటువంటి షెడ్యూల్డ్ కులాలు, తెగలు .............

(మైక్ కట్ చేయబడింది)

మిస్టర్ స్పీకర్: మినిస్టర్ గారూ, ఇంకేమైనా చెబుతారా?

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: సార్, వారి క్వశ్చన్ చాలా జనరల్‌గా ఉంది. బడ్జెట్ కేటాయింపులు, ఖర్చులు చెప్పడానికి నేను తయారుగా ఉన్నాను.

(తెలుగుదేశం పార్టీకి చెందిన శ్రీ పి. రాములు చే అంతరాయం)

మిస్టర్ స్పీకర్: రాములు గారూ, కూర్చోండి. నేను మీకు మాట్లాడడానికి అవకాశం కల్పించాను. ఇది క్వశ్చన్ అవర్. ఒకొక్క ప్రశ్నకు ఆరు నిమిషాల సమయం ఉంటుంది.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: అధ్యక్షా, 2009-10 సంవత్సరంలో 192 కోట్ల ఎనభై లక్షల రూపాయలు ఖర్చు చేయడం జరిగింది. ఈ సంవత్సరం ల్యాండ్ అక్విజిషన్‌కి అరవై తొమ్మిదిన్నర కోట్ల రూపాయలకు గాను అరవై అయిదు కోట్ల రూపాయలు, ఆర్ అండ్ ఆర్ కు నాలుగు కోట్ల యాభై లక్షల రూపాయలకు గాను మూడు కోట్ల రూపాయలు ఖర్చు పెట్టడం జరిగింది. నేను సమావేశం ఏర్పాటు చేస్తాను. కావలసిన డీటెయిల్స్ వారికి అందిస్తాను. బడ్జెట్‌లో వీటికి కేటాయించింది, ఖర్చు పెట్టింది అడుగుతున్నారు, చెప్పమంటే చెబుతాను. అన్నింటినీ పరిగణనలోకి తీసుకుంటాము. వారం రోజుల్లో మీటింగ్ ఏర్పాటు చేస్తాను. ప్రస్తుత నిర్మాణ వేగాన్ని దృష్టిలో పెట్టుకొని ఎంత పర్సెంటేజ్ పూర్తి అయ్యింది, మిగతాది ఎప్పటికి పూర్తి కావాలి అనే విషయాలను నేను చాలా స్పష్టంగా చెప్పాను.

(తెలుగుదేశం పార్టీకి చెందిన శ్రీ ఎ. రేవంత్‌రెడ్డి చే అంతరాయం)

మిస్టర్ స్పీకర్ : రేవంత్‌రెడ్డి గారూ, మీరు పేపర్స్ పంపించండి. నేను మినిస్టర్ గారికి పంపిస్తాను. మీటింగ్‌లో వాటికి సమాధానం చెబుతారు.

(తెలుగుదేశం పార్టీకి చెందిన శ్రీ ఎ. రేవంత్‌రెడ్డి చే తిరిగి అంతరాయం)

ఇప్పటికే పది నిమిషాలు ఆయన మాట్లాడారు.

శ్రీ ఎ. రేవంత్‌రెడ్డి: అధ్యక్షా, మంత్రి గారు ఏమీ లేదని చెబుతున్నారు. ముఖ్యమంత్రి గారు రాసిన లెటర్, మంత్రి గారు రాసిన లెటర్స్‌లో పూర్తి సమాచారం ఉంది. డెబ్బై వేల ఎకరాలకు గాను ఇరవై ఏడు వేల ఎకరాల ఆయకట్టు లేదు, నలభై శాతం ఆయకట్టు లేకపోతే 550 కోట్ల రూపాయలకు టెండర్ పిలిచారని ప్రభుత్వం మూడు సంవత్సరాల తరువాత గుర్తించింది. దానికి సంబంధించి మంత్రి గారు లెటర్‌ను, ముఖ్యమంత్రి గారు రాసిన లెటర్‌లను మీకు పంపిస్తాను.

మిస్టర్ స్పీకర్ : రేవంత్ రెడ్డి గారూ, ఆ పర్టిక్యులర్ క్వశ్చన్‌కి మినిస్టర్ గారు రిటన్‌గా ఆన్సర్ పంపిస్తామని చెప్పారు.

శ్రీ ఎ. రేవంత్‌రెడ్డి: ఏ.ఐ.పి.పిలో భీమా ప్రాజెక్టుకు సంబంధించి పేమెంట్స్ చేశామని చెబుతున్నారు. 662 కోట్ల రూపాయలు 2009లో కేంద్రప్రభుత్వం రాష్ట్రప్రభుత్వానికి నిధులను కేటాయించింది. ఈ నిధులు వచ్చిన 15 రోజులలో సంబంధిత సి.ఇకి వీటిని డిపాజిట్ చెయ్యాలి. కాని సంవత్సరం మొత్తంలో రెండు వందల కోట్ల రూపాయలు కూడా దీనికి ఖర్చు పెట్టలేదు. మంత్రి గారు సరైన సమాధానం ఇవ్వడం లేదు. 1200 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టింది వాస్తవం కాదు. AIPP అప్రూవల్ కాకముందు 600 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టింది, అది పోను 1165 కోట్ల రూపాయలు కేంద్రప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వానికి ఇచ్చింది.

ఉ.9.50

ఆ నిధులు ఖర్చు పెట్టలేదు. ఆ నిధులను దారి మళ్లించి సభకు సరైన సమాధానం ఇవ్వకుండా సభను తప్పుదోవ పట్టిస్తున్నారు. ఈ సమాచారాన్ని కూడా మీకు పంపిస్తున్నాను.

(గౌరవ సభాపతికి పత్రాలు పంపించారు)

## వికలాంగుల సంస్థకు బడ్జెటు

ప్రశ్న నెం.25 (1500)

సర్వశ్రీ ఎం.శ్రీధర కృష్ణారెడ్డి (నెల్లూరు సిటీ), ఆనం వివేకానందరెడ్డి(నెల్లూరు రూరల్), ఎం.మహీధర్‌రెడ్డి (కందుకూరు), ఎం.ఉగ్రనరసింహారెడ్డి (కనిగిరి), జి.రవికూమార్ (అద్దంకి), ఎం.చంద్రశేఖర్‌రెడ్డి(ఉదయగిరి), కె.వెంకట్రామిరెడ్డి (ధర్మవరం)- గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు దయచేసి ఈకింది సమాచారం తెలియజేస్తారా:

అ) రాష్ట్రంలోని వికలాంగుల సంస్థలో గత రెండు సంవత్సరాలకు ఆడిటు నిర్వహించలేదన్న విషయం
వాస్తవమేనా;

ఆ) అయితే, 2007-09 సంవత్సరాలలో వికలాంగుల సంస్థకు కేటాయించిన బడ్జెట్ ఎంత?

**ముఖ్యమంత్రి తరపున పంచాయతీరాజ్ శాఖమంత్రి (శ్రీ బొత్స సత్యనారాయణ) ః**

అ) అవునండీ.

ఆ) 2007-08 ఆర్థిక సంవత్సరంలో విడుదల చేసిన బడ్జెట్ రూ.9,58,56,000/-లు, 2008-09 ఆర్థిక సంవత్సరంలో రూ.16,41,21,000/-లు కేటాయించడం జరిగింది.

శ్రీ ఎం .శ్రీధర కృష్ణారెడ్డి : అధ్యక్షా, వికలాంగుల కోఆపరేటివ్ ఫైనాన్స్ కార్పోరేషన్‌లో వేతనాలకోసం గత బడ్జెట్‌లో రూ.5.72 కోట్లు కేటాయిస్తే, ఈ ఏడాది రూ.3.24 కోట్లు మాత్రమే కేటాయించారు. బడ్జెట్ గత సంవత్సరం కన్నా ప్రస్తుత సంవత్సరంలో ఇంత ఎక్కువగా తగ్గడానికి కారణమేమని అడుగుతున్నాను. అదే విధంగా వికలాంగులు మహాగర్జన నిర్వహించినపుడు అప్పటి ముఖ్యమంత్రి కీర్తిశేషులు డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డిగారు వారికి అందిస్తున్న పింఛనును రెండు వందల రూపాయల నుంచి 500, 600,700 రూపాయలకు పెంచుతున్నట్లు ప్రకటించారు. ఇప్పటికీ కొంత మంది కేవలం రెండు వందల రూపాయలను మాత్రమే పింఛనుగా ఇస్తున్నారు కానీ అయిదు వందల రూపాయలు ఇవ్వడంలేదు. అదే విధంగా వికలాంగులపై జరిగే అత్యాచారాలను నిరోధించడానికి అత్యాచారాల నిరోధ చట్టాన్ని తీసుకొస్తామని ఆరోజు రాజశేఖరరెడ్డిగారు ప్రామిస్ చేశారు. స్థానిక సంస్థలలో వికలాంగులను కోఆప్షన్ సభ్యులుగా నియమించడానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. గతంలో ఇచ్చిన హామీలన్నింటిని ఎపుడు నెరవేరుస్తారని అడుగుతున్నాను. కేంద్రంలోని నేషనల్ హ్యాండికాప్డ్ ఫైనాన్స్ కార్పోరేషన్‌నుంచి మన రాష్ట్రానికి ఏమైనా నిధులు అందుతున్నాయా? ఆ విధంగా వచ్చిన నిధులు సద్వినియోగమవుతున్నాయా, లేదా? వికలాంగులకు సంబంధించిన బ్యాక్‌లాగ్ పోస్టులు రాష్ట్రంలో సుమారు 400 పైన ఉన్నాయి. వాటిని వెంటనే భర్తీ చేయాలని కోరుతున్నాను. అదే విధంగా అంగవైకల్యాన్ని నివారించడంలోసం పోలియో వ్యాక్సీన్‌ను దేశవ్యాప్తంగా చేపట్టారు. అసలు వికలాంగులు పుట్టకుండా ఉండేందుకు ప్రభుత్వం ఏమైనా చర్యలు చేపడుతుందా? దీనిమీద కూడా అధ్యయనం చేసి............

మిస్టర్ స్పీకర్ : ప్రశ్న వేరే ఉంది, మీరు అడిగేది వేరే ఉంది. హెల్త్ మినిస్టర్‌కు సంబంధించిన ప్రశ్నలు మీరు అడుగుతున్నారు. మీరు ముందు వేసిన ప్రశ్నకు పరిమితం కండి.

శ్రీ ఎం .శ్రీధర కృష్ణారెడ్డి : అధ్యక్షా, వికలాంగుల సమస్యలు కావున మంత్రిగారు ఆరోగ్యశాఖమంత్రిగారు కూడా నోట్ చేసుకొని వికలాంగుల సమస్యలపై అధ్యయనంకోసం ఒక కమిటీని వేసి వికలాంగులు రాబోయే రోజుల్లో పుట్టకుండా ఉండేందుకు ప్రభుత్వం ఏమైనా చర్యలు చేపడుతున్నదా?

శ్రీ పి.అశోక గజపతి రాజు ః అధ్యక్షా, మంత్రిగారు "ఎ" ప్రశ్నకు సమాధానంగా అవునండీ అని అంగీకరించారు. కానీ, దాని రీజన్స్ చెప్పలేదు. He has agreed that there was no audit conducted. That is one thing. Item No.5 in answer for (b) – Economic Rehabilitation – Development of Handicapped – Budget released for the year 2007-08 is Rs. 10.00 lakhs. Even that meager amount has not been released in 2008-09. Why? Why are you neglecting these physically handicapped people?

శ్రీ ఎం.ఉగ్రనరసింహారెడ్డి ః అధ్యక్షా, గత బడ్జెట్‌లో అమౌంట్ పెంచారు గానీ, ఖర్చు పెట్టిన వివరాలు మాత్రం ఇవ్వలేదు. ముఖ్యంగా వికలాంగులలో అంధులకు కేటాయించిన బడ్జెట్ ఎంత? జిల్లా స్థాయిలో అంధులు చదువుకోవడానికి పాఠశాలలు లేవు. జిల్లా స్థాయిలో అంధులకోసం కనీసం ఒక పాఠశాలను స్థాపించడానికి ఏమైనా ఏర్పాట్లు చేశారా? అంధుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని నేను కోరుతున్నాను. హౌసింగ్ కార్యక్రమంలో భాగంగా వికలాంగులకు, అంధులకు గృహాల నిర్మాణానికై ఇచ్చే మొత్తం ఏమైనా పెంచుతున్నారా? ప్రభుత్వం మంజూరు చేసే మొత్తంలో ఇల్లు నిర్మాణం పూర్తి కాని పరిస్థితి ఉంది. వారికోసం అదనంగా కొంత మొత్తం కేటాయించాలని నేను కోరుతున్నాను. అంధులకు సరిగా పింఛను ఇవ్వడం లేదు. బడ్జెట్‌లో కేటాయింపులు పెంచి వారికి అయిదు వందలు ఇవ్వడానికి ఏమైనా ప్రయత్నం చేశారా అని అడుగుతున్నాను.

శ్రీ బొత్స సత్యనారాయణ ః అధ్యక్షా, గౌరవసభ్యులు వేసిన ప్రశ్న వికలాంగుల ఆర్థిక సహకార సంస్థలో ఆడిట్‌కు సంబంధించింది. వికలాంగుల సహకార సంస్థలో ఆడిట్ గురించి అడిగారు. 2007-08, 2008-09 సంవత్సరాలలో కేటాయింపుల గురించి అడిగారు. దానికి సంబంధించి నేను సమాధానం ఇవ్వడం జరిగింది. అయితే ప్రధాన ప్రశ్న వేసిన గౌరవ సభ్యులు రెండు, మూడు శాఖలకు అనగా ఆరోగ్య శాఖకు సంబంధించి కూడా కలిపి అడిగారు. వాటి తాలూకు వివరాలు ఆయా శాఖల మంత్రుల ద్వారా తెలుసుకొని గౌరవసభ్యులకు తెలియజేయడం జరుగుతుంది. వికలాంగుల సహకార ఆర్థిక సంస్థలో ఆడిట్‌కు సంబంధించి 1990-91 నుంచి ప్రస్తుత ఆర్థిక సంవత్సరం వరకు ఆడిట్ జరగలేదు. ఈ సంస్థ సహకార సంఘాల చట్టం ద్వారా రిజిస్టర్ అయినందున సహకార సంఘాల కమీషనర్ కార్యాలయంలోని చీఫ్ ఆడిటర్ వికలాంగుల సహకార సంస్థలో ఆడిట్ నిర్వహించవలసి ఉంటుంది. ఆ సంస్థలో వెంటనే ఆడిట్ నిర్వహణకు ఇప్పటికే ఆదేశించడం జరిగింది. గత సంవత్సరంలో పది కోట్ల రూపాయలు కేటాయించి, ఇపుడు లేదన్నారు. 2007-08 సంవత్సరంలో 9.58 కోట్లు 2008-09లో 16.41 కోట్లు , 2009-10లో 6.3 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగింది. సిబ్బంది జీతభత్యాలకోసం, అలాగే శారీరకంగా వికలాంగులకు కృత్రిమ అవయవ పరికరాలకోసం ఈ సంవత్సరం బడ్జెట్‌లో కేటాయించడం జరిగింది. అలాగే నిర్వహణ సబ్సిడీ, ఇతోధిక సహాయ గ్రాంట్ల నిర్వహణ కూడా ఈ సంస్థద్వారా చేపట్టడం జరుగుతుంది. దానితోబాటు వికలాంగులకు శిక్షణ ఇప్పించి, వారికి అవగాహన కల్పించి, తద్వారా వారు సొంతంగా చిన్న చిన్న ఉపాధి కార్యక్రమాలు నిర్వహించుకొనేందుకు శిక్షణ

ఇప్పించే ఏర్పాట్లు కూడా చేయడం జరుగుతుంది. వారు అభివృద్ధి చెంది, వారు వారి కాళ్లమీద నిలబడేలా చేయాలనే ప్రభుత్వం ఆలోచిస్తున్నది. వారిని అభివృద్ధి చేయాలనే ప్రభుత్వం తీవ్రంగా ఆలోచిస్తున్నది. వారి అభివృద్ధికై పలు కార్యక్రమాలు చేపట్టడం జరుగుతున్నదని తెలియజేస్తున్నాను. దానితోబాటు సహకార ఆర్థిక సంస్థలో సిబ్బంది గురించి కూడా అడిగారు. 1996-97 నుంచి ఆ సంస్థలో సిబ్బంది అదనంగా ఉన్నారు. తాత్కాలిక ప్రాతిపదికన చేరినవారు, ఔట్ సోర్సింగ్‌ద్వారా నియమితులైనవారు తమను రెగ్యులరైజ్ చేయాలని కోరడంతో కొన్ని ఇబ్బందులు వచ్చాయి. సంస్థలో సిబ్బంది అదనంగా ఉండడంతో అవసరమైన సిబ్బందిని మినహా మిగిలిన కొంతమంది ఉద్యోగులను తొలగించడం జరిగింది. సంస్థలో ప్రస్తుతం 462 మంది సిబ్బంది ఉన్నారు. వారందరూ కొనసాగుతున్నారు. వారు తమకు కూడా వేతన సవరణ వర్తింపజేయాలని డిమాండ్ చేస్తున్నారు. వారికి పీఆర్సీ వర్తింపజేయడం వీలుపడదని చెప్పడంతో వారు న్యాయస్థానాన్ని ఆశ్రయించడం జరిగింది. కోర్టు వెలువరించిన ఉత్తర్వుల ప్రకారం వారికి జీతభత్యాలను ఇవ్వడం జరుగుతుందని మీద్వారా సభకు తెలియజేస్తున్నాను.

ఉ.10.00

SRI P.ASHOK GAJAPATHI RAJU: A submission to you Sir. The Minister has answered everything except to the question raised.

MR.SPEAKER: He has answered it.

SRI P.ASHOK GAJAPATHI RAJU: No Sir. He has not given reasons for 'no audit'.

MR.SPEAKER: The Minister said that he is directing them to get the audit done. It comes under the Cooperative Act and he is directing them to get the audit done.

SRI P.ASHOK GAJAPATHI RAJU: For decades, audit had not been conducted. Here the question was for two years. I had asked as to why the budget has been reduced to Item No.5 in the answer itself. Under Economic Rehabilitation and Development of Handicapped, an amount of Rs.10 lakh was the meager amount and even that amount is not released for the year 2008-2009. For that, no answer has come.

శ్రీ ఎం. శ్రీధర కృష్ణారెడ్డి : సార్, మంత్రి గారి సమాధానంలో 10 సంవత్సరాల నుంచి ఆడిట్ జరగడం లేదని తెలియచేశారు. ఎందుకు ఆడిట్ జరగలేదో కారణాలు తెలియచేయలేదు. ఆడిట్ జరగనందుకు బాధ్యులపై చర్యలేమన్నా తీసుకున్నారా? స్వయం ఉపాధి,రుణాలు, రాయితీలు శిక్షణ ఇవ్వడం వంటి కార్యక్రమాల్లో అవకతవకలు జరుగుతున్నాయని చాలా చోట్ల రిపోర్టులు ఉన్నాయి.

మిస్టర్ స్పీకర్ : అటువంటివి ఏమన్నా ఉంటే మీరు వ్రాత పూర్వకంగా మంత్రి గారికి పంపించండి. ఎంక్వైరీ చేయమంటారు.

శ్రీ బొత్సా సత్యనారాయణ : గౌరవ సభ్యులు అడిగిన దానికి ఆర్థిక పునరావాస వికలాంగుల అభివృద్ధి కోసం రూ.10 లక్షలను 2007-08 లో కేటాయించడం జరిగింది. 2008-09 లో ఎందుకు కేటాయించలేదనే విషయాన్ని సభ్యులు అడిగారు. ఆ కార్పోరేషన్‌కి ప్రభుత్వం బడ్జెట్ ఎలకేషన్ ఇస్తుంది. తరువాత కార్పోరేషన్ వేటి వేటికి నిధులు అవసరమో వేటికి నిధులు అవసరం లేదో చూసుకొని రీఎలకేట్ చేస్తుంది. దానితోబాటు మిగులు బడ్జెట్‌ను కూడా తరువాత సంవత్సరంలోకి వాడుకోవడానికి అవకాశం ఉంది. ఆ విధంగా 2007-08 సంవత్సరానికి గాను రూ.9,58,56,000/- ని కేటాయించగా, 2008-09కి రూ.16,41,21,000/- కేటాయించారు. దీన్ని కార్పోరేషన్ వారు వివిధ అంశాలకు తిరిగి కేటాయింపులు చేశారు. గౌరవ సభ్యులు అడిగినట్లుగా ఎందుకు కేటాయింపులు చేయలేదనే విషయాన్ని పరిశీలించి, ఏదైనా పొరపాట్లు ఉంటే సరిదిద్దుతామనే విషయాన్ని గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను. ఆడిట్‌కు సంబంధించి 1991 నుంచి నిర్లక్ష్యం జరిగింది. ఈ విషయమై ప్రభుత్వం గత సంవత్సరమే ఇలా జరగడానికి వీలు లేదు, ప్రతి సంవత్సరం ఆడిట్ జరగాలి, బ్యాక్‌లాగ్ అంతా కంప్లీట్ చేయాలి అని గవర్నమెంట్ ఆర్డర్ కూడా ఇవ్వడం జరిగింది. కాబట్టి ఈ సంవత్సరం అన్ని ఆడిట్‌లు జరగడానికి ప్రభుత్వం నుంచి ఇన్‌స్ట్రక్షన్స్ ఇవ్వడం జరిగింది కాబట్టి బ్యాక్‌లాగ్ ఆడిట్ అంతా జరుగుతుందని గౌరవ సభ్యుల దృష్టికి తీసుకు వస్తున్నాను.

## పరిశ్రమలకు పన్ను మినహాయింపు

ప్రశ్న నెం.26(1364)

**డా.డి.ఎల్.రవీంద్ర రెడ్డి (మైదుకూరు), శ్రీ ఇ. ప్రతాప్ రెడ్డి (శ్రీశైలం)–** గౌరవనీయులైన భారీ పరిశ్రమల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

అ) రాష్ట్రంలో స్థాపించిన పరిశ్రమలకు ప్రభుత్వం, ఏవేని పన్ను మినహాయింపులను ఇచ్చిందా ;

ఆ) అయితే, వాటి వివరాలు ఏమిటి ?

**భారీ పరిశ్రమల శాఖా మంత్రి ( శ్రీ కన్నా లక్ష్మీ నారాయణ )** :

అ) లేదండి.

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

డా.డి.ఎల్.రవీంద్రా రెడ్డి : స్పీకర్ సార్, మీరు మా రెస్క్యూకి రావాలి. సార్, భారతదేశంలోనే బెస్ట్ ఇండస్ట్రియల్ పాలసీ అని ఈ శాసన సభలో దివంగత రాజశేఖర్‌రెడ్డి గారు చెప్పారు. మంత్రి గారు అసలు ఇండస్ట్రీలే పెట్టనట్లు, ఏ రాయితీలే లేనట్లు, అసలు ఏమీ లేనట్లు చెప్పారు. ఇది చాలా అన్యాయం.

మీరు దయచేసి ప్రశ్న, జవాబు చదవండి. మీరు మా రెస్క్యూకి రాకపోతే మేము ప్రశ్నలు వేయవలసిన అవసరం కూడా ఉండదు. దయచేసి చదవండి. ఈ రాష్ట్రంలో ఎన్ని పరిశ్రమలు స్థాపించారు? విద్యుచ్ఛక్తికి రాయితీ ఇచ్చారా? వ్యాట్‌లో కన్సెషన్ ఇచ్చారా? ల్యాండ్ ఇచ్చారా? వాటర్ ఇచ్చారా? ఇన్ని విషయాలు అడిగితే లేదని సమాధానం చెబితే ఏమి చెప్పాలి. నా దగ్గరున్న లిస్టు కావాలంటే నేను మంత్రి గారికి ఇస్తాను. మీరు పోస్ట్‌పోన్ చేసైనా సమగ్ర సమాచారం తెప్పించాలి. ఈ రాష్ట్రంలో బ్రిటీష్ కాలం నుంచి ఇండస్ట్రీలకి ల్యాండ్స్ ఇస్తే , ఆరోజుల్లో కర్నూలులో బిర్లా ఇండస్ట్రీకి పెద్ద ల్యాండ్ ఇస్తే, ప్రభుత్వ భూములను అమ్మేసుకున్నారు. అట్లా ఇండస్ట్రియలిస్టులు, ఇండస్ట్రీలు లేకుండా అమ్మేసు కుంటున్నారు. దీనికి ఇంత అసమగ్రంగా సమాధానం చెబితే ఎట్లా? ఎందుకు మేము ప్రశ్నలు వేయడం? దయచేసి మీరు ఈ ప్రశ్నను పోస్ట్‌పోన్ చేసి ఈ రాష్ట్రంలో ఎన్ని ఇండస్ట్రీలు స్థాపించారు? గత 15 సంవత్సరాల నుంచి సమాచారం తెప్పించండి. గత తెలుగుదేశం ప్రభుత్వం నుంచి 15 సంవత్సరాల్లో ఏయే ఇండస్ట్రీలు స్థాపించారు? ఏమేమి కన్‌స్ట్రక్షన్ చేశారు? అందులో దుర్వినియోగం ఏమన్నా జరిగిందా? ఆ వివరాలు ఇవ్వండి. అసలే లేదని సమాధానం ఇస్తే ఎలా సార్?

శ్రీ కన్నా లక్ష్మీ నారాయణ : అధ్యక్షా, గౌరవ సభ్యులు exemptions ఏవన్నా ఇచ్చారా అని అడిగితే లేదని చెప్పాము. కానీ incentives ఇచ్చారు.

మిస్టర్ స్పీకర్ : మీరు అంత టెక్నికల్‌గా పోవద్దండి.

శ్రీ కన్నా లక్ష్మీ నారాయణ : అధ్యక్షా, అది కాదు. We cannot exempt the tax. మనం ఇచ్చిన దాంట్లో కేవలం incentives మాత్రమే ఇచ్చాము. Incentives గురించి అడిగి ఉంటే నేను చెప్పి ఉండేవాడిని. కానీ వారు exemptions అన్నారు కాబట్టి నేను లేదండి అని సమాధానం చెప్పాను. అడిగిన ప్రశ్నకు మాత్రమే సమాధానం చెప్పాను. 2005- 2010 పాలసీ క్రింద దాదాపు 34 ఇండస్ట్రీలకు ఈ రాష్ట్రంలో incentives ఇవ్వడం జరిగింది. ఎలక్ట్రిసిటీ 2005-2010 కి గౌరవ సభ్యులు చెప్పినట్లు ఇదొక బెస్ట్ పాలసీ, ఈ బెస్ట్ పాలసీని దివంగత రాజశేఖర్‌రెడ్డి గారు ఈ రాష్ట్రంలో చేయటం వల్లనే దాదాపు 25 శాతం వ్యాట్ రీఇంబర్స్‌మెంట్ గానీ, 75 పైసలు పవర్ ఇన్సెంటివ్ గానీ రిజిస్ట్రేషన్లకు వచ్చేటప్పటికి tax exemptions గానీ, sales tax exemption గానీ ఇవన్నీ ఇవ్వడం వలన, మనకు ఈ విధంగా బెస్ట్ పాలసీ ఉండటం వలన ఈ రాష్ట్రానికి ఇండస్ట్రీలు వచ్చాయి. కాబట్టి ఇచ్చినవన్నీ incentives తప్ప exemptions కాదని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ : ఆ లిస్టు మెంబరుకి పంపించండి.

శ్రీ కన్నా లక్ష్మీ నారాయణః నేను పంపిస్తాను. ఏయే ఇండస్ట్రీకి ఏయే ఇన్సెంటివ్ ఇచ్చామో అనేటువంటిది 2005-2010 పాలసీ కింద.....

మిస్టర్ స్పీకర్ : గౌరవ సభ్యులు గత 15 సంవత్సరాల నుంచి సమాచారం కావాలంటున్నారు.

శ్రీ కన్నా లక్ష్మీ నారాయణ : 15 సంవత్సరాల సమాచారాన్ని పంపుతాను.

DR. D.L.RAVINDRA REDDY: Sir, I am not well versed in English. మీరే చెప్పాలి. exemptions కి రాయితీలకి తేడా ఎమన్నా ఉందేమో. సార్ ఇది చాలా ముఖ్యమైన ప్రశ్న. మనము ఇండస్ట్రీలకి ల్యాండ్ ఇస్తున్నాము, వాటర్ ఇస్తున్నాము, విద్యుచ్ఛక్తి రాయితీ ఇస్తున్నాము, కమర్షియల్ టాక్సెస్ కన్సెషన్ ఇస్తున్నాము. ఇది చాలా కాలం నుంచి జరుగుతున్నది. దీన్ని కొన్ని పరిశ్రమలు దుర్వినియోగం చేస్తున్నాయి. ఆ సందర్భంగా నేను వేసిన ప్రశ్నలో ఏవైనా తప్పులుంటే ప్రభుత్వం తరపున వారు చెప్పాలి. అది exemptions కాదు, రాయితీలని అంటే రాయితీలు, exemptions వేరే, వేరేనా? మీరు దయచేసి చెప్పండి. ఇది చాలా అన్యాయం.

MR.SPEAKER: I am not taking your side or Minister's side. Exemption అంటే పూర్తిగా మినహాయింపు ఇవ్వడం. Incentives అంటే తగ్గించి ఇచ్చేదని.

డా.డి.ఎల్.రవీంద్రా రెడ్డి : పూర్తిగా కమర్షియల్ టాక్స్ ఎగ్జంప్షన్ ఇచ్చిన ఇండస్ట్రీలు కూడా ఉన్నాయి. I am prepared to prove it. దాని సమాధానం నా దగ్గర ఉంది. నేను మీ ద్వారా మంత్రి గారిని కోరేది ఒక్కటే. ఎటువంటి భేషజాలు లేకుండా దయచేసి గత 15 సంవత్సరాల నుంచి ఈ రాష్ట్రంలో ఏమేమి ఇండస్ట్రీలు స్థాపించారు? ఎక్కడెక్కడ ఏమేమి రాయితీలు ఇచ్చారు? ఎందుకంటే ట్యాక్స్ ఎగ్జంప్షన్, పవర్ ఎగ్జంప్షన్ ఇచ్చిన దాఖలాలు ఉన్నాయి. దయచేసి సమగ్రంగా ఎన్ని ఇండస్ట్రీలు స్థాపించారు? ఏమేమి రాయితీలు ఇచ్చారు? విద్యుచ్ఛక్తిలో ఎంత, వాటర్‌లో ఎంత? ల్యాండ్‌లో ఎంత, ఇచ్చిన రాయితీల్లో దుర్వినియోగం జరిగిందా? ఆ ఇండస్ట్రీలు ఏమన్నా అమ్ముకున్నారా? రియల్ ఎస్టేట్‌కు వాడుకున్నారా? ఈ సమాచారం అంతా కావాలి. దయచేసి ఈ ప్రశ్నను పోస్ట్‌పోన్ చేసి సమగ్ర సమాచారం తెప్పించండి.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ : అధ్యక్షా, 1996 లో లైసెన్సింగ్ సిస్టమ్ మొదలయిన తరువాత మరీ ముఖ్యంగా మన భారతదేశంలో రాష్ట్రాల మధ్య ఉన్న పోటీల దృష్ట్యా పారిశ్రామికంగా మనం మార్కెటింగ్ చేసుకోవలసిన ఆవసరం ఏర్పడింది. రోడ్‌షోలు పెట్టుకుని గానీ లేకపోతే మనం ఇచ్చే ఇన్సెంటివ్‌ల విషయంలో గానీ రాష్ట్రంలో ఉన్న పరిస్థితులు గానీ, నేషనల్ వైడ్ గానీ, ఇంటర్నేషనల్ వైడ్ గానీ

ఇండస్ట్రియల్ సమావేశాలు పెట్టుకుని ఇండస్ట్రియలిస్టులను కలుసుకుని, మనం liaison చేసుకోవలసిన పరిస్థితిలో ఉన్నాము , కాంపిటీషన్‌లో ఉన్నాము. మనమే కాదు పక్క రాష్ట్రాలైనా సరే. మనం ఇవాళ ఇండస్ట్రియల్ ప్రమోషన్ పాలసీ తీసుకొని మనం ఇచ్చే ఇన్సెంటివ్ మీదనే..... ఎందుకంటే ఇవాళ ఇండస్ట్రియలిస్టులకు ఛాయిస్ అయిపోయింది. ఏ రాష్ట్రానికెళ్లాలనే పరిస్థితికి వస్తే ఏ రాష్ట్రంలో బెస్ట్ ఇన్సెంటివ్‌లను ఇస్తున్నారు, బెస్ట్ ఆఫర్లు ఇస్తున్నారు, లా అండ్ ఆర్డర్ పరిస్థితి గానీ అన్ని రకాలుగా ఎక్కడ పరిస్థితి బాగుంటుందని ఇండస్ట్రియలిస్టులు అన్నీ రకాలుగా ఆలోచిస్తున్నారు. రాష్ట్రాలను ఎన్నుకునే విషయంలో ఇండస్ట్రియలిస్టులకు ఛాయిస్ అయిపోయింది.

ఉ. 10.10

ఎందుకంటే అటువంటి కట్‌త్రోట్ కాంపిటీషన్స్‌లో మనమున్నాం. సరే గౌరవ సభ్యులు అడిగినట్లు గత పదిహేను సంవత్సరాలుగా ఏఏ ఇన్సెంటివ్స్, ఏఏ ఇండస్ట్రీస్‌కిచ్చారు అనేదానికి మొత్తం లిస్టంతా కూడా నేను గౌరవ సభ్యులకు పంపుతానని మీ ద్వారా తెలియజేస్తున్నాను. అంటే రాయితీలు కూడా.. ఏఏ రాయితీలు ఇచ్చాము, ఏ ఏ పరిశ్రమలకిచ్చాము అనేటువంటిది నేను మీ ద్వారా గౌరవ సభ్యులకు పంపిస్తాను.

డా. డి.ఎల్. రవీంద్రారెడ్డి : సార్, కడప జిల్లాలోనే ఒక సిమెంట్ ఫ్యాక్టరీకి ఎగ్జెంప్షన్ ఇచ్చారు. క్లియర్ కేసు.. దాచిపెట్టడం ఎందుకు? నేను దయచేసి మీ ద్వారా వారిని కోరుతున్నాను. Let all the details for the last fifteen years be placed before the House. ఎగ్జెంప్షన్స్ అనండి, రాయితీలు అనండి. సిమెంట్ ఇండస్ట్రీకి రాయితీ ఇచ్చారు. రు. 7 కోట్లు ఎగ్జెంప్షన్ ఇచ్చారు. లేదంటే ఎట్లా? దయచేసి నేను మీ ద్వారా వారిని కోరుతున్నాను. గత పదిహేను సంవత్సరాల నుంచి...

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ : కడప జిల్లాలో ఏదైతే చెబుతున్నారో బ్రాహ్మణి స్టీల్స్‌కి as per 2005-2010 పాలసీ ప్రకారంగా ఇచ్చారే తప్ప, పాలసీ డీవియేట్ చేసి మాత్రం ఒక్క ఎగ్జెంప్షన్ కూడా ఆ ఇండస్ట్రీకి ఇచ్చినటువంటి పరిస్థితి కాదు అధ్యక్షా.

డా. డి.ఎల్. రవీంద్రారెడ్డి : సార్, మేము అడిగింది సిమెంట్ ఇండస్ట్రీ గురించి, బ్రాహ్మణి స్టీల్స్ గురించి కాదు. మంత్రి గారు..

MR. SPEAKER: No, No, Ravindra Reddy garu, I will ask him to give all the information.

DR. D.L.RAVINDRA REDDY: Let it be placed before the House.

MR. SPEAKER: Yes, he will place it before the House.

డా. డి.ఎల్. రవీంద్రారెడ్డి ః లేకపోతే క్వశ్చన్ పోస్ట్‌పోన్ చేస్తే బాగుంటుంది.

MR. SPEAKER : No, No, he will place it before the House.

డా. డి.ఎల్. రవీంద్రారెడ్డి ః సార్, చాలా ముఖ్యమైన ప్రశ్న ఇది. చాలా పరిశ్రమలు..

MR. SPEAKER : I have already told you. The Minister will place the answer before the House.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ ః సార్, ఇది ఇప్పటిది కాదు. అడిగినటువంటి సమాచారం మొత్తం కూడా నేను పంపుతానని చెప్పాను, పోస్ట్‌పోన్‌మెంట్ అవసరం లేదు.

(ఈ దశలో ప్రధాన ప్రతిపక్ష సభ్యులు " వివరాలు హౌస్‌లో పెట్టమనండి" సార్ అని అనసాగారు)

డా. డి.ఎల్. రవీంద్రారెడ్డి ః సార్, సార్ ఒక్కమాట వినండి. బ్రిటీష్ టైం నుంచి కూడా ఈ రాష్ట్రంలో గాని, ఈ దేశంలో గాని పరిశ్రమలను ఎంకరేజ్ చేయాలని చాలా భూములిచ్చారు, చాలా రాయితీలు ఇచ్చారు. దురదృష్టమేమంటే, చాలామంది ఇండస్ట్రీస్ పెట్టకుండా ఆ భూములు అమ్ముకోవడం గాని, రాయితీలను దుర్వినియోగం చేయడం గాని జరిగింది. అందుకనే నేను అనేది సమగ్రమైన సమాధానం రావాలంటే ప్రశ్నను పోస్ట్‌పోన్ చేస్తే బాగుంటుంది. దయచేసి పోస్ట్‌పోన్ చేయండి.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ ః అధ్యక్షా, గౌరవ సభ్యులు అడిగినటువంటి ప్రశ్న కేవలం ఇన్సెంటివ్స్, ఎగ్జంప్షన్స్‌కు సంబంధించినటువంటివి అడిగినారు. భూములు గురించి అనేటువంటిది క్వశ్చన్‌లో ఎక్కడా లేదు. భూములు గురించి అంటే, భూములు ఏపీఐఐసీ ఇస్తుంది, ఇన్సెంటివ్స్ డిపార్టుమెంట్ ఇస్తుంది. కాబట్టి, ఈ భూములు వివరాలు, జనరల్‌గా ఏ పర్టిక్యులర్ ఇండస్ట్రీకైనా ఇచ్చినటువంటి రెండు సంవత్సరాల్లో ఆ యాక్టివిటీ స్టార్ట్ చేయకపోతే ఖచ్చితంగా ఏపీఐఐసీ దాని గురించి గనుక ఇన్సెంటివ్స్ ఇచ్చి, రాయితీ పరంగా భూములు ఇచ్చివుంటే మాత్రం రెండు సంవత్సరాల్లో యాక్టివిటీ స్టార్ట్ చేయకపోతే అవి క్యాన్సిల్ చేసి, వేరేవాళ్లకి ఇస్తున్నటువంటి సందర్భాలు చాలా వున్నాయి అధ్యక్షా..

MR. SPEAKER: I think we had enough discussion. Place it before the House and also send to the Member.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ ః ఏ, ఏ పరిశ్రమలకు ఎంతెంత కాలం క్రిందట భూములిచ్చారు, వాటి టైం బౌండ్ అయిపోయిందా, లేదా, ఆ టైం బౌండ్ అయిపోయిన తరువాత కూడా నోటీసులిచ్చింది గాని, క్యాన్సిల్ చేసింది గాని ఆ వివరాలన్నీ కూడా గౌరవ సభ్యులకు నేను పంపుతాను.

MR. SPEAKER: Now, I think it's enough.

శ్రీ మండవ వెంకటేశ్వరరావు (నిజామాబాద్ రూరల్)ః సార్, వివరాలన్నీ మంత్రి గారిని హౌస్‌లో పెట్టమనండి.

డా. డి.ఎల్. రవీంద్రారెడ్డి ః సార్, మంత్రి గారు ఇప్పుడేం చెప్పారంటే – ఏపీఐఐసీ ద్వారా భూములిచ్చాము. ఎవరైతే ఇండస్ట్రీ స్టార్ట్ చేయలేదో, వారి నుంచి భూములు వెనక్కు తీసుకునే ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు. ఎన్ని భూములిచ్చారు, ఎన్ని మీరు వెనక్కు తీసుకున్నారు? దయచేసి చెప్పండి. మీరు చెబుతున్నారు. మీ దగ్గర సమాచారం వుంది దయచేసి చెప్పండి సార్.

MR. SPEAKER: This question, I think it is taking lot of time. You place it before the House.

శ్రీ కన్నా లక్ష్మీ నారాయణ ః సార్, వారిని సెపరేట్ క్వశ్చన్ అడగమనండి. I will send them.

మిస్టర్ స్పీకర్ ః ఇప్పుడూ.. relevant exemptions కు సంబంధించి, you place it in the House and send a copy to the Member also. Yes, Muddu Krishnama Naidu garu...

శ్రీ జి. ముద్దుకృష్ణమ నాయుడు (నగరి)ః సార్, ఇప్పుడు డి.ఎల్. రవీంద్రారెడ్డి గారు చెప్పారు. ఏమేమి రాయితీలు ఇచ్చారు? ల్యాండ్ గాని, పవర్‌గాని, కమర్షియల్ ట్యాక్స్ ఎగ్జెంప్షన్ గాని, వాళ్లకు ఇన్సెంటివ్స్ గాని, సబ్సిడీలు ఇవ్వడం గాని మొత్తం హౌస్‌లో పెట్టమన్నారు. అవే కాదు. రైటాఫ్‌లు కూడా చేసారు. రాయితీలు అనుభవించుకున్నవారు కూడా వారి టర్మ్ అయిపోయిన తరువాత కూడా సేల్‌ట్యాక్స్ కోట్లు, కోట్లు రూపాయలు సిమెంట్ ఇండస్ట్రీస్ మొదలైన వాటికి రైటాఫ్ చేసేయడం జరిగింది. వాటిని కూడా పెట్టండి. రైటాఫ్ చేసింది కూడా కోట్లు, కోట్లు...

MR. SPEAKER: It is not part of the question. Whatever is part of the question, it will be placed before the House.

శ్రీ జి. ముద్దుకృష్ణమ నాయుడు(నగరి) ః సార్, రైటాఫ్ చేసేయడం. రాష్ట్ర ప్రభుత్వానికి రావాల్సిన పన్నులు కూడా రైటాఫ్ చేసేయడం. అదింకా దారుణం సార్. రాయితీలు, ఆ రైటాఫ్‌లు కూడా అసెంబ్లీ ముందు పెట్టమని చెప్పండి. ఎన్ని రైటాఫ్ చేసారు, ఏఏ ఇండస్ట్రీకి రైటాఫ్ చేసారు? పెట్టమనండి. ఒక్క... (మైకు కట్‌చేయబడింది)

మద్రాసు సిమెంట్ ఇండస్ట్రీ వాళ్లకి కొన్ని కోట్లు, దాదాపు రు. 20, 30 కోట్లు రద్దు చేసారు. (మైకు లేకుండా)

MR.SPEAKER: Whatever is part of the question, the Minister will place it before the House.

శ్రీ ఇ. ప్రతాపరెడ్డి : సార్, మాకేం లేదూ... I think, మినిస్టర్ గారికి ఇప్పుడు ఈ ప్రశ్న మేము ఎందుకేసాము, దేనికోసమేసామనేది అర్థమైవుంటుంది. ఈ రోజు మేము అడిగేది – ఏపీఐఐసీ ద్వారా ఎంతమందికి ల్యాండ్స్ ఇచ్చారు, అందులో ఎన్ని ఇండస్ట్రీలు స్టార్ట్ చేసారు, స్టార్ట్ చేయని వాళ్ల దగ్గర నుంచి భూములు ఎన్ని వెనక్కు తీసుకున్నారనేది కూడా వారిని చెప్పమనండి. ఇందులో క్లియర్‌గా వుంది – whether any tax exemption has been given by the Government to the Industrial Establishments in the State. అందులో క్లియర్‌గా అడిగాము అధ్యక్షా. బెటర్ సార్, దీన్ని పోస్ట్‌పోన్ చేయండి.

MR. SPEAKER: It is not postponed. The Minister will place the information on the Floor of the House.

శ్రీ ఇ. ప్రతాపరెడ్డి : సార్, ఏపీఐఐసీ నుంచి ఇచ్చిన ల్యాండ్స్ గురించి కూడా చెప్పండి.

MR. SPEAKER: Question No. 1506, Minister for Panchayat Raj.. ఏమి? ఇన్ని క్వశ్చన్లు మీవొచ్చాయి ఈ రోజు?

(సభలో నవ్వులు)

## వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి నిధి

ప్రశ్న నెం. 27 (1506)

సర్వశ్రీ జి. జైపాల్ యాదవ్, ఎస్. వేణుగోపాలాచారి (ముధోల్), పయ్యావుల కేశవ్ (ఉరవకొండ), పి. సాయిరాజ్(ఇచ్చాపురం), శ్రీమతి కె. లలిత కుమారి (శృంగవరపుకోట) – గౌరవనీయులైన పంచాయతీరాజ్ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

అ) వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి నిధిని రాష్ట్ర ప్రభుత్వం ఎప్పుడు ఏర్పాటు చేసింది ;

ఆ) సదరు నిధితో అభివృద్ధి చేయడానికి గుర్తించిన జిల్లాలేవి ;

ఇ) గత మూడు సంవత్సరాలలో ఈ నిధి నుండి జిల్లా వారీగా ఖర్చు చేసిన మొత్తాల వివరాలేమిటి;

ఈ) ఈ జిల్లాలలో కేటాయించి, విడుదల చేసిన నిధులతో చేపట్టిన పనులేవి ?

**పంచాయతీరాజ్ శాఖా మంత్రి (శ్రీ బొత్స సత్యనారాయణ):**

అ) కేంద్ర ప్రభుత్వం 2006-2007 సంవత్సరంలో వెనుకబడిన ప్రాంతాల గ్రాంటు నిధి కార్యక్రమాన్ని ప్రవేశపెట్టింది.

ఆ) రాష్ట్రంలో ఈ క్రింద తెలిపిన 13 జిల్లాలను గుర్తించడమయింది.

1. ఆదిలాబాదు 2. అనంతపురం 3. చిత్తూరు 4. కడప 5. కరీంనగర్ 6. ఖమ్మం 7. మహబూబ్‌నగర్ 8. మెదక్ 9. నల్గొండ 10. నిజామాబాదు 11. రంగారెడ్డి 12. విజయనగర ం 13. వరంగల్లు

ఇ,ఈ ) పట్టికలను సభా సమక్షంలో వుంచడమయింది. (అనుబంధము I & II )

శ్రీ జి. జైపాల్ యాదవ్ ః అధ్యక్షా, మంత్రి గారు అన్సర్ చేయడం జరిగింది. 2006-2007 లో వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి నిధి ఏర్పాటు చేసి, మారుమూల ప్రాంతాల అభివృద్ధి కొరకు రహదారుల సౌకర్యం, మౌలిక వసతులు, యువతకు ఉపాధి కల్పించడం కొరకు ఈ పథకాన్ని నిర్దేశించడం జరిగింది. ముఖ్యంగా వారు 13 జిల్లాల్లో 332 మండలాలకు కేటాయించిన డబ్బులో, 2007-2008 లో కేవలం రూ. 58 కోట్లు ఖర్చు చేసారు. అదేవిధంగా 2008-2009లో రూ.55 కోట్లు ఖర్చు చేయడం జరిగింది. 2008-2009 లో ఇంకా దాని వివరాలు తెలియజేయలేదు. ఈ వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి కొరకు 332 మండలాలు, 13 జిల్లాల్లో సెలక్ట్ చేసారు. ఇందులో 5,622 గ్రామాలను గుర్తించారు. కేవలం రోడ్ల కొరకు రూ.2,628 కోట్లు మూడు సంవత్సరాల ప్రణాళికలో ఖర్చు చేయాలని మీరు నిర్దేశించింది నిజమా, కాదా? ఈ మూడు సంవత్సరాల్లో మీరు ఎంతవరకు పనులు చేపట్టారు? ఎంత అభివృద్ధి సాధించారు? ఎన్ని పనులు పూర్తి చేసారు? అదేవిధంగా మళ్లీ ఇప్పుడు కొత్తగా రోడ్ల కొరకు రూ. 3,600 కోట్లతో ఒక ప్రణాళిక తయారుచేస్తామని చెబుతున్నారు. మీరు 2006-2007 లో అప్పుడు ప్రారంభించిన పథకమే.. మీరు బడ్జెట్ అలొకేషన్ చేస్తున్నారు గాని నిధులు విడుదల చేయడంలో గాని, పనులు టేకప్ చేయడంలో గాని మొత్తం కూడా ఈ రోజు వెనుకబడిన ప్రాంతాలు ఇంకా వెనుకబడి పోతాయి అనేది నిజం కాదా అని ఒకసారి ప్రశ్నిస్తున్నాను. ఈ వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి చూస్తుంటే – "పేరు గొప్ప, ఊరు దిబ్బ" అనే సామెత గుర్తుకొస్తోంది. ఈ వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి గాని, ఈ వెనుకబడిన జాతుల అభివృద్ధి గాని

ఇదొక మేడిపండులాగా ఈ ప్రభుత్వం ఎక్కడా కూడా ప్రాధాన్యత ఇవ్వడం లేదు. అందువల్లే ఈ రోజు, ఈ వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధి చేయకపోవడం వల్లే ప్రాంతీయ అసమానతలు పెరిగాయి, ఈ రోజు అనేకమైనవటువంటి కష్టాలు మనకు ఎదురయ్యాయి. మరి ప్రభుత్వానికి ఖచ్చితంగా ఈ వెనుకబడిన ప్రాంతాల మీద మీద చిత్తశుద్ధి వుందా, లేదా? అభివృద్ధి చేస్తారా, లేదా? సంవత్సరాల వారీగా కేటాయించిన డబ్బులు ఖర్చు చేసారా, చేయలేదా? మరి ఈ సంవత్సరం ఏ విధంగా వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి మీరు ప్రాధాన్యత ఇస్తున్నారనేది తెలియజేయాల్సిందిగా ఒకసారి మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ జి. శ్రీకాంత్‌రెడ్డి (రాయచోటి)ః అధ్యక్షా, ఈ వెనుకబడిన ప్రాంతాల నిధులకు సంబంధించి టోటల్‌గా కడప జిల్లాలో 21 మండలాలను సెలక్ట్ చేయడం జరిగింది. అందులో మొత్తం నా కాన్‌స్టిట్యుయెన్సీ రాయచోటిలోని ఆరు మండలాలు కూడా దాని క్రిందకి వస్తాయి. నేను అనేదేమంటే – ఇప్పటిదాకా రోడ్లకు సంబంధించి ఫండ్స్ బాగానే వచ్చాయి. వాటర్ స్కీమ్స్‌కు గాని, ఇంకా ఇతర సౌకర్యాలకు గాని, ఇరిగేషన్‌కు గాని ఎన్నో ఫండ్స్ వస్తున్నాయంటున్నారు సార్. దానిపైన మాకు కొంచెం డీటేల్స్ వస్తే బాగుంటుంది. కేవలం రోడ్లకేనా, ఇతర సౌకర్యాలను కూడా డెవలప్ చేయడానికి వుందా అన్న దానిపైన సమాచారమొస్తే బాగుంటుంది.

ఉ.10.20

శ్రీ జి.వెంకటరమణారెడ్డి (భూపాల్‌పల్లి)ః అధ్యక్ష, ఈ వెనుకబడ్డ ప్రాంతాలను అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతోటి ఏర్పాటు చేసిన ఈ నిధులలో, అభివృద్ధి చెందిన ప్రాంతాలకు నిధులేమైనా మళ్లిస్తున్నారా లేదా ఒకటి తెలియాలి. ఎందుకంటే, నా నియోజక వర్గం మొత్తం కూడా వెనుకబడ్డ ప్రాంతాల జాబితాలో ఉన్నది. కాని నిధులు మాత్రం అనుకున్న స్థాయిలో రావడం లేదు. ఎక్కడైతే అభివృద్ధి చెందిన ప్రాంతాలు, నోటిఫైడ్ కాని ప్రాంతాలకు నిధులు మంజూరైనట్లుగా మా దృష్టికి వచ్చింది. కాబట్టి, స్పెసిఫిక్‌గా ఈ యొక్క నిధులను వెనుకబడ్డ ప్రాంతాలలో ఖర్చుపెడితే, అభివృద్ధి చెందిన ప్రాంతాలకు సమానంగా వెనుకబడ్డ ప్రాంతాలు కూడా అభివృద్ధి చెందడానికి అవకాశముంటుంది. కాబట్టి, దీనిపైన నిర్థిష్టమైన ప్రణాళిక ఉండాలని తమరి ద్వారా నేను సూచన చేస్తున్నాను.

శ్రీమతి బి.శోభానాగిరెడ్డి (ఆళ్లగడ్డ)ః అధ్యక్షా, ఈ వెనుకబడ్డ ప్రాంతాల అభివృద్ధి గురించి 13 జిల్లాలను టేకప్ చేశామని మంత్రిగారు చెప్పారు. మరి దీనికి ఏ క్రైటీరియా క్రింద 13 జిల్లాలను టేకప్ చేశారు? ఎందుకంటే, మా కర్నూలు జిల్లాకు అటు ప్రక్కనున్న అనంతపురం జిల్లాను తీసుకున్నారు, ఇటు ప్రక్కనున్న కడప జిల్లాను తీసుకున్నారు, అలాగే మహబూబ్ నగర్ జిల్లాను కూడా తీసుకున్నారు, మధ్యలోనున్న కర్నూలు జిల్లాను వదిలేశారు. కర్నూలు జిల్లా కూడా అన్ని రకాలుగా వెనుకబడిన ప్రాంతం, మరీముఖ్యంగా కర్నూలు పార్లమెంటు ప్రాంతమైతే పూర్తిగా వర్షాధారం మీదనే ఆధారపడిన

ప్రాంతం.  అన్ని రకాలుగా వెనుకబడిన ప్రాంతం కాబట్టి, కర్నూలు జిల్లాను కూడా ఈ వెనుకబడిన ప్రాంతంక్రింద తీసుకునేదానికి అవకాశముందా, తీసుకోవాలని చెప్పి తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ బొత్స సత్యనారాయణ : అధ్యక్షా, గౌరవ సభ్యులు ప్రశ్న అడిగిన అంశం వచ్చేసి బ్యాక్‌వర్డ్ రీజియన్ ఫండ్ గురించి.  ఇందులో పూర్తిగా కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు విడుదల అవుతాయి. కాని, వారడిగిన ప్రశ్న, మళ్లీ వారు మాట్లాడిందేమిటంటే, ఎయిడ్ గురించి మాట్లాడుతున్నారు.  ఏదైతే రిమోట్ ఏరియా డెవలప్‌మెంట్ ఫండ్ ఉందో, దాని గురించి స్కీమ్ ఉందో, ఆ యొక్క స్కీం గురించి వారు మాట్లాడటం జరిగింది.  ఈ బీఆర్‌జీకి సంబంధించి నేను ఇందాక చెప్పినట్లు, 13 జిల్లాల్లో 655 మండలాలలో 12 వేల 969 గ్రామాలలో ఈ కార్యక్రమం జరుగుతున్నది.  దీనితోబాటు 67 పట్టణ ప్రాంతాలలో కూడా ఈ కార్యక్ర మం జరుగుతుందన్న విషయాన్ని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.  ఈ ప్రోగ్రాం వచ్చేసి, 2006-07 సంవత్సరంలోనే కేంద్ర ప్రభుత్వం అమలు చేయడం జరిగింది.  వివిధ అంశాలలో వెనుకబాటుతనాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రామాణికంగా తీసుకొని ఆయా జిల్లాలను ఎంపిక చేసింది.  ఎందుకంటే, దీనికి సంబంధించి వారి దగ్గర డేటా ఏదైతే ఉందో, జిల్లాల్లో ఉన్న డేటా అంతా వారు సేకరించి, ఏఏ జిల్లాలు దేశంలో వెనుకబడిన జిల్లాలో గుర్తించి, ఆ ప్రకారంగా మన రాష్ట్రానికి సంబంధించి 13 జిల్లాలను దీనిలో ఎంపిక చేయడం జరిగింది.  ఈ కార్యక్రమంలో ముఖ్యంగా ఏఏ అంశాలను తీసుకుంటామనే విషయాన్ని  ఆలోచన చేస్తే, అంగన్‌వాడి బిల్డింగ్స్‌గాని, గ్రామపంచాయితీ కార్యభవనాలుగాని, ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టల్ భవన నిర్మాణాలుగాని, మంచి నీటి సౌకర్యం గురించి, ఆరోగ్యం, విద్యుదీకరణ, పారిశుద్ధ్యం, పాఠశాల భావనాలు, రోడ్లు, డ్రైనేజ్‌లు, ఇలాంటి చిన్న చిన్న కార్యక్రమాలకు సంబంధించి, గ్రామాలలో ఎక్కడైన కుంటుపడిపోయి ఉంటె, అవన్నింటినీ కూడా, ఆయా మౌలిక వసతులను కల్పించుకోడానికి ఈ కార్యక్రమాన్ని రూపొందించుకుంటాము.  ఇంకా గౌరవ సభ్యులు మాట్లాడుతూ, దీనికి సంబంధించి కేటాయింపులలో ఎంతెంత విడుదలైయ్యింది, ఎంతెంత ఖర్చు చేశారు, ఈ ఖర్చు చేసే విషయంలో కూడా ఖర్చు చేయలేకపోయారనే విషయాన్ని వారు పొందుపరిచారు.  2007-08 సంవత్సరంలో రూ.325 కోట్ల 47 లక్షలు విడుదలైయ్యింది.  దానిలో రూ.294 కోట్ల 56 లక్షలు ఖర్చు చేశామనే విషయాన్ని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.  అలాగే 2008-09లో రూ.226 కోట్ల 79 లక్షలు విడుదలైయితే, రూ.222 కోట్ల 28 లక్షలు ఖర్చు చేయడం జరిగింది. ప్రస్తుత సంవత్సరానికి సంబంధించి రూ.249 కోట్ల 35 లక్షలు ఇప్పటికి విడుదలైయ్యింది,  రూ.219 కోట్ల 49 లక్షలు ఖర్చు చేశాము.  ఇప్పటికే యుసీలన్నిటిని కూడా ఇవ్వడం జరిగింది.  ఇంకొక రూ.86 కోట్ల పైచిలుకు ఈ నెలలో విడుదలౌతుందని ఆశిస్తున్నాము.  ఆ నిధులను కూడా ఖర్చు చేయడం జరుగుతుంది. దీంట్లో ఒక్కసారి నిధులు విడుదలైన తరువాత ఖర్చు చేయడంలో కొంచెం ఆలస్యమైనప్పటికీ,  ఆ నిధులు మురిగిపోవడమనేది జరగదనే విషయాన్ని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.  అలాగే

గౌరవ సభ్యులు అడిగారు. ఈ 13 జిల్లాల్లో ఇటు జిల్లా అటు జిల్లా వచ్చింది, మధ్యలోనున్న మా కర్నూలు జిల్లా రాలేదనే విషయాన్ని గౌరవ సభ్యులు అడగడం జరిగింది. దీనికి సంబంధించిన క్రైటీరియా విషయంలో కేంద్ర ప్రభుత్వం వద్ద నున్న డేటాబేస్ ప్రకారం, ఆ ప్రాంతాలను ఎంపిక చేసిన విషయాన్ని కూడా తమ దృష్టికి తీసుకువస్తున్నాను. అది మన రాష్ట్ర ప్రభుత్వం తాలుకు సిఫార్సులను ఆధారం చేసుకోని కాకుండా, శాగ్రిగేట్‌గా వారి దగ్గర ఉన్న డేటాబేస్‌ను బట్టి, దేశం మొత్తంగా ఉన్న ఆయా జిల్లాలను ప్రాతిపదికగా తీసుకొని, ఆయా ప్రాంతాల పరిస్థితులను ఆలోచన చేసుకొని, వీటిని ఎంపిక చేయడం జరిగిందనే విషయాన్ని తమరి ద్వారా సభ దృష్టికి తీసుకువస్తున్నాను.

## రాజంపేటలోని సుందుపల్లి వద్ద కస్తూరిబా పాఠశాల

ప్రశ్న నెం.28(1387)

శ్రీ ఎ.అమరనాథ్ రెడ్డి (రాజంపేట)– గౌరవనీయులైన మైనారిటీల సంక్షేమం, ప్రాథమిక విద్యా శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) కడప జిల్లా, రాజంపేట నియోజకవర్గంలోని సుండుపల్లిలో గల కస్తూరిబా పాఠశాలకు భవనాలను మంజూరు చేసిన విషయం వాస్తవమేనా?

ఆ) ప్రస్తుతం ఆ పనులు ఏ దశలో ఉన్నాయి?

ఇ) ఆ పనులను ఎప్పటిలోగా పూర్తవుతాయి?

**మైనారిటీల సంక్షేమం, ప్రాథమిక విద్యా శాఖ మంత్రి (శ్రీఅహమదుల్లా మహ్మద్ సయ్యద్) :**

అ) అవునండీ.

ఆ) ప్రస్తుతం, ఆ పని టెండరు దశలో ఉన్నది.

ఇ) టెండర్లను ఖరారు చేసిన తర్వాత భవనాల నిర్మాణం పనిని పూర్తి చేయడానికి దాదాపు ఒక సంవత్సరం పడుతుంది.

శ్రీ ఎ.అమరనాథ్ రెడ్డి ః అధ్యక్షా, మా నియోజకవర్గంలోని సుండుపల్లి ప్రాంతం చాలా వెనుకబడిన ప్రాంతం. దానిని ఒక కస్తూరిబా పాఠశాల 2005వ సంత్సరంలో శాంక్షన్ చేయడం జరిగింది. తరువాత దానికి భవనాలు లేకపోవడం వలన ఆ భవన నిర్మాణానికిగాను 2006లో రూ.45 లక్షలు కేటాయించడం జరిగింది. 2005వ సంత్సరం నుంచి ఇప్పటి వరకు కూడా ఆ భవనాలు పూర్తి కాలేదు. ఇప్పటివరకు ఆ పనులు ప్రారంభం కాలేదు, దాదాపు ఇప్పటికి అయిదు సంవత్సరాలైయ్యింది. ఇప్పుడు ఆ రూ.45 లక్షలు ఆ భవన నిర్మాణానికి సరిపోదు. ఇప్పుడు దాదాపు రూ.70 లక్షలు అవసరం ఉంటుంది. ఆ భవనాల

విషయంలో పూర్తిగా డబ్బు మంజూరు చేసి, ఎప్పటిలోగా పూర్తి చేస్తారు అక్కడి పిల్లలు అద్దె భవనాలలో ఉంటూ, వారు ఖాళీ చేపిస్తే వేరే చోటుకి వెళుతూ చాలా ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా స్ట్రెంత్ విషయంలో కూడా ఇంతకు ముందు ఎంతమంది ఉన్నారో, అంతమందే ఉన్నారు. స్ట్రెంత్ కూడా పెరగలేదు. మీరు ఆ భవన నిర్మాణం పూర్తి చేపించి, అక్కడ ఆ కస్తూరిబా పాఠశాల బాగా జరిగేలా చూడాలని, ఆ భవనాలను ఎప్పటిలోగా పూర్తి చేస్తారు చెప్పవలసినదిగా తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ అహమదుల్లా **మహ్మద్** సయ్యద్ః అధ్యక్షా, ఇది సెప్టెంబర్ 2006లో శాంక్షన్ చేయబడింది. లోకల్ పీపుల్ కోర్టుకు వెళ్లడం జరిగింది. 2007 వరకు ల్యాండ్ అక్విజిషన్ ప్రాబ్లం ఉంది కాబట్టి, కోర్టులో పెండింగ్ ఉంది. మొదటి వర్క్ ఎస్సీ కార్పొరేషన్‌కి ఇవ్వడం జరిగింది. అయిదు తూర్లు టెండర్లు పిలిచారు, ఎవరూ పార్టిసిపేట్ చేయలేదు.

మిస్టర్ స్పీకర్ ః మళ్లీ టెండర్లు పిలిచి తొందరగా చేపించండి.

శ్రీ మహ్మద్ అహమదుల్లా సైయ్యద్ః అది ఇంటీరియర్ ఏరియా కాబట్టి ఎవరు రాలేదు. ఇప్పుడు తొందరగా పిలిచి, As early as possible చేస్తాం. రూ.45 లక్షలు కలెక్టర్‌గారికి ఇవ్వడం జరిగింది.

(ఈ సందర్భంలో శ్రీమతి కె. సీతాదయకర్ రెడ్డి గారు తమకు అవకాశమివ్వవలసినదిగా గౌరవ సభాపతిగారిని అభ్యర్థించసాగారు)

MR.SPEAKER: It is only about Sundupalli. We cannot generalize. It is only one school.

శ్రీ ఎ.అమరనాథ్ రెడ్డి ః అధ్యక్షా, అయిదు సంవత్సరాల క్రితం రూ.45 లక్షల మంజూరు చేశారు. ఇప్పటికి అయిదు సంవత్సరాలైయ్యింది..

మిస్టర్ స్పీకర్ ః అమరనాథ్ రెడ్డిగారు, ఎస్టిమేట్స్ ప్రకారం చేస్తారండి.

శ్రీ మహ్మద్ అహమదుల్లా సైయ్యద్ః అధ్యక్షా, ఇప్పుడు రూ.70 లక్షల వరకు అవుతుంది, ఎంత అవసరముంటే అంత శాంక్షన్ చేస్తాం.

(ఈ సందర్భంలో శ్రీమతి కె. సీతాదయకర్ రెడ్డి గారు తమకు అవకాశమివ్వవలసినదిగా గౌరవ సభాపతిగారిని అభ్యర్థించసాగారు)

MR.SPEAKER: It is only one school, we cannot generalise. I request you to please sit down.

ఉ.10.30

Question No.29(1498) Minister for Information of Public Relations and Tourism.

## రాష్ట్రంలో పర్యాటకాభివృద్ధి

ప్రశ్న నెం. 29(1498)

శ్రీ ఆర్. సూర్యప్రకాశ రావు (రాజమండ్రి సిటీ)– గౌరవనీయులైన సమాచార, పౌర సంబంధాలు, పర్యాటక శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) రాష్ట్రంలో పర్యాటక రంగాన్ని అభివృద్ధిపరచడానికి తీసుకుంటున్న చర్యలేమిటి;

ఆ) తూర్పు గోదావరి జిల్లాలో అసంపూర్ణంగా ఉన్న పర్యాటక ప్రాజెక్టులను పూర్తి చేయడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేమిటి;

ఇ) పర్యాటకులను ఆకర్షించడానికి ఉత్సవాలను నిర్వహించే ప్రతిపాదన ఏదైనా ఉందా?

**సమాచార, పౌర సంబంధాలు,పర్యాటక శాఖ మంత్రి(శ్రీమతి జె. గీతారెడ్డి):**

అ) రాష్ట్రంలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయడం కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వివిధ చర్యలను తీసుకుంటున్నది. అవి ఈ విధంగా వున్నాయి.

- పర్యాటక కేంద్రాల వద్ద వసతి, కనెక్టవిటి, ప్రాథమిక సదుపాయాలు, ల్యాండ్ స్కేపిఇంగ్, రిక్రియేషన్ వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధి స్థాయిని పెంచడం .
- వార్తా పత్రికలు, మీడియా, ప్రచారం, రోడ్డు షోలు, జాతీయ, అంతర్జాతీయ వేడుకలు వంటి వాటి ద్వారా అవగాహనను కల్పించడం .
- మౌలిక సదుపాయాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర ఆర్థిక సహాయం (సిఎఫ్ఎ) క్రింద కేంద్ర ప్రభుత్వం నిధులను కేటాయించింది.
- గ్రామీణ పర్యాటక ప్రాజెక్టుల కోసం సిఎఫ్ఎ ను కూడా లభ్యంగా వుంచడమయింది.
- చిన్న ప్రాజెక్టుల కోసం అవసరమైన మొత్తాలను రాష్ట్ర ప్రభుత్వం తన సొంత బడ్జెటు నుండి కేటాయిస్తుంది.

- 12వ ఆర్థిక సంఘం గ్రాంట్ల క్రింద పురావస్తు స్థలాలను పర్యాటక ఆకర్షణల ప్రాంతాలుగా అభివృద్ధి చేయడం కోసం నిధులను సమకూర్చడమయింది. అందులో 85 ప్రాజెక్టుల కోసం రూ.40.00 కోట్లను లభ్యంగా వుంచడమయింది.

ఆ) తూర్పు గోదావరి జిల్లాలో అమలు/ప్రతిపాదన క్రింద దిగువ పేర్కొన్న మూడు ప్రాజెక్టులు ఉన్నాయి.

- గోకవరం మండలం, ఫజుల్లాబాద్‌లోని సుబ్రమణ్యేశ్వర స్వామి దేవాలయానికి రూ.20.00 లక్షలతో పర్యాటక సౌకర్యాలను సమకూర్చడం (పని జరుగుతున్నది. మూడు నెలల్లో పూర్తవుతుంది.)
- రాజమండ్రిలో హోటలు, మల్టీప్లెక్స్ పిపిపి ప్రాజెక్టులు, భూమి సమస్యలు, మునిసిపలు అనుమతుల మూలంగా ఈ ప్రాజెక్టును బిడ్డరుకు అప్పగించడానికి వీలు కలుగలేదు. ఈ సమస్యలను తీర్చడానికి శాఖ ప్రయత్నిస్తున్నది.
- పర్యాటక ఆరక్షణగా హావలాక్ బ్రిడ్జ్‌ను అభివృద్ధి చేయడం. ఈ ఒప్పందాన్ని ఖరారు చేసేందుకు రైల్వే, సాగునీటి మంత్రిత్వ శాఖలతో చర్చలు జరుగుతున్నాయి.

ఇ) జిల్లాలలో ఉత్సవాలను నిర్వహించడం కోసం ఆర్థిక సహాయం నిమిత్తం కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలను సమర్పించింది. తదుపరి మంజూరు కోసం ఎదురుచూస్తున్నది.

MR.SPEAKER: Single person supplementary by Sri R.Surya Prakash Rao Garu.

శ్రీ ఆర్ సూర్యప్రకాశ రావుః అధ్యక్షా, ఆంధ్ర ప్రదేశ్‌లో ఎన్నో చారిత్రక ప్రదేశాలు, కట్టడాలు ఉన్నాయి. ప్రపంచ వ్యాప్తి చెందిన ప్రసిద్ధ దేవాలయాలు, మసీదులు, చర్చిలు ఎన్నో ఉన్నాయి. గౌరవ మంత్రి గారు వారి సమాధానంలో నిర్వహణ గురించి చెబుతూ టూరిజం శాఖకు సంబంధించి కొన్ని మినహాయింపులు లేక చాలా ప్రాజెక్టులు వర్క్ మధ్యలోనే ఆగిపోయాయి. అటువంటి ప్రాజెక్టులకు స్టాంపు డ్యూటీ మినహాయింపు గాని, అమ్మకం పన్ను మినహాయింపు గాని, విద్యుచ్ఛక్తి చార్జీల టారిఫ్ తగ్గించే విషయంలో గాని, రిజిస్ట్రేషన్ సులభతరం చేసే ఆలోచన చేస్తే పారిశ్రామికంగా చాలా ప్రాజెక్టులు వచ్చే అవకాశాలు ఉన్నాయా అని గౌరవ మంత్రిగారిని అడుగుతున్నాను.

అదే విధంగా రాబోయే రెండు సంవత్సరాలలో పర్యాటక రంగానికి వచ్చే ఆదాయం ఎంతో తెలియపర్చాలని కోరుతున్నాను.

అదే విధంగా తూర్పు గోదావరి జిల్లా సుందర ప్రదేశానికి ఆలవాలమైనది. రాజమండ్రిలోని పాపికొండలు చూసేందుకు దేశవ్యాప్తంగా వేలాది సంఖ్యలో జనం రావడం జరుగుతోంది. రాజమండ్రి నుంచి పాపికొండల వరకు రోప్‌వే ప్రతిపాదన చేసే ఆలోచన ఉన్నదా అని అడుగుతున్నాను.

అదే విధంగా శత వసంతాలు పూర్తి చేసుకున్న హావలాక్ బ్రిడ్జ్ ఈరోజుకు కూడా చాలా పటిష్ఠంగా ఉంది. హావలాక్ బ్రిడ్జికి సంబంధించి గౌరవ మంత్రిగారి సమాధానంలో పరిశీలన చేశారని చెబుతున్నారు. నేను గత అసెంబ్లీ సమావేశాలలో కూడా ఈ విషయమై అడగడం జరిగింది. మళ్లీ ఇప్పుడు కూడా అడిగేదేమిటంటే ఎప్పటిలోగా ప్రతిపాదనలు కేంద్రానికి పంపిస్తారు?

అలాగే పిచ్చుకలంక గురించి చెప్పాలంటే 1984 సంవత్సరంలో చాలా మంది నిర్మాతలు, స్టూడియో ఓనర్లందరు అక్కడ స్టూడియోలు కట్టడానికి సిద్దంగా ఉన్నామని తెలియపర్చడం జరిగింది. 1984 సంవత్సరంలో అప్పటి ముఖ్యమంత్రి ఎన్.టి.రామారావు గారు శంకుస్థాపన చేసినట్లుగా పెద్ద శిలాఫలకాలున్నాయి కాని ఈ రోజుకు కూడా దాన్ని టేకప్ చేయలేదు. చలనచిత్రపరంగా అక్కడ బాగా అభివృద్ధి చెందిన ప్రాంతాన్ని అడుగుతున్నటువంటి సినీ నిర్మాతలకు కేటాయించినట్లైతే బాగుంటుంది కనుక వారికి కేటాయించమని కోరుతున్నాను.

అపర భగీరథుడైన ఆర్థర్ కాటన్ గారి గృహాన్ని గురించి గతంలో కూడా నేను టూరిజం శాఖ వారికి రిప్రజెంట్ చేయడం జరిగింది. ఆ ప్రాజెక్టు ఎంత వరకు వచ్చిందనేది తెలియపర్చమని తమరి ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

మన సంస్కృతి, వారసత్వానికి సంబంధించిన ఉత్సవాలను జరుపవలసిన బాధ్యత రాష్ట్ర వ్యాప్తంగా ఉంది. కళింగ, చాణుక్య, కాకతీయ వంటి వివిధ రకాలైన ఉత్సవాలను ఆంధ్ర ప్రదేశ్ నుంచి హైదరాబాద్ వరకు ఉత్సవాల నిర్వహణకు కేంద్ర ప్రభుత్వం సహకారం ఇస్తే ఉత్సవాలు నిర్వహిస్తామని చెప్పడం జరుగుతోంది. అలా కాకుండా ఉత్సవాలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం కూడా నిధులు ఇచ్చే విధంగా ఏర్పాటు చేయమని తమరి ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీమతి జె. గీతారెడ్డిః అధ్యక్షా, గౌరవ సభ్యులు ఎలాంటి ఇన్‌సెంటివ్స్, ఎగ్జెంప్షన్స్ ఇస్తున్నారని అడిగారు. ఇవన్నీ కూడా మేం బడ్జెట్ డిమాండ్‌లో పెట్టాం. రిజిష్టర్ అయిన ప్రాజెక్టులకు బడ్జెట్ శాంక్షన్ కొరకు మేం అవైట్ చేస్తున్నాము.

అలాగే హావలాక్ బ్రిడ్జ్‌కు సంబంధించి ఇది పూర్తిగా టూరిజం శాఖ క్రిందకు రాదు. It is a Railway property. సభ్యులు సూర్య ప్రకాశ రావు గారి సమక్షంలో ఒక నెల క్రితమే సంబంధిత ఎం.పి ఉండవల్లి అరుణ్ కుమార్ గారు దీనికి సంబంధించిన అధికారులను పిలిపించి చాలా పెద్ద యెత్తున మేం చర్చలు జరిపి ఫీజిబిలిటీ ప్లాన్ కూడా తయారు చేశాము. కాబట్టి హావలాక్ బ్రిడ్జ్ గురించి మేం ఎంత సీరియస్‌గా ఉన్నామనేది వారికి బాగా తెలుసు. కాబట్టి ఎం.పి గారిని కూడా ఫాలో అప్ చేయమని కోరాలని సూర్య ప్రకాశ రావు గారిని కోరుతున్నాను. హావలాక్ బ్రిడ్జ్ ఇంకా మా చేతికి రాలేదు వచ్చిన తర్వాత మేం చేయాల్సింది చాలా పట్టుదలతో చేస్తామని తెలియజేస్తున్నాను.

పిచ్చుకలంక గురిచి కూడా సూర్య ప్రకాశరావు గారు అడిగారు. పిచ్చుకలంక చాలా ఫ్లడ్ గ్రోన్ ఏరియా. నిజంగానే తెలుగుదేశం పార్టీ హయాంలో ముందు దానికి బిడ్స్‌ను పిలిచారు, శంకుస్థాపన కూడా చేయడం జరిగింది కాని ఫైనాన్షియల్ క్లోజర్ రాకపోవడం మూలంగా అది పూర్తి కాకుండా అలాగే ఉండిపోయింది. కాని అక్కడ దానికి ఉన్న సమస్య ఏమిటంటే దానికి యాభై ఎకరాల భూమి ఉంది. ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ ఏం చెబుతుందంటే మీరు ఇరవై ఫీట్ల ఫ్లడ్ ఎంబ్యాక్టుమెంటు కడితే గాని దానికి భద్రత ఉండదు కాబట్టి ఇది చాలా హై ఇన్‌వెస్ట్‌మెంటు. ఒక వేళ ఎమ్మెల్యే గారు ఎం.పి గారు ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్‌ను ఒప్పించి ఇరవై ఫీట్ల ఎంబ్యాక్టుమెంటు కట్టిస్తే తప్పకుండా దాన్ని మంచి టూరిజం స్పాట్‌గా తీర్చిదిద్దుతామని వారికి తెలియజేస్తున్నాను.

ఆర్థర్ కాటన్ గారి గురించి మన రాష్ట్రంలో తెలియనివారు ఉండరు. బొమ్మూరులో ఉన్న వారి గృహాన్ని ఆర్కియాలజీ డిపార్ట్‌మెంట్ ద్వారా restoration and conservation works ఇప్పటికే రూ.45 లక్షలతో చేపట్టడం జరిగింది. కాంపౌండ్ వాల్‌కు ఇంకొక పదకొండు లక్షలు శాంక్షన్ చేశాము. ఆ పనులు త్వరలోనే పూర్తి అవుతాయని వారికి నేను తెలియపరుస్తున్నాను.

అలాగే రాజమండ్రి నుంచి పాపికొండల వరకు రోప్‌వే ప్రతిపాదన గురించి అడిగారు. రాజమండ్రి నుంచి పాపికొండలు వరకు దాదాపు తొంబై కిలో మీటర్ల దూరం ఉంది. Major portion of this pathway నేమో ఆర్.ఎస్, శాంచురీస్ మీదినుంచి పోతుంది. మాకు పర్మిషన్లు అంత సులభంగా రావు. తొంబై కిలో మీటర్ల రోప్‌వే అనేది ప్రపంచంలోనే ఎక్కడ కూడా

లేకపోవచ్చును. ఒకవేళ ఎత్తైన కొండ ప్రాంతం గనుక ఉండే వేయడానికి అవకాశం ఉంటుంది. మేం శ్రీశైలంలో వేశాము. తిరుపతిలో వెయ్యడానికి మాకు పర్మిషన్ దొరకలేదు. అలాంటి ఎత్తైన ప్రాంతాలు ఉంటే ఏదైనా చేయగల్గుతాం కాని పాపికొండలు దగ్గర అయితే కష్టం . మేం ఫీజీబిలిటీ స్టడీని తెప్పించుకుంటాం కాని, చేస్తామనే నమ్మకం మాత్రం నాకు లేదు.

ఉత్సవాల గురించి చెప్పాలంటే రాష్ట్ర ప్రభుత్వం తరపు నుంచి చాలాసార్లు మేం ఉత్సవాలు జరుతూనే వచ్చాం. మా ఆలోచన ఏమిటంటే మనకు సెంట్రల్ ఫండింగ్ కూడా వున్నది కాబట్టి పాజిటిగా వెళుతూ సెంట్రల్ గవర్నమెంట్ ఫండ్స్‌ను కూడా మనం తెప్పిద్దాం. ఇంకా కూడా చాలా ఉత్సవాలు మనం జరుపుకోవచ్చుననే ఒక మంచి ఆలోచనవతో మేం చేస్తున్నాం. ఆల్‌రెడి మేం చాలా ఉత్సవాలు కూడా చేయడం జరుగుతోంది. నెల్లూరు జిల్లాలో ఫ్లేమింగ్ ఆఫ్ ఫెస్టివల్ ఉత్సవాలు ఉన్నాయి. కడప, విశాఖపట్టణం, వరంగల్, ఖమ్మం, నిజామాబాద్, గుంటూర్‌లో వివిధ రకాలైన సంబంధిత ఫైస్టివల్స్‌నన్నింటిని మేం జరుపుతున్నామని తెలియజేస్తున్నాను.

MR.SPEAKER: Question No.30(1480) Minister for Rural Development.

## ఎన్.ఆర్.ఇ.జి.పి. పనుల సామాజిక తనిఖీ

**ప్రశ్న నెం. 30 (1480)**

**సర్వశ్రీ /శ్రీమతి** ఎ. రాములు, ఎన్.అమరనాథరెడ్డి(పలమనేరు), ఎస్. వేణుగోపాలాచారి, జి. నగేష్ (బోత్), ఏ. వెంకట ప్రవీణ్ కుమార్ రెడ్డి(తంబళ్లపల్లి), కె.ఇ. కృష్ణమూర్తి(డోన్), పల్లె రఘునాథరెడ్డి(పుట్టపర్తి), కె. శ్రీధర్ (వర్ధన్నపేట), జె. వెంకట రమణ (కైకలూరు), పరిటాల సునితమ్మ(రాప్తాడు), హెచ్. హేమలత(సత్యవేడు), జి. కిషన్‌రెడ్డి(అంబర్‌పేట), గంటా శ్రీనివాసరావు(అనకాపల్లి), జె. రంగారెడ్డి (మిర్యాలగూడ)- గౌరవనీయులైన గ్రామీణాభివృద్ధి, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కార్యక్రమాల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

అ ) జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కార్యక్రమం పనులపై ఏయే ప్రాంతాలలో సోషల్ ఆడిటును నిర్వహించడమయింది ,

ఆ ) అవకతవకలు జరిగినట్లుగా గుర్తించిన కేసుల సంఖ్య ఎంత,

ఇ ) ప్రాంతాలతోపాటు ఇంతవరకు రాబట్టిన మొత్తాల వివరాలేమిటి ?

**గ్రామీణాభివృద్ధి, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కార్యక్రమాల శాఖ మంత్రి(శ్రీ వట్టి వసంత కుమార్) :**

అ) ప్రారంభం నుండి, ఎన్ఆర్ఇజిఎ పనమలను అమలుపరచిన అన్ని గ్రామాలకు వర్తింపచేస్తూ

వివిధ మండలాలలో 1464 సోషల్ ఆడిట్లను నిర్వహించడమయినది.

ఆ) రూ.56.37 కోట్ల మొత్తంతో ఇమిడియున్న 32997 అవకతవకలను సోషల్ ఆడిట్లో పేర్కొనడమయినది.

ఇ) 8540 ఆక్షేపణలను పరిష్కరిస్తూ ఇంతవరు రూ.6.34 కోట్ల మొత్తాన్ని వసూలు చేయడమయింది. ఆర్.ఆర్ చట్టం నిబంధనలను వినియోగిస్తూ జిల్లా కలెక్టర్ల ద్వారా మిగతా

మొత్తాలను వసూలు చేయడానికి చర్యను తీసుకోవడమవుతున్నది.

ఉ. 10.40

MR.SPEAKER: Any one person .from the names which are listed here. P. Ramulu garu.

(అంతరాయం)

శ్రీ మోత్కుపల్లి నర్సింహులు(తుంగతుర్తి): సార్, ఇది చాలా ఇంపార్టెంట్ ప్రశ్న.

MR.SPEAKER: See, we are in Governor's Address. We cannot do it now. You want to postpone the question, and get it in half-an-hour question later on. you get it.

శ్రీ మండవ వెంకటేశ్వర రావు: చాలా మంది సభ్యులు అడిగిన ప్రశ్న కాబట్టి పోస్ట్‌పోన్ చేయండి సార్.

MR.SPEAKER: Yes, I don't mind. Minister garu, they want to postpone the question and get it in half-an-hour discussion later on. Do you have any objection?.

SRI VATTI VASANTH KUMAR: Yes, I don't mind.

MR.SPEAKER: Yes, The question is postponed

శ్రీ రావుల చంద్రశేఖర్ రెడ్డి: అధ్యక్షా, ఇది చాలా మంది సభ్యులు అడిగిన ప్రశ్న, పద్నాల్గు మంది సభ్యులు, నాలుగు పార్టీలకు చెందిన శాసన సభ్యులు అడిగిన కాబట్టి, ప్రశ్న యొక్క ప్రాధాన్యతను తమరు గుర్తించాల్సిన అవసరం వుంది.

MR.SPEAKER: No, come in short discussion on whatever you want to discuss.

SRI VATTI VASANTH KUMAR: Sir, if you want me to answer now, I am prepared.

MR.SPEAKER: We will listen to the Members. Yes, we are going to Zero Hour. Gali Muddukrishnama Naidu garu.

## జీరో అవర్

శ్రీ గాలి ముద్దు కృష్ణమ నాయుడు: అధ్యక్షా, మీరు కూడా వార్తా పత్రికల్లో చూసే వుంటారు. తమరు వున్న నియోజకవర్గంలో కూడా మన రాష్ట్రంలోని చిత్తూరు జిల్లాలోని కలికిరి, మీ సొంత ఊరు (native place) టమాటా ఎక్స్‌పోర్ట్‌కి ప్రసిద్ధిగాంచింది. అక్కడ ఇంతకు ముందు రైల్వే స్టేషన్ వున్నప్పుడు ఎక్కువగా కూడా అక్కడి నుంచే ఎక్స్‌పోర్ట్ అయ్యేడిది. చిత్తూరు జిల్లాలోని మదనపల్లె మార్కెట్ అయితే టమాటాకు బాగా రికగ్‌నైజ్డ్ మార్కెట్ త్రో ఔట్ ది స్టేట్. అలాగే మీకంతా తెలుసు. కర్నూలు జిల్లాలోని డోన్, ప్యాపిలి, పత్తికొండ, తుగ్గలి, మద్దికెర, కోడుమూరు, ఎమ్మిగనూరు తదితర ప్రాంతాల్లో ఈ టమాటా పంటను పదహేడు వేల నుండి ఇరవై వేల ఎకరాల వరకు పండిస్తారు. అదే విధంగా మన చిత్తూరు జిల్లాలోని మదనపల్లె, తంబళ్లపల్లె, పీలేరు, వాయల్పాడు, పుంగనూరు, పలమనేరు తదితర ప్రాంతాల్లో పది వేల నుండి పదహేను వేల ఎకరాల్లో ఈ పంటను పండిస్తారు. అదే విధంగా కడప జిల్లాలోని రాయచోటి అదే విధంగా గాలివీడు తదితర ప్రాంతాల్లో టమాటా పంటను పండిస్తున్నారు. రాయలసీమ ప్రాంతంలోని నాలుగు జిల్లాల్లో కలిపి మాగ్జిమమ్ ముప్పై వేల నుంచి నలభై వేల ఎకరాల్లో ఈ టమాటా పంటను వేస్తున్నారు. అదే విధంగా యాభై వేల రైతు కుటుంబాలు ఈ పంటపై ఆధారపడుతున్నారు. ఎప్పుడు, ప్రతి సంవత్సరం డిసెంబర్ మాసంలో ఈ టమాటా రేటు తగ్గుముఖం పడుతూ జనవరి, ఫిబ్రవరి మాసాలు వచ్చేటప్పటికి ఒక జత టమాటా గంప ఐదు నుంచి పది రూపాయలు ధర పలుకుతుంది. అంటే వారికి కనీసం ఒక కిలో టమాటా ధర అక్కడ పది పైసల నుంచి యాభై పైసల వరకు కూడా గిట్టుబాటు కావడం లేదు. రైతులు పంటను తీసుకుని మార్కెట్ యార్డ్‌కు రావడం, అక్కడ ఆ పంటకు మార్కెట్లో గిట్టుబాటు ధర లభించక పోవడంతో పంటను అక్కడే రైతులు పడవేసి పోవడం జరుగుతుంది. వంద గంపల టమాటా పంటను కోయాలంటే ఆరు మంది కూలీలు కావల్సి వుంటుది. ఆరు మంది కూలీలకు ఆరు వందల రూపాయల ఖర్చు అవుతుంది. వాటిని మళ్లీ ట్రాన్స్‌పోర్ట్ చేయాలంటే గంపకు రెండు రూపాయల చొప్పున, వంద గంపలకు రెండు వందలు ఖర్చు అవుతుంది. మొత్తం వంద గంపల టమాటాకు కూలీలు, ట్రాన్స్‌పోర్ట్ కలిపి ఎనిమిది వందల రూపాయల ఖర్చు అవుతుంది.

మిస్టర్ స్పీకర్: గాలి ముద్దు కృష్ణమ నాయుడు గారు సజెషన్ ఇవ్వండి.

శ్రీ గాలి ముద్దు కృష్ణమ నాయుడు: రైతులు వంద గంపల టమాటాకు ఎనిమిది వందల రూపాయలు ఖర్చు పెడితే, చివరకు వాళ్లకు వచ్చేది ఎంత అంటే, కనీసం రెండు వందల రూపాయలు కూడా రావడం లేదు. కోసిన పంటకు ఆరు వందల రూపాయల మేర నష్టం వస్తుంది. ఇక పెట్టుబడి విషయానికి వస్తే ఎకరం టమాటా పంటకు పదిహేను నుంచి ఇరవై వేల రూపాయల ఖర్చు వస్తుంది. మీ నియోజకవర్గంలోని గుర్రంకొండ, కలగడ, కె.వి.పురం, పీలేరు, కలికిరి, వాయల్పాడు, మదనపల్లె తదితర ప్రాంతాల్లో ఎక్కువగా ఈ టమాటా పంట వుంది. ఈ ప్రాంతాల్లో టమాటా రైతులు ఎక్కువగా నష్టపోతున్నారు. గిట్టుబాటు ధర లేనందున పంటను రోడ్లపై పారవేస్తున్నారు. రైతుల గురించి పట్టించుకునే నాధుడే లేడు. ప్రభుత్వ దృష్టికి ప్రతిసారి మేము ఈ విషయం గురించి ప్రస్తావిస్తున్నప్పటికీ, ఈ యొక్క టమాటా జ్యూస్ స్కానింగ్ ఇండస్ట్రీని హార్సిలీహిల్స్‌లో పెడతామన్నారు, మదనపల్లెలో పెడతామన్నారు, ఆ ఇండ్రస్టీ ఇంతవరకు రాలేదు. కనీసం ఆ విషయం గురించి పట్టించుకున్న పాపాన పోలేదు. శ్రీ చంద్రబాబునాయుడు గారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు మార్కెట్ ఇంట్రవెన్షన్ అనే ఒకటి క్రియేట్ చేసి, అక్కడే పంటను కొని, టమాటా పంటను రైతు బజార్లల్లో, మునిసిపల్ మార్కెట్లల్లో కూడా అమ్ముతూ వచ్చారు. ఈరోజున టమాటా పంటను రైతు బజార్లల్లో, మునిసిపల్ మార్కెట్లల్లో కిలో టమాటా ఆరు రూపాయల చొప్పున అమ్ముతున్నారండి. అదే విధంగా ఇప్పుడు ప్రభుత్వం జోక్యం చేసుకుని, పంటను మార్కెటింగ్ డిపార్టుమెంటు వారు కొనుగోలు చేసి, రైతు బజార్లల్లో, మునిసిపల్ మార్కెట్లల్లో అమ్మినట్లైతే అటు రైతులకు లాభం చేకూరుతుంది ఇటు వినియోగదారులకు కూడా లాభం చేకూరుతుంది. కాబట్టి టమాటా పంటను పండించే రైతు కుటుంబాల దయనీయ పరిస్థితిని దృష్టిలో వుంచుకుని, వారి కుటుంబాలను ఆదుకునేందుకు, వారి యొక్క ఆత్మహత్యలు ఆపాలంటే, పంటవల్ల వారికి వచ్చే నష్టం నుంచి వారిని కాపాడాలంటే, శాశ్విత పరిష్కారం గురించి ఆలోచించాల్సిన అవసరం వుంది. దీనిపై ప్రభుత్వం తగిన సత్వర చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా వుంది. మరీ ముఖ్యంగా తమరి నియోజకవర్గంలో ఈ యొక్క టమాటా పంటను రైతులు ఎక్కువగా పండిస్తున్నారు కాబట్టి, ఈ విషయంలో తమరు జోక్యం చేసుకుని, సంబంధిత ప్రభుత్వాధికారులను పిలిపించి వారితో సమావేశాన్ని ఏర్పాటు చేసి, ఏ విధంగా టమాటా పంటను పండించే రైతుల కష్టాలను కడతేర్చగలమో, వారి ఇబ్బందులు ఏ విధంగా తీర్చగలమో, వాటికి గల మార్గాలను అన్వేషించి, ఈరోజున మార్కెటింగ్ డిపార్టుమెంటు ద్వారా ప్రభుత్వమే పంటను రైతుల వద్ద నుండి కొనుగోలు చేసి, టమాటా రేటు పడిపోకుండా, రైతులను ఆదుకోవడానికి ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టే విధంగా తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతూ, అదే విధంగా తమరి లెవెల్‌లో అధికారులతో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లైతే, రాయలసీమలోని నాలుగు జిల్లాలకు చెందిన శాసన సభ్యులందరూ కూడా ఆ సమావేశానికి హాజరు కావడం జరుగుతుంది, అదే విధంగా సంబంధిత మంత్రిగారిని, అధికారులను కూడా సమావేశానికి రమ్మనండి. ఈ విషయంలో రైతులకు శాశ్వితమైన పరిష్కారాన్ని కనుగొనండి. గతంలో చంద్రబాబునాయుడు గారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు మార్కెటింగ్ డిపార్టుమెంటు ద్వారా పంటను కొనుగోలు చేసే విధంగా చర్యలు

తీసుకున్నారు. అదే విధంగా రాజశేఖరరెడ్డి గారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు కూడా టమాటా పంటను మార్కెటింగ్ డిపార్టుమెంటు ద్వారా కొనుగోలు చేసి రైతు బజార్లల్లో విక్రయించే విధంగా చర్యలు చేపట్టారు. ఆ విషయాన్ని నేను కాదని చెప్పడం లేదు.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్: Yes, O.K. మినిస్టర్ గారు సమాధానం చెబుతారు.

శ్రీ ఆనం రామనారాయణరెడ్డి: అధ్యక్షా, గౌరవ సభ్యులు, ముద్దు కృష్ణమ నాయుడు గారు చెప్పినటువంటి విషయాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. సంబంధిత మంత్రిగారికి విషయాన్ని తెలియజేసి, సమాధానాన్ని పంపిస్తాం.

మిస్టర్ స్పీకర్: శివరామరాజు గారు,

(అంతరాయం)

శ్రీ గాలి ముద్దు కృష్ణమ నాయుడు: సార్, డైరెక్షన్ ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్: ముద్దు కృష్ణమ నాయుడు గారు మీరు చాలా సీనియర్ మెంబర్. జీరో అవర్‌లో డైరెక్షన్ ఇవ్వమంటున్నారు. See, I am also interested in the subject. We will take care. Please sit down. శివరామరాజు గారు మీరు మాట్లాడండి.

(సభలో నవ్వులు)

శ్రీ వి.వి.శివరామరాజు (కలవపూడి శివ) (ఉండి): అధ్యక్షా, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో సుమారు పది లక్షలకు గాను రెండు లక్షల డెభై వేల ఎకరాలకు పంటను వేసుకునేందుకు అనుమతించడం జరిగింది. అనుమతించిన మేరకు, పొలానికి.............

శ్రీ నారా చంద్రబాబు నాయుడు(కుప్పం): ఇంపార్టెంట్ ఇష్యూ అధ్యక్షా, మీరు, మీ నియోజకవర్గం, మీరు స్పీకర్‌గారు కాబట్టి, I will take care అన్నారు. అదే మెంబర్ అయితే, మా గతి ఏమిటి?

(సభలో నవ్వులు)

మిస్టర్ స్పీకర్: అటువంటిది ఏమి లేదు. అందరం సమానమే. I will take care of all the subjects.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు: ముఖ్యమైన ఇష్యూ కాబట్టి, సభలో ముఖ్యమంత్రిగారు కూడా వున్నారు, సంబంధిత మంత్రిగారు కూడా సభలో వుండి వుంటే బాగుండేది. ఎందుకంటే చాలా ముఖ్య మైన అంశం ఇది.

మిస్టర్ స్పీకర్: మంత్రిగారు శాసన మండలి డ్యూటీలో వున్నారండి.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు: ఎందుకంటే అంశంపై డేస్‌లోనే యాక్షన్ తీసుకోవాలి తప్ప వారాలు, నెలలు కాదు. దయచేసి అంశాన్ని తీవ్రంగా పరిగణించి త్వరగా చర్యలు తీసుకోవాలని నేను కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్: రైట్, మినిష్టర్ గారు,

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి(పురపాలకశాఖామంత్రి): సార్, ముఖ్యంగా తమరు, చంద్రబాబు నాయుడు గారు, మరియు ముద్దు కృష్ణమ నాయుడు గారిది అందరిది చిత్తూరు జిల్లానే కాబట్టి ప్రభుత్వం తప్పకుండా విషయంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని సత్వర చర్యలు చేపడుతుంది.

మిస్టర్ స్పీకర్: చిరంజీవి గారిది కూడా మా జిల్లానే. మినిస్టర్ గారు,మీరు మరచిపోయారు. శివరామరాజు గారు మాట్లాడండి.

(సభలో నవ్వులు)

శ్రీ వి.వి.శివరామరాజు (కలవపూడి శివ): అధ్యక్షా, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో సుమారు పది లక్షల ఎకరాల వ్యవసాయానికి గానూ, రెండు లక్షల డెభై వేల ఎకరాల్లో పంటను వేసుకునేందుకు ప్రభుత్వం అనుమతించడం జరిగింది. కానీ, పంటకు నీరు అందక పంటలు ఎండిపోయే పరిస్థితి వుంది. వేసిన పంటలకు నీరు అందించే విధంగా ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని నేను కోరుతున్నాను. గత నలభై సంవత్సరాలుగా ఎన్నడు లేనటువంటి పరిస్థితి ఆ జిల్లాల్లో ఇప్పుడు ఉత్పన్నమై, రెండు లక్షల డెభై వేల ఎకరాలకే నీరు అందక, రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారు. దీనికి తోడు రైతులకు ఎరువులు దొరకక, రైతులు ఎండకు ఎరువుల కోసం నిలబడడం, అట్లాగే ఎరువులు దొరకక వాటిని బ్లాక్‌లో కొనే పరిస్థితి వుంది. ప్రభుత్వం వెంటనే ఈ పరిస్థితిని నివారించాలని, అదనంగా పంటకు నీరు వచ్చేవిధంగా

ఒరిస్సా రాష్ట్ర ప్రభుత్వంతో చర్చలు జరిపి, సీలేరు, బుడమేరు, అట్లాగే మాచిగండు ప్రాజెక్టుల నుంచి నీరు విడుదల చేయించి రైతులను ఆదుకోవల్సిందిగా తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్: మినిస్టర్ గారు,

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి: అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పినటువంటి విషయాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. సంబంధిత మంత్రిగారికి విషయాన్ని తెలియజేసి, సమాచారాన్ని అందిస్తాం.

మిస్టర్ స్పీకర్: మహీధర్ రెడ్డి గారు,

శ్రీ మానుగుంట మహీధర్ రెడ్డి: అధ్యక్షా, ఇటీవల ఈ యొక్క రాష్ట్ర హైకోర్టులో వివిధ ప్రభుత్వ విధానాల మీద, అత్యుత్తమ స్థానంలో వున్న గవర్నర్ గారి మీద, అలాగే పోలీస్ శాఖ మీద చేసిన వ్యాఖ్యలు, ఈరోజున అందరం కూడా నిశితంగా దీని గురించి ఆలోచన చేయవలసిన అవసరం, ఆవశ్య కత ఎంతైనా వుంది.

మిస్టర్ స్పీకర్: కోర్టు గురించి మనం మాట్లాడకూడదండి.

శ్రీ మానుగుంట మహీధర్ రెడ్డి: నేను కోర్టు గురించి మాట్లాడడం లేదు అధ్యక్షా. కేవలం వ్యాఖ్యల గురించి మాత్రమే మాట్లాడుతున్నాను. వ్యాఖ్యలు మాత్రమే, తీర్పు గురించి కాదు. తీర్పు గురించి అయితే, తీర్పు మీద వారేదైనా స్పందించేందుకు ఆస్కారం వుంటుంది. కనీసం తీర్పుపై అప్పీలు చేసుకోవ డానికో, లేకపోతే జరిగిన వాస్తవాలు తెలియపరచుకోవడానికో వుంటుందిగానీ, ఇక్కడ అలాంటి పరిస్థి తులు లేవు.

MR.SPEAKER: I don’t think, it is a good practice.

శ్రీ మానుగుంట మహీధర్ రెడ్డి: ఇక్కడ నేను ఎవరిపైన కూడా వేరే రకంగా మాట్లాడడం లేదు అధ్యక్షా. జరిగిన వ్యాఖ్యల గురించి మాత్రమే మాట్లాడుతున్నాను. ఎక్కడ కూడా దీనిని మనం డిఫైండ్ చేసుకోవడానికి కూడా, ఎవరికి కూడా అలాంటి అవకాశం లేకుండా స్పాంటేనియస్‌గా ఈ వ్యాఖ్యలు వస్తున్నాయి. ఈ వ్యాఖ్యలు చూస్తే, ఈ రోజు హైకోర్టులో కూడా అనేక రకమైన వేల కేసులు పెండింగ్‌లో వున్నాయి. అంతమాత్రాన, హైకోర్టులో పెండింగ్‌లో వున్నాయి కాబట్టి, హైకోర్టును, అంటే క్రింది కోర్టును మొత్తాన్ని అడుగుతున్నా, ప్రధానమైన ఈ హైకోర్టులో..............

MR.SPEAKER: No, Please try to speak properly..

శ్రీ మానుగుంట మహీధర్ రెడ్డి: అధ్యక్షా, నేను చెప్పేది కూడా అదే. ఏ కేసులు పెండింగ్‌లో వున్నాయని చెప్పి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిని గురించో, మరెవరి గురించో నేను మాట్లాడడం లేదు. అలాగే మిగిలిన వివిధ ప్రభుత్వ శాఖల్లో కూడా వీటిని ఇంప్లిమెంట్ చేయాల్సిన బాధ్యత వున్నది. ఈ ప్రభుత్వంలో గవర్నర్ గానివ్వండి, ముఖ్యమంత్రులు కానివ్వండి, మంత్రులు కానివ్వండి, అలాగే పోలీస్ శాఖ కానివ్వండి, వీళ్లందరు కూడా ఏదైతే న్యాయస్థానాల్లో వస్తున్న తీర్పులకు, విషయాలకు అనుగుణంగా వాటిని స్థానికంగా ఇంప్లిమెంట్ చేయాల్సిన బాధ్యత, ఆవశ్యకత వుంటుంది.

MR.SPEAKER: One minute. I think, you are reacting on what has come in the news-papers. You should avoid it. We don't know what has happened in the Court. You should avoid please., మీరు పేపర్లల్లో వచ్చినవాటి గురించి రియాక్ట్ అవుతున్నారు. I don't think it is proper, .

(అంతరాయం)

శ్రీ పూసపాటి అశోక్ గజపతి రాజు: సార్, పాయింట్ ఆఫ్ ఆర్డర్.

మిస్టర్ స్పీకర్: నో జీరో అవర్‌లో పాయింట్ ఆఫ్ ఆర్డర్ ఏమిటండి, ప్లీజ్ కూర్చొండి. మహీధర్ రెడ్డి గారు మాట్లాడండి.

శ్రీ మానుగుంట మహీధర్ రెడ్డి: నేను ఎక్కడ కూడా కోర్టులను కించపరిచే విధంగా మాట్లాడడం లేదు. మీరు అర్థం చేసుకొండి. నేను కోర్టుల మీద గాని, ఎక్కడ కూడా కోర్టు తీర్పుల మీద ఎలాంటి వ్యాఖ్యలు గానీ, కామెంట్స్ గానీ చేయడం లేదు. కాకపోతే వ్యవస్థలో వున్న విషయాలను పూర్తిగా అందరూ అవగాహన చేసుకోవాల్సిన అవసరం వుందని మాత్రం తెలియపరుస్తున్నాను.

(అంతరాయం)

శ్రీ పూసపాటి అశోక్ గజపతి రాజు: సార్, పాయింట్ ఆఫ్ ఆర్డర్.

MR.SPEAKER: I will give to you. Let him complete. I can't intervene and give it to you. Let him conclude.

శ్రీ మానుగుంట మహీధర్ రెడ్డి: అధ్యక్షా, ఈరోజున అనేక కేసులు పోలీస్ స్టేషన్స్‌లో కూడా పెండింగ్‌లో వుంటున్నాయి. వెనువెంటనే ఈ కేసులు పరిష్కారం కావాలంటే, ఏదో ఐదు రోజుల్లోనో, పది

రోజుల్లోనో పరిష్కారం కాని కేసులు చాలా వున్నాయి. ఈరోజున. కొన్ని నెలలు, సంవత్సరాల తరబడి ఈ కేసులు జరుగుతున్నాయి. కొన్ని కేసులు మాత్రం వారం, పది రోజుల్లోనే పరిష్కారం జరుగుతున్నాయి.

ఉ.10.50

పోలీస్ స్టేషన్‌లలో కొన్ని నెలలు, సంవత్సరాల తరుబడి ఈ యొక్క కేసులు జరుగుతాయి. కొన్ని వారం, పది రోజులలో కేసులు పరిష్కారం జరుగుతోంది. అదే రకంగా కోర్టులలో వేలాది కేసులు గత 10,15 సంవత్సరాల నుంచి పెండింగ్‌లో వున్నాయి. అంతే కాని పనితనాన్ని మనం బేరేజ్ వేసేదానికి మనకు ఎవ్వరికి అధికారం లేదని నా యొక్క ఉద్దేశ్యం .ఇది ఏదన్నా ఒక అపీల్ లాంటిది ఒక తీర్మానం అయితే ఒక జడ్జిమెంటు అయితే ప్రభుత్వానికి కాని గవర్నరుకు కాని పోలీసు యంత్రాంగానికి చెప్పుకోడానికి ఆస్కారం వుంటుంది. ఈ రకంగా మెరాలిటీస్ దెబ్బతింటున్నాయి. అత్యున్నత స్థానం మీద నమ్మకాలు పోతున్నాయి. న్యూస్ పేపర్లో కాని ఎక్కడ నేను కోడ్ చేయడం లేదు. కాకపోతే ప్రభుత్వంలో ఈ రోజు గవర్నర్‌గారియొక్క పరిపాలన మీద కూడా ప్రజలో అవగాహన వస్తుంది. అందరి మీద కూడా ఈ రోజు ఒక అత్యుత్తమ స్థానంలో వున్న గవర్నర్‌గారి మీద కూడా కామెంట్సు అన్ని పాస్ అయిపోతున్నాయి. ఏ రకంగా చెప్పుకోవాలి ప్రజలకు, ఏ రకంగా ఈ వ్యవస్థ మీద నమ్మకాలు కుదిర్చాలి.

శ్రీ ఆనం రామ నారాయణ రెడ్డి: అధ్యక్షా, గౌరవ సభ్యులు ప్రస్థావన చేసిన విషయం లా మంత్రిగారి దృష్టికి తీసుకొని వెళ్లడం జరుగుతుంది.

SRI P.ASHOK GAJAPATHI RAJU:-Sir, I am on a Point of Order. My Point of Order is what the Legislature has got supposed to discuss. It is very clearly defined in the Constitution of India. Art 211 of the Constitution says –

"No discussion shall take place in the Legislature of a State with respect to the conduct of any Judge of the Supreme Court or of a High Court in the discharge of his duties."

Hon'ble Member is commenting on the observation of a Judge. This is not the forum. We are in the democracy and have a clear division of powers. The observation of the Member, by implication and observation, will definitely reflects on the conduct of the Judge.

You should not allow it. You should expunge it from the records of the House.

(Interruptions)

శ్రీ మల్లాది విష్ణు(విజయవాడ సెంట్రల్): అధ్యక్షా, ఈ మధ్య కాలంలో పేపర్లో కొన్ని వార్తలు చూడడం జరిగింది. మనతోబాటు వున్న మిత్రుడు తోటి శాసన సభ్యుడు శ్రీ నాగం జనార్ధనరెడ్డిగారి మీద ఉస్మానియా యూనివర్శిటిలో ఒక దాడి జరిగింది. తరువాత రోజు సాయంత్రమే స్టూడెంట్సు వచ్చి హాస్టలో వున్నటువంటి మేము కాదండి బయట వ్యక్తులు అని చెప్పారు. దీనిని ఎవరు కంట్రోల్ చేయగల్గుతారు? పోలీస్ డిపార్టుమెంటు చేయగల్గుతారు. ఈ నెల 20వ తారీఖు చలో అసెంబ్లీ అని చెప్పి పిలుపు ఇచ్చారు. ఆ పిలుపును ఎవరు రక్షించగల్గుతారు. లా అండ్ ఆర్డర్ పోలీస్ డిపార్టుమెంటు రక్షించగల్గుతుంది. కొంతమంది కావాలని చెప్పి పోలీస్ డిపార్టుమెంటుని, ప్రభుత్వం అధినేతను, గవర్నర్‌గారిని ఉద్దేశించి మోరల్‌గా వీక్ చేసేటటువంటి వ్యాఖ్యల్ని ఈ మధ్య కాలంలో కొన్ని పేపర్లో చూడడం జరిగింది. దీని మూలంగా మన యంత్రాంగం కాని లా అండ్ ఆర్డర్ కాని రాష్ట్రంలో ఏ దారికి తీస్తాయి. ఇలాంటివి సమర్ధించాల్సిన అవసరం వున్నదా? ఇలాంటి విషయాల్లో కూడా పెద్దలు అశోకగజపతిరాజు పాయింట్ ఆఫ్ ఆర్డర్ చెప్పవచ్చు. కాని లెజిస్లేచర్, జ్యుడిషియరీ ఘర్షణ వైఖరీ అనేది దారి తీయకూడదు. ఆ పరిస్థితి మనందరం కూడా ఆలోచించాల్సిన అవసరం వుందని నేను భావిస్తున్నాను.

శ్రీ ఆనం రామ నారాయణ రెడ్డి: అధ్యక్షా, శాసన సభ్యులు విష్ణుగారు చెప్పిన విషయాన్ని ప్రభుత్వం గమనంలోకి తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ సిహెచ్. వెంకట్రామయ్య(గాజువాక): అధ్యక్షా, గంగవరం పోర్టు నిర్మాణంలో మత్స్యకారుల జీవనభృతి గురించి గతంలో ప్రభుత్వం పోర్టు యాజమాన్యం, మత్స్యకారుల సంఘాలు ఒప్పందం ప్రకారంగా మొత్తం 3262 మందిని మత్స్యకారులుగా లిస్టు ఇవ్వడం జరిగింది. ప్రభుత్వం 3002 మందిని మత్స్యకారులుగా గుర్తించడం జరిగింది. మత్స్యకారుల జీవనోపాది క్రింది 2516 మందికి జీవనోపాది చెల్లించడం జరిగింది. మిగతా 446 మందికి ఆ రోజు కేసులు, ఉద్యమాలు ఉండడం వల్ల మత్స్యకారులకు జీవనోపాది చెల్లించలేదు. అదే కాకుండా నిరసనలు తెలుపుతున్నటువంటి మత్స్యకారుల మీద అక్రమ కేసులు బనాయించారు. ఆ రోజు అగ్రిమెంటు ప్రకారం ఆరు నెలలు పోర్టు పనులు సక్రమంగా జరిగినట్లయితే మత్స్యకారుల మీద వున్న కేసులు ఎత్తి వేస్తామని చెప్పి అగ్రిమెంటులో గవర్నమెంటు మరియు పోర్టు యాజమాన్యం సంతకాలు చేయడం జరిగింది. ఆ పోర్టు రన్నింగ్‌లోకి వచ్చి సంవత్సరం అవుతున్నప్పటికి ఇంతవరకు మత్స్యకారుల మీద ఉన్న కేసులు ఉపసంవహరించలేదు. అదే రకంగా హైకోర్టు వారు కూడా దీని మీద ఒక డైరక్షన్ ఇచ్చింది. గవర్నమెంటు కూడా అగ్రిమెంటులో భాగస్వామ్యం కాబట్టి తక్షణమే ఈ కేసులు ఎత్తివేయాలి. గత నెల 29వ తేదీన మన గౌరవ ముఖ్యమంత్రిగారు జిల్లా సమీక్షా సమావేశంలో వారికి కోర్టు డైరక్షన్ అంద చేయడం జరిగింది. తక్షణమే వారి మీ ద కేసులు ఎత్తి వేయాలని చెప్పి కోరుతున్నాను. అదే కాకుండా సాంప్రదాయ మత్స్యకారుల మహిళలకు 249 మందిని

గుర్తించగా 161 మందికి మాత్రమే మత్స్యకారుల జీవనోపాది చెల్లించడానికి ఆదేశాలు ఇవ్వడం జరిగింది. మిగతా88 మందికి చెల్లించేవరకు మేము తీసుకోము, మళ్లీ గ్రామంలో గొడవులు అవుతాయని చెప్పి ఆ డబ్బును కూడా విత్‌డ్రా చేయలేదు. కావున 88 మందికి న్యాయం చేసి వారికి జీవనోపాది ఇప్పించవలసిందిగా కోరుతున్నాను. అదే కాకుండా జట్టి నిర్మాణం చేస్తామని అగ్రిమెంటులో సంతకాలు చేయడం జరిగింది. ఈ రోజువరకు జట్టి నిర్మాణం జరగలేదు. మత్సకారుల బోట్లు, ఎండకు ఎండి, వానకు తడిసి పాడైపోతున్నాయి. వారు జీవనోపాది కోలుపోతారు లా అండ్ ఆర్డర్ ప్రాబ్లమ్ తెచ్చే పరిస్థితి ఏర్పడుతుంది కనుక తక్షణమే జట్టి నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని చెప్పి తమరి ద్వారా తెలియచేస్తున్నాను.

శ్రీ ఎం . వి.రమణారావు(న్యాయశాఖమంత్రి): అధ్యక్షా, గౌరవ సభ్యులు తెలియచేసిన అంశాన్ని నోటు చేసుకున్నాను త్వరలోనే దానికి సంబంధించి చర్య తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ గుండ మల్లేష్(బెల్లంపల్లి): అధ్యక్షా, మన దేశం ఒక రాజ్యాంగబద్ధంగా పనిచేస్తుంది. మన రాష్ట్రం ఒక ప్రజాస్వామిక దీనిలో వున్నాము. కాని అనంతపురం జిల్లాలో అల్ట్రాటెక్ సిమెంటు ఫ్యాక్టరీకి సంబంధించిన దాంట్లో జె.సి. దివాకరరెడ్డి సోదరులు సాగిస్తునటువంటి..............................

(Interruptions)

MR. SPEAKER: Please don’t take names.

శ్రీ గుండ మల్లేష్: అధ్యక్షా, పేరును నేను ఉపసంహరించుకుంటున్నాను.

శ్రీ ఆనం రామ నారాయణరెడ్డి: అధ్యక్షా, గౌరవ సభ్యులు దానిని ఉపసంహరించుకోవలసిన అవసరం వుంది. ఆ విధంగా కామెంటు చేసిన వారు తప్పనిసరిగా జవాబు చెప్పాలి. గౌరవ ప్రదంగా వుంటుంది వారు చేసిన వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలి.

MR. SPEAKER:- He has already withdrawn his words.

శ్రీ గుండ మల్లేష్: అధ్యక్షా, నా భావన వీళ్లు అర్థం చేసుకోవాలి. అల్ట్రాటెక్ సిమెంటు ఫ్యాక్టరీలో తాడిపత్రిలో మన కార్మిక చట్టం ఉల్లంఘించ బడుతున్నది. మేము కార్మిక సంఘాల్ని పెట్టుకున్న మహాపాపానికి 185 మంది కార్మికులు తొలగించబడ్డారు. లేబర్ డిపార్టుమెంటు అనే డిపార్టుమెంటు లేదు. కార్మిక సంఘాల రిజిస్ట్రేషన్ కూడా వ్యతిరేకిస్తున్నారు. ఇది మన

ప్రభుత్వానికి అప్రతిష్టకరమైనటువంటిది. ఆ సంఘాన్ని రిజిస్ట్రేషన్ చేయవలసిన అవసరం వుంది. పోలీసులు కొంతమంది ఏజంట్లుగా మారిపోయినారు. ఇవాళ 150 మందిని అరెస్టు చేసినారు.

ఉ11.00

అధ్యక్షా, దీనిలో 5 మంది నిండు గర్భిణి స్త్రీలు వున్నారు. ఈ నిండు గర్భిణి స్త్రీలను కూడా అరెస్ట్ చేసి నిర్బంధములో వుంచడం జరిగింది. ఈ సమస్యను తెలుసుకోవడానికి నిన్న అక్కడికీ వెళ్లినటువంటి మా రాష్ట్ర కార్యదర్శి నారాయణను, రామకృష్ణను మరియు చంద్రశేఖర్‌ను ఇటువంటి వాళ్లందరిని తాడిపత్రిలో అరెస్ట్ చేస్తే జోన్‌లో డియస్పీ ముందర అరెస్ట్ చేసిన పరిస్థితి వచ్చింది. ఈ రోజు ప్రభుత్వము వున్నదా, లేదా? అరాచకమైన ప్రభుత్వం కొనసాగిస్తున్నదా? నేను మీ ద్వారా కోరేది కార్మిక శాఖ ఇన్వాల్‌మెంట్ అయి పోయి ఎవరినైతే ఉద్యోగాల నుంచి తొలగించినారో వారికి మరల ఉద్యోగాలు ఇవ్వాలి. అరెస్ట్ చేసిన వారందరిని విడుదల చేయాలని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డిః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. తప్పనిసరిగా సంబంధిత కార్మిక శాఖా మంత్రి గారి దృష్టికి తీసుకొనివెళ్లడం జరుగుతుంది.

(జె.సి. దివాకర్ రెడ్డి గారిచే అంతరాయం)

మిస్టర్ స్పీకర్ః దివాకర్ రెడ్డి గారు దయచేసి కూర్చోండి.

SRI MOHD. VIRASATH RASOOL KHAN(NAMPALLY): Sir, the Medical and Health Department previously used to conduct health camps in primary schools and high schools during our school time. Sir, it is very surprising that such medical camps have now been stopped. In fact, it is not only surprising but also shocking that the Government has taken such a stand particularly at a time when the school children are suffering from various diseases and ailments such as, eye-sight problems, congenital heart diseases, sugar and even back-ache, a problem with which children are suffering due to heavy loads of books carried on their backs. Government are conducting camps where community halls are there, but avoiding in places where community halls are not there.

Sir, through you, I would like to request the Government to kindly continue the old practice of conducting medical camps in every primary school and high school, keeping in view such necessity, as school going children are suffering with various ailments and diseases. Through you, I would like to request the Government to pass an order in this connection, to compulsorily conduct health camps in all primary schools and high schools, without any further delay.

Sir, I have one more submission to make. In the last session, the Chair had assured Members to get the replies on the issues raised by them during Zero House within a week's time. But I could not receive the same even after three weeks. I would request the Chair to kindly look into that.

MR. SPEAKER: Certainly, I will take care of that.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డిః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన మెడికల్ క్యాంప్స్‌ను నోట్ చేసుకున్నాను. తప్పనిసరిగా సంబంధిత శాఖా మంత్రి గారి దృష్టికి తీసుకొనివెళ్లడం జరుగుతుంది.

శ్రీ జూలకంటి రంగారెడ్డిః అధ్యక్షా, ఇప్పుడు యూరియా స్టాక్ అనేది చాలా తీవ్రంగా వున్నది. నాగార్జున సాగర్ ఏరియాలో యూరియా లేక రైతులు డీలర్స్ దగ్గరకు మరియు వ్యవసాయ శాఖాధికారుల చుట్టూ తిరుగుతున్నారు. ఇప్పుడు యూరియా వరి పంటకు వేయకపోతే దిగుబడి రాదు. నల్గోండ జిల్లాలో చాలా తీవ్రంగా వున్నది మరియు ఇతర ప్రాంతాలలో కూడా యూరియా స్టాక్ లేదని రైతులు చెబుతున్నారు. ఇప్పుడు ఈ సీజన్‌లో కనుక పంటలకు యూరియా వేయకపోతే పంటల దిగుబడి తగ్గిపోతుంది. రైతులు ఇప్పుడు ఎంఎల్ఏ లు మరియు వ్యవసాయ శాఖాధికారుల చుట్టూ తిరుగుతున్నారు. దయచేసి పంటలకు అవసరమున్నటువంటి యూరియాను రైతులకు సరఫరా చేయుటకు చర్యలు తీసుకోవాలని గౌరవ ముఖ్యమంత్రి గారికి మరియు వ్యవసాయ శాఖ మంత్రి గారిని నేను కోరుతున్నాను.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డిః అధ్యక్షా, గౌరవ సభ్యులు జూలకంటి రంగారెడ్డి గారు చెప్పింది నోట్ చేసుకున్నాను. తప్పనిసరిగా సంబంధిత శాఖ నుంచి వారికి సమాచారం అందించే ప్రయత్నం చేస్తాను.

డా. ఎన్. జయప్రకాశ్ నారాయణ్(కూకట్‌పల్లి): అధ్యక్షా, ఈ రాష్ట్రంలో లక్షలాది మంది ఇంటర్మీడియేట్ విద్యార్థులు పోటీ పరీక్షలకు వెళ్లుతున్నారు. వాళ్ల భవిష్యత్తుకు సంబంధించినటువంటి కీలకాంశాన్ని మీ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లుతున్నాను. తేది: 16.02.2010న కేంద్ర ప్రభుత్వం ఒక ప్రకటన చేసింది. దేశం మొత్తం మీద ఇంటర్మీడియేట్ స్థాయిలో కామెన్ సిలబస్ ప్రవేశ పెట్టి అలాగే మెడికల్ ఇంజనీరింగ్ కళాశాలకు కామెన్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్ కోసం 2013వ సంవత్సరం నుంచి ఏర్పాట్లు చేస్తామని చెప్పారు. దానికి 26 రాష్ట్రాల ఇంటర్మీడియేట్ బోర్డులు అంగీకరించాయని వచ్చింది. ఇది మంచి ప్రకటన, మంచి విధానం. కాని, మన రాష్ట్రంలో విద్యార్థులకు నష్టం కలిగించే విధానం ఒకటి వున్నది. 1984వ సంవత్సరం జూన్ నెలలో సుప్రీం కోర్టు ఒక తీర్పు ఇచ్చింది. వైద్య కళాశాలలో మరియు డెంటల్ కళాశాలలో ప్రవేశం కోసం దేశం మొత్తానికి 15 శాతం సీట్లను ఆల్ ఇండియా కాంపీటేషన్ కోసమని సుప్రీం కోర్టు ఒక తీర్పు ఇచ్చింది. కాని, మన కోరిక మీద ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రమునకు మరియు జమ్మూ కాశ్మీర్‌నకు మినహాయింపు ఇచ్చారు. ఈ కారణంగా ఏమి అవుతుందంటే 40 వేల సీట్లు దేశం మొత్తంలో ఎంబీబీయస్ సీట్లు వుండగా ఆంధ్ర ప్రదేశ్ విద్యార్థులకు ఆ సీట్లు అందకుండా పోతున్నాయి. మన రాష్ట్ర విద్యార్థులు పోటీ పరీక్షలకు కూర్చునట్లైతే దేశంలో అగ్రస్తానములో వుంటారని మనందరికి తెలుసు. ఐఐటీ అడ్మిషన్లు తీసుకున్నా మరియు ఇతర జాతీయ స్థాయి పరీక్షల పోటీలలో కూడా ఆంధ్రులు మొట్టమొదటి స్థానములో వున్నారు. కాబట్టి పోటీ పరీక్షలలో పాల్గొనకపోవడం వలన మన విద్యార్థులకే నష్టం వస్తున్నది. దీనికి అడ్డంకి ఏమిటంటే A.P. Education Institutions Regulation Admission Order, 1974వ సంవత్సరంలో మన కోరిక మేరకే రాష్ట్రపతి ఇచ్చారు. దానికి అనుగుణంగా జీఓఎంఎస్ నెం.646 లో 1979వ సంవత్సరంలో మనం ఎడ్యుకేషన్ గురించి ఇచ్చాం. ఈ కారణంగా 24 సంవత్సరాలుగా మన విద్యార్థులకు అవకాశం లేకుండా పోతున్నది. కాబట్టి నేను ప్రత్యేకంగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను 15 శాతం సీట్లను దేశంలో అందరికి కేటాయిస్తే దానిలో మన పిల్లలకు కూడా ఒపెన్ కాంపీటేషన్‌లో అవకాశం వుంటుంది. ప్రధానంగా మన రాష్ట్ర విద్యార్థులు లాభపడుతారు. కాబట్టి 24 సంవత్సరాల పాటు దీని గురించి మనకు అవగాహన లేక, పరిశీలన లేక ఆలస్యం చేశాం. త్వరగా దీనిని చేపట్టినట్లైతే దేశంలో మన పిల్లలకు ఆ సీట్లు వస్తాయి లేకపోతే మన పిల్లలు చాలా తీవ్రంగా నష్టపోతారు. ప్రభుత్వం చాలా త్వరితంగా దీనిని చేపట్టవలసిందిగా మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ డి. మాణిక్య వర ప్రసాదరావు(మాధ్యమిక విద్యాశాఖమంత్రి): అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాము. ఆ డిస్కర్షన్ నిన్ననే స్టార్ట్ అయింది. తప్పకుండా అందరి మేధావుల అభిప్రాయం తీసుకొని ప్రభుత్వం దాని మీద సానుకూలమైన నిర్ణయం తీసుకుంటుందని సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ మధుసూదన్ (గుంతకల్)ః అధ్యక్షా, ఈ రోజు రాష్ట్రంలో చాలా సున్నితమైన సమస్యల పట్ల రాష్ట్రం సతమతమవుతుంది. ఈ సమస్య తీర్చడానికి రాజ్యాంగబద్ధంగా తీసుకోవాల్సిన అన్ని సమస్యలను కూడా బాధ్యత తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా వున్నది.

ఉ.11.10

అధ్యక్షా, ఈ రోజు రాష్ట్రంలో చాలా సున్నితమైన సమస్యల పట్ల రాష్ట్రం సతమతమవుతుంది. ఈ సమస్య తీర్చడానికి రాజ్యాంగబద్ధంగా తీసుకోవాల్సిన అన్ని సమస్యలను కూడా బాధ్యత తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా వున్నది. ముఖ్యంగా ఈ రోజు ఉస్మానియా యూనివర్సిటీలో పరీక్షలు పెట్టలేని పరిస్థితులున్నాయి. దేశంలోని అన్ని ప్రాంతాలలో విద్యార్థుల భవిష్యత్తుకు ఢోకా లేకుండా వుంటే మన రాష్ట్రంలో మాత్రం ఈ రకమైన పరిస్థితులున్నాయి. వాటిని కంట్రోల్ చేసే విధంగా, పిల్లలకు ఉజ్వల భవిష్యత్తు వుండేలా ప్రభుత్వం తీసుకుంటున్న కొన్ని చర్యల పట్ల హైకోర్టులో చాలా తీవ్రంగా ...

MR. SPEAKER: Kindly let us not go into the judgment.

శ్రీ మధుసూదన్ : ముఖ్యంగా ప్రభుత్వం మీద బాధ్యత ఉంది. అందరికీ విద్య, అందరికీ ఆరోగ్యం అనే దాని మీద ముఖ్యంగా ఈ శాంతిభద్రతల విషయంలో వాటిని కాపాడుకోవలసిన పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం గాని, పోలీసులు గాని కొంతమంది తీసుకున్న చర్యల పట్ల హైకోర్టులో జడ్జీలు చాలా తీవ్రమైన ....

MR. SPEAKER: You should not go into the judgment. You should not go into the remarks.

శ్రీ మధుసూదన్ గుప్త : రాజ్యాంగబద్ధమైన గవర్నర్‌ని కూడా ఇందులో చేర్చడం చాలా బాధాకరమెనది. అంతే కాకుండా ఈ రోజు ప్రభుత్వం పైన గాని ముఖ్యమంత్రి గారి పైన గాని హోమ్‌మినిస్టరు గారి పైన గాని తీవ్రమైన వ్యాఖ్యలు చేశారు. ముఖ్యంగా ...

MR. SPEAKER: We should not go into the judgment. Kindly confine yourself to other things.

శ్రీ మధుసూదన్ గుప్త : ఇది చట్ట సభలను అవమాన పరచడమే. ఇది రాజ్యాంగ బద్ధమైన దానిని అవమానపరచడమే.

MR. SPEAKER: Kindly conclude. Don’t go into the judgment.

శ్రీ మధుసూదన్ గుప్త : దీని మీద చర్చ జరగాలని కోరుతున్నాను. ఈ రోజు న్యూస్ పేపర్లు చూస్తే ప్రభుత్వం సూక్ష్మంగా ఆలోచించి చేస్తున్నదానిలో ఇలాంటి రాజ్యాంగపరమైన విమర్శలు రావడం,

అది కూడా హైకోర్టులో రావడం ప్రజలకు చాలా తప్పుడు సంకేతాలు పంపిస్తున్నాం అధ్యక్షా. దాని పట్ల ఈ హౌసులో ....

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి : అధ్యక్షా, సభ్యులు చెప్పిన దానిపై ప్రభుత్వం ఆలోచన చేస్తుంది.

MR. SPEAKER: Now, the House is adjourned for 10 minutes.

(The **House then adjourned at 11-12 AM for Ten minutes)**

ఉ.11.40

(The House Reassembled at 11-43 AM with Hon'ble Deputy Speaker in the Chair)

* * *

MR. DEPUTY SPEAKER: First, let us take up the Condolence Motions.

## సంతాప తీర్మానము

### ఆంధ్రప్రదేశ్ శాసన సభ మాజీ సభ్యులు శ్రీ వి.ఎన్. గౌడ్ మృతి పట్ల

MR. DEPUTY SPEAKER: This House places on record its deep sense of sorrow at the demise of Sri V.N. Goud, former Member of the Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family.

Sri V.N. Goud represented Nagar Kurnool Constituency of Mahaboobnagar Distrisct during the terms 1967-1972, 1972-1977 and 1983-1984. He also served as Chairman of Mahaboobnagar Zilla Parishad. He always

strived for the development of his Constituency. He passed away on 14th February, 2010.

Let us observe a two minute silence as a mark of respect to the departed soul.

**(The members then stood up and observed a two minute silence as a mark or respect to the departed soul)**

## ప్రభుత్వ బిల్లు

## 2010, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆస్తులకు (నష్టము కలుగకుండా నివారించు మరియు నష్టపరిహారమును వసూలు చేయు) బిల్లు

(ప్రవేశపెట్టబడినది)

SRI SATRUCHARLA VIJAYARAMA RAJU ( MINISTER FOR TRANSPORT) : Sir, with your permission, I beg to move:

"That leave be granted to Introduce The Andhra Pradesh Public Property (Prevention of Damage and Recovery of Loss) Bill, 2010."

MR. DEPUTY SPEAKER: Motion moved. Now, the question is "

That leave be granted to Introduce The Andhra Pradesh Public Property (Prevention of Damage and Recovery of Loss) Bill, 2010."

(Pause)

(The motion was adopted and the Bill was Introduced)

## ప్రకటన

## గవర్నరు ప్రంగానికి ధన్యవాలు తెలిపే తీర్మానం పై చర్చకు వివిధ పార్టీలకు కేటాయించిన సమయము గురించి

MR. DEPUTY SPEAKER: Now, we are going to take up discussion on Motion of Thanks on the Governor's Address. The time allotted for the

discussion is about four hours. It is being allocated to different parties in the following manner:

| | | |
|---|---|---|
| 1) | Indian National Congress | … 90 minutes |
| 2) | Telugu Desam | … 60 minutes |
| 3) | Prajarajyam | … 25 mintues |
| 4) | MIM | … 15 minutes |
| 5) | CPI | … 10 minutes |
| 6) | BJP | … 10 minutes |
| 7) | CPI-M | … 10 minutes |
| 8) | Lok Satta | … 10 minutes |
| 9) | Independents | … 10 minutes |

## జీరో అవర్ (కొనసాగింపు)

**MR. DEPUTY SPEAKER :Now, Zero Hour. Chandrababu Naidu Garu.**

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు : అధ్యక్షా, జీరో అవర్‌లో మెన్షన్ చేసిన దాని గురించి చెపుతున్నాను. జీరో అవర్‌లో మొట్టమొదటగా ఒక గౌరవ సభ్యుడు కోర్టు అబ్జర్వేషన్ గురించి మాట్లాడడం, మా డెప్యూటీ లీడర్ దాని విషయమై స్పందిస్తూ 'ఇది కరెక్ట్ కాదు అని అబ్జక్ట్ చేస్తే' గౌరవ సభాపతి గారు దానిపై రూలింగ్ తరువాత ఇస్తామని చెప్పడం జరిగింది. అటు పిమ్మట మరో ఇద్దరు సభ్యులు అదే అంశాన్ని ప్రస్తావించడం కరెక్ట్ కాదు.

MR. SPEAKER : Speaker Garu already reserved his ruling on this. He will give his ruling.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు : అధ్యక్షా, మీరు వినండి. You have to hear me.

(కాంగ్రెస్ పార్టీ సభ్యులు అంతరాయం కల్పించారు.)

(అంతరాయం)

మీ ఇష్టం వచ్చినట్లు చేస్తున్నారు. ఇది మంచి పద్ధతి కాదు.

MR. DEPUTY SPEAKER: Now, discussion on Motion of Thanks to the Governor's Address. Sashidhar Reddy Garu, kindly proceed with your speech.

(తెలుగుదేశం పార్టీ సభ్యులు కూడా వారి వారి స్థానాల్లో లేచి అంతరాయం కల్పించారు)

(అంతరాయం)

MR. DEPUTY SPEAKER: When the leader of the opposition….

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు : ఈ విధంగానేనా హౌజ్‌ని రన్ చేసేది? మేము బడిపిల్లలం కాదు ఇక్కడ.

MR. DEPUTY SPEAKER: You are losing your coolness.

(అంతరాయం)

SRI P ASHOK GAJAPATHI RAJU: The Chair should answer this thing.

MR. DEPUTY SPEAKER: What do you want me to answer?

Sri P. ASHOK GAJAPATHI RAJU: Can't the Leader of the Opposition make a submission to the Chair?

MR. DEPUTY SPEAKER : He had made his submission and I already said that the Speaker had reserved his ruling. Mr. Ashok Gajapthi Raju, you need not talk to me like that.

SRI P. AHOK GAJAPTHI RAJU: But you cut his mike…

MR. DEPUTY SPEAKER: I am not the one who cut his mike. He is the one who retracted. Yes, please sit down. I have given him an opportunity.

(Interruptions continued from TDP Benches)

( Sri P. Ashok Gajapathi Raju made an attempt to speak)

What is this ? What is this? You cannot dictate to the Chair all the time. దయచేసి వినండి. స్పీకర్ గారు ఆ అంశంపై రూలింగ్‌ని రిజర్వ్ చేశారు. స్పీకర్ గారు సభకు మరో మారు తెలియజేస్తారు. Ruling is reserved. That is what I mentioned to him. జీరో అవర్ గురించి కూడా ఇప్పుడు ప్రస్తావించినప్పుడు కూడా నేను అవకాశం ఇచ్చాను. I will explain. I will explain. Please sit down. Shashidhar Reddy Gary, kindly sit down. When the Leader of the Oppostion wanted to speak…

(Interruptions continued)

What is this? What is this? You are losing your cool. You can't address the Chair like that. I will not permit that. You don't want the House to be run the way it should be run; there is no way I am going run the way that you want it to be run. Let me explain the thing. The Hon'ble Speaker had reserved the ruling. That is what I mentioned to him. It is simple

(అంతరాయం)

You don't have to tell me like this. That is not correct. చంద్రబాబునాయుడు గారు మైక్ అడిగినప్పుడు నేను ఇచ్చాను. స్పీకర్ రూలింగ్ గురించి ఆయనే ప్రస్తావించారు. స్పీకర్ గారు ఆయన రూలింగ్‌ని రిజర్వ్ చేశారు. I have given him an opportunity. But he is the one who sat down. ఆయన కూర్చొని నాపై, ఛెయిర్‌పై ఆక్షేపిస్తే ఎట్లా?

**ఉ.11.50**

(తెలుగుదేశం పార్టీ సభ్యులు తమ స్థానాల వద్ద నిలబడి స్పీకర్ రావాలి........" "స్పీకర్ రావాలి.... అంటూ గట్టిగా నినాదాలు చేశారు)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః I will not allow the House to run like this.

(తెలుగుదేశం పార్టీ సభ్యులనుండి అంతరాయం )

దయచేసి ఒక్క నిమిషం వినండి..... ముఖ్యమంత్రి గారు మాట్లాడతారు......

డాక్టర్ కె.రోశయ్య (ముఖ్యమంత్రి) ః అధ్యక్షా, మామూలుగా ఒకరి వర్షన్ ఒకరు అర్థం చేసుకోవటంలో కానీ లేకపోతే ఏదో కమ్యూనికేషన్ గ్యాప్ వల్లనో తప్ప మరొకటి కనపడటంలేదు. ప్రతిపక్ష నాయకులు మాట్లాడతారని గౌరవ సభ్యులు ఇద్దరు, ముగ్గురు లేచి చెప్పారు. తాము అనుమతించారు. వారు బహుశా ఇంట్రడక్షన్ కాబోలు జీరోఅవర్ అని ఒక మాట అన్నారు. తాము ఏమనుకున్నారంటే జీరోఅవర్‌లో స్పీకర్ గారుఒక డైరెక్షన్ ఇస్తామని చెప్పారు. దానిని వారు రిజర్వ్ చేశారని మీరనుకున్నారు. ఆ మాట అనటంతో...... నాకు అర్థమైనంతవరకు చంద్రబాబు నాయుడు గారు వారిని ఆపుదలచేయమన్నారనే భావన కలిగి వారికి ఆగ్రహం వచ్చింది. నేను కోరేది ఒకటే. అందరం బాధ్యత కలిగిన వారమే. అనుభవం కలిగిన వారమే. ఒకరినొకరు అర్థం చేసుకొని సభను సజావుగా నడుపుకునే ప్రయత్నం చేద్దాం. మీ భావాలను వ్యక్తం చేయాలనిపిస్తే సహజంగా ప్రతిపక్ష నాయకులకు ఉండే ప్రాధాన్యత ఉంటుంది. స్పీకర్ గారు దానిని ఎప్పుడూ గౌరవిస్తూనే న్నారు.

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

నేను సొంతం రెండు మాటలు చెప్పేవరకూ ఒపిక లేకపోతే ఎలా? సో, నేనేమంటున్నానంటే, కమ్యూనికేషన్ గ్యాప్ అక్కర్లేదు. ప్రతిపక్షనాయకులు ఏం చెప్పదలచుకున్నారోచెప్పనివ్వండి. వారు చెప్పే మాటలు సంపూర్ణంగా తెలిసిన తరువాత వారు కాని మేం కాని తమరి ఆదేశం ప్రకారం నడచుకుంటాం. స్పీకర్ గారికి ఉండాల్సిన గౌరవం ఛైర్‌లో మీరున్నా, స్పీకర్ గారున్నా, ఇంకొకరున్నా ఆ గౌరవాన్ని ఈ సభ లో కాపాడి మా గౌరవాన్ని మేం పెంచుకోవాలే తప్ప సభాపతికున్న గౌరవాన్ని తగ్గించే ఆలోచన మాకెవరికీ గౌరవప్రదం కాదు. కనుక సభను హుందాగా నడుపుకుందాం. సభలో చర్చలు ఒక సరళిలో , సవ్యమైన రీతిలో నడుపుకుంటే మనం కొంచెం పద్ధతులు పాటించినట్లుగా ఉంటుంది.

MR. DEPUTY SPEAKER: I want to clarify one thing. చంద్రబాబు నాయుడు గారికి మైకు ఇవ్వాలని వారి సభ్యులు కోరినప్పుడు I had given you an opportunity to speak. You raised about an issue raised during Zero Hour, which came up for discussion earlier. The rules are very clear. No Member should either substantiate or contradict during Zero Hour. This is the procedure of the House. మీరు ఆ ఇస్యూ రెయిజ్ చేశారు. అది అయ్యింది. మీరు స్పీకర్ గారి రూలింగ్ గురించి ప్రస్తావించారు. నేను ఇక్కడకు రాకముందు స్పీకర్ గారు ఏమన్నారంటే .. he has reserved his ruling and he will come back to the House after thoroughly going through the books. He is applying his mind to the subject. That is what I reminded to the Leader of the Opposition. I had not prevented him from speaking. దానికి మీ డిప్యూటీ లీడర్ అట్లా రియాక్ట్ అవడం, ఈ విధంగా అందరూ రియాక్ట్ అవడం, ఛైర్ మీద aspersions చేయడం కరెక్ట్ కాదు. మీకు మాట్లాడడానికి అవకాశం ఇచ్చాను కాబట్టి మాట్లాడారు. I have given him an opportunity to speak.

శ్రీ రేవూరి ప్రకాష్ రెడ్డి అ(నర్సంపేట): మా లీడర్ గారికి మైక్ కట్ చేశారు.

MR. SPEAKER: Never say that. I had never disconnected his mike. I had never done like that. During the past 5 years, I had never disconnected his mike. Chandrababu Naidu garu, now, you can speak.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: రోశయ్య గారూ, మీరు విజ్ఞప్తి చేశారు. చాలా సంతోషం. దీని బ్యాక్‌గ్రౌండ్ మీకు తెలిస్తే, ప్రజలకు కూడా తెలిస్తే దానిని అందరూ అర్థం చేసుకోగలుగుతారు. మీకు కాని, ఎవరైతే డిప్యూటి స్పీకర్ ఛైర్‌లో ఉన్నారో వారికి కాని ఒకటి చెప్పదలచుకుంటున్నాను. ఈరోజు జీరో అవర్‌లో ఏదైతే అశోక్ గారు అబ్జెక్షన్ రెయిజ్ చేశారో దాని మీద స్పీకర్ గారు రూలింగ్ తరువాత ఇస్తామన్నారు. మళ్లీ ఇద్దరు మెంబర్స్ అదే సబ్జెక్ట్ మీద మాట్లాడారు. అప్పుడు నేను స్పీకర్ గారితో ఈ సబ్జెక్ట్ మీద మాట్లాడతానని అడిగాను. అడిగితే హౌస్ అడ్జర్న్ చేసుకొని వెళ్లారు. మా మెంబర్స్‌ని పంపించాము. హౌస్‌లోకి వెళ్లి స్పీకర్ గారిని అడిగారు. అడిగితే అవకాశం ఇస్తామని అన్నారు. అదే విషయం డిప్యూటి స్పీకర్ గారికి చెప్పాము. వారు నాకు అవకాశం ఇచ్చారు. అవకాశం ఇచ్చినప్పుడు నేను మాట్లాడుతున్నాను. వారు (డిప్యూటి స్పీకర్) రెండవ సారి ఎం.ఎల్.ఏ అండీ. నేను ఆరవ సారి ఎం.ఎల్.

ఏని. అదీ కాకుండా నేను బాధ్యత కలిగిన వ్యక్తిగా, ముఖ్యమంత్రిగా పనిచేశాను. ముప్పై ఏళ్ల నుండి రాజకీయాలలో ఉన్నాను. ఆయన ఆ పార్టీలో సభ్యుడిగా ఉండడం రెండవ సారి.

(ట్రెజరీ బెంచెస్ నుండి తీవ్ర అంతరాయం)

రూల్స్‌లో ఏముంది? మీ ఇష్టం వచ్చినట్లు మీరు అరవవచ్చు. ఒక నిమిషం పట్టదు మీ నోళ్లు మూయించాలంటే. గుర్తుపెట్టుకోండి. అంత ఈజీ కాదు. తమాషా అనుకుంటున్నారు. మర్యాద లేకుండా మాట్లాడుతున్నారు మీరు. మీకు మర్యాద లేకపోతే మిమ్మల్ని ఎట్లా ట్రీట్ చేయాలో మాకు బాగా తెలుసు. మేము కూడా అట్లాగే ట్రీట్ చేస్తాము. బాగా గుర్తుపెట్టుకోండి. సహకరించమంటే సహకరిస్తాము. లేకపోతే మీరు ఏదో గట్టిగా మాట్లాడితే భయపడతామనుకుంటున్నారు. రాజకీయాలలో, ప్రజా జీవితంలోకి మీరు ఫస్ట్ టైం వచ్చారు. ఏదో పెద్దగా అరిస్తే భయపడిపోతారని అనుకుంటున్నారు. మీ రన్నింగ్ కామెంట్రీ వదిలిపెట్టండి.

మిస్టర్ డిప్యూటి స్పీకర్: చంద్రబాబు నాయుడు గారూ, every Member is a Hon'ble Member, whether he got elected for the first time or tenth time. అది కరెక్ట్ కాదండీ. గౌరవ సభ్యులను మనం ఆ విధంగా ఫస్ట్ టైం వచ్చారు లేదా ఫిఫ్త్ టైం వచ్చారు అని అట్లా అనబాకండి. Every Member is a Hon'ble Member duly elected by the people and would represent this august House.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: కాదండీ. వినండి మీరు. నేను మీ కోసం చెప్పడం లేదు. ప్రజల కోసం చెబుతున్నాను. ముఖ్యమంత్రి గారూ మీకు చెబుతున్నాను. నా పొజిషన్‌లో మీరు ఉంటే ............ జుడీషియరీ పైన, వాటి అబ్జర్వేషన్స్ పైన కామెంట్ చేస్తున్నారు. ఇది సభా సాంప్రదాయం కాదు. మంచిది కాదని చెప్పదలచుకున్నానని నేను మాట్లాడుతుంటే స్పీకర్ గారు రన్నింగ్ కామెంట్రీ చేస్తారు. అయిపోయింది, మీరు కూర్చోండి అని చెప్పారు. స్పీకర్ గారు రూలింగ్ ఇస్తామంటారు. కనీసం మేము చెప్పడానికి కూడా అవకాశం ఇవ్వకుండా పదే పదే మాట్లాడతారు. నిన్న కూడా డిప్యూటి స్పీకర్ గారు ఛైర్‌లో ఉండగా జనార్ధన్ రెడ్డి గారు మాట్లాడుతున్నప్పుడు నేను చెయ్యి ఎత్తి నా అబ్జర్వేషన్స్ చెబుతానంటే నాకు అవకాశం ఇవ్వరు. అందరి దగ్గరా మా డిప్యూటి లీడర్‌ని కండెమ్ చేసే పరిస్థితికి వస్తారు. నేను కూడా సభను పద్ధతి ప్రకారం రన్ చేయమంటున్నాను. సభని మీరు పద్ధతి ప్రకారం రన్ చేయకుండా మీ ఇష్ట ప్రకారం రన్ చేయడం ఏ విధంగా కరెక్ట్? మీరు కూడా హుందాగా రన్ చేస్తే మేము పూర్తిగా సహకరిస్తాము. ఎప్పుడంటే అప్పుడు అడ్జర్న్ చేసుకొని వెళ్లడం, మాకు అవకాశం ఇవ్వకుండా పోవడం కరెక్ట్ కాదని గుర్తుపెట్టుకోవలసిన అవసరం ఉంది. ఈ హౌస్ సజావుగా జరగాలంటే ఛైర్‌లో ఉండే స్పీకర్ గారు గాని, డిప్యూటి స్పీకర్ గారు గాని ఇంపార్షియల్‌గా ఉండాలి. అందరినీ కలుపుకుపోయే

ప్రయత్నం చెయ్యాలి. అందుకనే మీరు ఇప్పుడైనా అవకాశం ఇచ్చారు కాబట్టి మాట్లాడుతున్నాను. అవకాశం ఇవ్వనంటే కూర్చుంటాను.

మిస్టర్ డిప్యూటి స్పీకర్: ఒక్క నిమిషం వినండి. నిన్న జనార్ధన్ రెడ్డి గారిని మాట్లాడమని పదే పదే అవకాశం ఇచ్చాను. ఆయన మాట్లాడనని కూర్చున్న తరువాత ఇతర ప్రతిపక్షాలకు మాట్లాడడానికి అవకాశం ఇచ్చాను. దాని తరువాత మీరు అడిగారు. Please don't go back into what has happened yesterday. All the Hon'ble Members are aware that whoever is sitting in the Chair, will always remain impartial. I want to go on record and be very firm on that. దయచేసి మీరు ఛైర్‌ని ఉద్దేశించి ఇటువంటి వ్యాఖ్యలు చేయవద్దని నేను కోరుకుంటున్నాను. సెకెండ్, procedure is also very clear. Any Member has a right to raise any subject during Zero Hour. You have asked for a clarification by raising a Point of Order. The Speaker has taken substance of that. He is going to give a ruling on that. Kindly wait till the ruling comes. But any Hon'ble Member should not contradict what another Hon'ble Member has said during the Zero Hour. That is the procedure being followed in the House.

మ.12.00

శ్రీ యన్. చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, జీరో అవర్‌లో మెంబర్ రెయిజ్ చేసిన దాన్ని మేము contradict చేయడం లేదండీ . ఫస్ట్ జీరో అవర్‌లో రెయిజ్ చేసినపుడు ఆబ్జెక్ట్ చేశాం, రూలింగ్ ఇవ్వమన్నాం, స్పీకర్‌గారు రూలింగ్ ఇవ్వకుండా తర్వాత ఇస్తామన్నారు. తర్వాత ఇద్దరు సభ్యులు మాట్లాడారు. స్పీకర్‌గారికి అధికారం వుంది, కాదనడం లేదు. అదే మాట చెప్పమనండి, నేను రూలింగ్ తర్వాత ఇస్తాను, నేను అందరినీ మాట్లాడిస్తానంటే మాట్లాడించండి. మేము అడిగేదేమంటే – రూలింగ్ పెండింగులో వున్నపుడు ఆ సబ్జెక్ట్ మీద ఇంకొకరు ఎలా మాట్లాడుతారని? ఇది deliberate గా చేయడం అవునా కాదా? స్పీకర్‌గారికి అధికారాలున్నాయి, కానీ ఆ అధికారాలు misuse చేయడం కరెక్ట్ కాదని అంటున్నాం . ఆ విషయాన్ని మీరు కూడా గుర్తు పెట్టుకోవలసిన అవసరం వుంది. మీకు అధికారాలు మేము ఇచ్చాం అధ్యక్షా! మా హక్కులను కూడా మీరు కాపాడవలసిన అవసరం వుంది, అప్పుడే అంతా సవ్యంగా నడుస్తుంది తప్ప ఈ హౌస్‌లో ఎవరికి వాళ్లు మాట్లాడుకుంటాం, కొంతమంది మాత్రం ఏమీ మాట్లాడకూడదు, మిగిలిన వారు ఏమైనా మాట్లాడుతారంటే కరెక్ట్ కాదు. మీరు కూడా గుర్తు పెట్టుకోవలసిన అవసరం వుంది. మీరే కాదు, ఆ ఛైర్‌లో ఎవరు కూర్చున్నా ఒక పద్ధతి ప్రకారం హౌస్‌ను రన్ చేసే పరిస్థితి రావాలి.

## గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ

శ్రీ మర్రి శశిధర్ రెడ్డి (సనత్ నగర్): అధ్యక్షా, చాలా కాలం తర్వాత ఒక ప్రధానమైన చర్చలో పాల్గొనే అవకాశం నాకు లభించింది. మీద్వారా సభలో ఇరువైపులా వున్న గౌరవ సభ్యులందరినీ నేను

కోరుతున్నాను, దయచేసి సావధానంగా వినండి, సాఫీగా సభను నడిపించుకుందాం . మొన్న స్పీకర్‌గారు ప్రెస్‌క్లబ్‌లో ఒక సందర్భంలో మాట్లాడుతూ – Assembly should be a forum for discussion అనే మాట అన్నారు. వారి ఆలోచన మేరకు సభ్యులంతా కూడా నడుచుకునే ప్రయత్నం చేయాలని నేను కోరుకుంటున్నాను.

అంతర్జాతీయ ఆర్థికమాంద్యం కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో చేసిన వాగ్దానాల గురించి, సాధించిన విజయాల గురించి , చేపట్టిన లక్ష్యాల గురించి , చేయవలసిన కార్యక్రమాల గురించి క్లుప్తంగా గవర్నర్‌గారి ప్రసంగం ద్వారా ప్రభుత్వం మనకు తెలియజేయడం జరిగింది. గవర్నర్‌గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై జరుగుతున్న చర్చలో పాల్గొనే అవకాశం నాకు లభించింది. ముందుగా గౌరవనీయులైన గవర్నర్‌గారికి we have to convey our gratefulness. శ్రీ నర్సింహన్‌గారు మన రాష్ట్ర ఐపియస్ కేడర్‌లో కొంత కాలం ఇక్కడ పని చేసి, మిగతా సర్వీసంతా కూడా బయట చేసి extraordinary talent తో, outstanding officer గా , Director of Intelligence Bureau గా రిటైర్ అయిన తర్వాత చత్తీస్‌ఘడ్ గవర్నర్‌గా కొంతకాలం పని చేసి మన రాష్ట్రానికి రావడం జరిగింది. వారికుండే అపారమైన అనుభవం ఈ రాష్ట్రాన్ని నడిపించడానికి ఎంతైనా దోహదం చేస్తుందని నేను భావిస్తున్నాను.

ముందుగా గత ఆరు మాసాల నుంచి జరుగుతున్న పరిణామాలను మనం ఒకసారి గుర్తు చేసుకుందాం . సెప్టెంబర్ రెండో తారీఖున రాష్ట్ర ముఖ్యమంత్రి డాక్టర్ వై.యస్. రాజశేఖర్ రెడ్డిగారు హెలికాప్టర్ ప్రమాదంలో అకాల మరణం పొందారు. ఎవరూ ఊహించని విధంగా ఆ దురదృష్టకరమైన సంఘటన జరిగిందనే మాట నేను మనవి చేస్తున్నాను. వారు అనేక పద్ధతుల్లో రాష్ట్రానికి చేసినటువంటి సేవలు ఇన్నీ అన్నీ అని చెప్పడానికి లేదు. ప్రత్యేకంగా 2004 లో రాష్ట్ర ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత వారు తీసుకున్న అనేక కార్యక్రమాలు, సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల గురించి ఈ మధ్య కాలంలో ప్రత్యేకంగా వారు చనిపోయిన తర్వాత, ఈ సభలో గానీ, బయట గానీ అనేక సందర్భాలలో వాటి గురించి మనమంతా కూడా మాట్లాడుకోవడం జరుగుతోంది. వారితో విభేదించే వారు కూడా ఈ కార్యక్రమాల విషయాలకు వచ్చేసరికి అంగీకరించక తప్పదనే మాట నేను మనవి చేస్తున్నాను. సెప్టెంబర్ మూడో తేదీన రాజశేఖర్‌రెడ్డిగారి మరణ వార్త అధికారికంగా ప్రకటించిన తర్వాత చట్టపరమైన అత్యవసర చర్యగా ఆరోజు ఎంతో అనుభవజ్ఞులైన గౌరవనీయులైన డాక్టర్ రోశయ్యగారిని రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టవలసిందిగా ఆహ్వానించడం జరిగింది. ఏపదవిని కోరినటువంటి వారు కాదు, ఆశించినటువంటి వారు కాదు. చాలా క్లిష్టపరిస్థితుల్లో రాష్ట్రానికి వారు ముఖ్యమంత్రిగా రావడం, డాక్టర్ వై.యస్. రాజశేఖర్‌రెడ్డిగారి అకాల మరణం తర్వాత అన్ని విధాలుగా రాష్ట్రంలో వుండే పరిస్థితులను చక్కదిద్దే విధంగా పదవీ బాధ్యతలు తీసుకుని ఒకవైపు పరిపాలనను

సరైన మార్గంలో నడిపించే ప్రయత్నం వారు చేస్తూ వచ్చారు. 16 వసారి రాష్ట్ర బడ్జెటును ప్రవేశపెట్టబోయే ఆర్థికమంత్రిగా తమ రికార్డును తామే ఇంప్రూవ్ చేసుకున్నారు. 1979 లో నాన్నగారు (డాక్టర్ మర్రి చెన్నారెడ్డి) ముఖ్యమంత్రిగా వుండే సమయంలో రోశయ్యగారు మొట్టమొదటిసారిగా కేబినెట్‌లో మంత్రిగా వున్నారు. 30 సంవత్సరాల తర్వాత రోశయ్యగారు రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయ్యారు. వారిది చాలా సుదీర్ఘమైన రాజకీయ ప్రస్థానం . చాలా అనుభవం గడించారు. 1990 లో నాన్నగారు రెండోసారి ముఖ్యమంత్రిగా రాజీనామా చేసిన సందర్భంలో ఆరోజు చీఫ్ సెక్రటరీగా వున్న శ్రీ వి.పి. రామారావుగారు నాన్నగారితో – మీ తర్వాత ఎవరు ముఖ్యమంత్రి అవుతారని వేసిన ప్రశ్నకు నాన్నగారు చెప్పిన మాట నాకు ఇంకా గుర్తుంది. రోశయ్యగారైతే అన్ని విధాలుగా తగిన వ్యక్తి అని నాన్నగారు చెప్పిన మాటను ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఇంచుమించుగా 25 సంవత్సరాల తర్వాత గౌరవనీయులైన రోశయ్యగారికి ఆ అవకాశం లభించింది. వాస్తవానికి చెప్పాలంటే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు గతంలో చేసినటువంటి, సాధించిన కార్యక్రమాలు ఎన్ని వున్నా జరిగినటువంటి పురోగతికి ఒక రకంగా రోశయ్యగారే architect గా వ్యవహారం చేశారనే మాట వుంది. ఆదాయ వ్యయాల సంతులనం, ఎంతో నేర్పుతో, చాకచక్యంతో, సమయస్ఫూర్తితో, వీటన్నింటితోబాటు ఎంతో వాగ్ధాటి కలిగిన వ్యక్తిగా, ఎటువంటి ఇబ్బందులు వచ్చినా చలించకుండా వాటిని అధిగమించి ముఖ్యమంత్రులు తలపెట్టిన ఎంత పెద్ద కార్యక్రమాలైనా వాటికి మార్గాలను సులభం చేస్తూ, ఆర్థికపరమైన discipline maintain చేస్తూ, ఈ రాష్ట్రంలో చేపట్టిన కార్యక్రమాలన్నింటికీ కూడా వారు ఒక architect గా వ్యవహరించారని చెప్పవలసిన అవసరం వుందని మనవి చేస్తున్నాను. ఆరు మాసాలుగా ఒకదాని తర్వాత ఒకటి ఎన్నో క్లిష్టపరిస్థితులను మనం ఎదుర్కొంటున్నాం . అయినా రాష్ట్రాన్ని ముందుకు నడిపించే కార్యక్రమాన్ని నిర్విరామంగా కొనసాగిస్తూనే ఉన్నారు. కొన్ని విషయాలను తర్వాత ప్రస్తావిస్తాననే మాట మనవి చేస్తున్నాను.

అభివృద్ధికి నిర్వచనం ఏమిటని మనం ఒకసారి ఆలోచిస్తే – ఎన్ని పనులు చేశామన్నది కాకుండా, ఎన్ని వందల వేల కోట్ల ప్రగతిని సాధించామన్నది గాకుండా, ఈ రాష్ట్రంలో ఉండే సామాన్యుడు కోరుకుంటున్నదేమిటో మనం ఒకసారి ఆలోచించాలి. గూడు, తిండి, గుడ్డ, తాగునీరు, భూమి సాగుచేసుకోవడానికి నీరు, విద్య, వైద్య వంటివి సామాన్యుడి కనీస అవసరాలు . వీటిల్లో కొంతైనా మేలు చేయగలిగితే దాన్ని అభివృద్ధిగా సామాన్యుడు పరిగణిస్తాడనే మాట మనవి చేస్తున్నాను. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో గానీ, కేంద్రంలో గానీ అధికారంలో ఉన్నపుడు " కాంగ్రెస్ కా హాత్ ఆమ్ ఆద్మీకే సాథ్ " అనే నినాదాన్ని ఇచ్చింది. ఎంత పెద్ద కార్యక్రమాలు చేపట్టినా సామాన్యున్ని ముందు పెట్టుకుని, సామాన్యున్ని దృష్టిలో పెట్టుకునే చేయడం జరిగింది. ప్రత్యేకంగా సమాజంలో అట్టడుగున వున్న వారికి ఏదో కొంత మేలు చేయాలనే విధంగా కాంగ్రెస్ పార్టీ ముందుకు కొనసాగుతోందనే మాట ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. 125 సంవత్సరాల చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీ, దేశానికి స్వాతంత్ర్యం రాకముందు, వచ్చిన

తర్వాత ఎన్నో త్యాగాలు చేసిన నాయకులు, ఈ దేశాన్ని నడిపించి ప్రపంచంలో ఒక గొప్ప శక్తిగా తయారుచేయాలనే తపనతో, ఈ దేశానికి, రాష్ట్రానికి నాయకత్వం అందించిన నాయకులు ఎంతోమంది వున్నారు.

గతాన్ని మనం ఒకసారి గుర్తు చేసుకుంటే – దేశంలో ఆహార భద్రత లేనటువంటి సమయంలో డియల్-480 ద్వారా అమెరికా నుంచి గోధుమలు దిగుమతి చేసుకుంటూ ఆహార భద్రతను కాపాడుకునే విధంగా కార్యక్రమాలు చేసుకుంటూ వచ్చాం. హరిత క్రాంతికి స్ఫూర్తి దాతగా నిలిచిన శ్రీమతి ఇందిరాగాంధీగారిని ఒకసారి గుర్తు చేసుకుంటే, ఎప్పటికైనా మన సొంత కాళ్ల మీద మనం నిలబడాలి, ఆహార ధాన్యాల కోసం ఇతర దేశాల మీద ఆధారపడకుండా ఉండాలి, అప్పుడే మనం సరైన శక్తిగా ఎదుగుతామనే విధంగా వారు చేసిన ఆలోచన మేరకు మనం ఈనాడు దాన్ని సాధించుకున్నాం . ఈరోజు దేశం ఎగుమతులు చేసే పరిస్థితికి రావడం జరిగిందనే మాటను మనవి చేస్తున్నాను. గత వెయ్యి సంవత్సరాలుగా ప్రపంచ వ్యాప్తంగా ఎంతో ప్రభావితం చేసిన మహిళగా బిబిసి వారు 2000 సంవత్సరంలో శ్రీమతి ఇందిరాగాంధీ గారిని Woman of the Millennium గా గుర్తించారనే విషయాన్ని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

మ.12.10

ప్రజలకు మనం చేసిన వాగ్ధానాలు నిలబెట్టుకుంటున్నామా లేదా అని కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలో సోనియాగాంధీగారు ఎప్పటికప్పుడు మానిటర్ చేస్తున్నారు. అటువంటి వారి నాయకత్వంలో పనిచేయడం చాలా గర్వకారణం.

ఇటీవల కాలంలో పెరుగుతున్న ధరలు చాలా ఇబ్బంది కలిగించాయి. ఇటీవల గౌరవ ప్రధానమంత్రిగారు దేశంలోని ముఖ్యమంత్రులందరిని పిలిచి కాన్ఫరెన్స్ ఏర్పాటు చేసి కేంద్రం చేస్తున్న కార్యక్రమాల గురించి రాష్ట్రం చేయవలసిన కార్యక్రమాల గురించి ప్రస్తావించడం జరిగింది. అంతర్జాతీయ ఆర్ధిక మాంధ్యం నుండి ఆర్ధికవ్యవస్థను కాపాడటం కోసం 2000వ సంవత్సరంలో కేంద్రప్రభుత్వం చాలా కార్యక్రమాలు చేపట్టింది. అందువల్ల మనం దానిని అడ్డుకోగలిగాము. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం తలపెట్టిన జాతీయ ఉపాధి హామీ పథకాన్ని గుర్తు చేసుకుంటూ గ్రామీణ ప్రాంతంలో నివసించే పేదవారికి ఎంతో కొంత మేలు జరిగే విధంగా పని చేయడం జరిగింది. అందువల్ల ధరలు పెరిగినప్పటికీ వారు తట్టుకునే విధంగా ఈ కార్యక్రమం బాగా ఉపయోగపడింది. నిత్యావసర వస్తువుల ధరలు పెరగడం మొదటిసారి జరిగింది కాదు. 2008లో ప్రపంచ వ్యాప్తంగా ధరలు పెరిగిన నేపథ్యంలో మన దేశంలో కూడా పెరిగాయి.

1972 తరువాత ఇంత పెద్ద అనావృష్టి ఎప్పుడూ రాలేదు. 37 సంవత్సరాల తరువాత 2009లో ఇంత పెద్ద అనావృష్టిని మరల మనం గమనించాము. ఇంతకుముందు జరగలేదని కాదు. 1998లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనేక కార్యక్రమాలు తీసుకుని ధరలు తగ్గించే దిశలో పనిచేయడం జరిగింది. ఖరీఫ్ ఉత్పత్తి తగ్గకుండా కొన్ని చర్యలు తీసుకోవడం జరిగింది. ఈ రోజు రైస్ ప్రొక్యూర్‌మెంట్ గురించి వస్తున్న వార్తలు చాలా ఆశాజనకంగా ఉన్నాయి. రబీలో కూడా పరిస్థితి కొంత ఆశాజనకంగా ఉంటుందనే మాట నిపుణులు చెప్పడం జరిగింది. ధరలు కొంతవరకు అదుపులోకి వస్తాయి. పప్పు ధాన్యాల ధర అన్నిటికంటే ఎక్కువగా పెరిగింది. ఇప్పుడు అది కూడా తగ్గుముఖం పడుతుంది. రాష్ట్రంలో ఒక సంవత్సరానికి 4లక్షల మెట్రిక్ టన్నుల పప్పు వాడుకునే పరిస్థితి ఉండేది. మన ప్రభుత్వం 1.70 లక్షల టన్నుల పప్పు బయట నుండి దిగుమతి చేసుకుని ప్రజలకు తక్కువ ధరకు అందించే ప్రయత్నం చేయడం జరిగింది. పప్పుల ఉత్పత్తి చాలా సంవత్సరాలుగా నిలకడగా ఉంటూ పెరిగిన పరిస్థితులలో నేషనల్ మిషన్ అండ్ పల్సెస్ కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసినట్లయితే ముందుముందు ఇలాంటి పరిస్థితులు రాకుండా అడ్డుకోవచ్చని, పరిస్థితి మెరుగుపడుతుందనే విషయాన్ని మనవి చేస్తున్నాను.

1991లో దేశంలోనే ఎప్పుడూ లేని విధంగా ఎకనామిక్ క్రైసిస్ ఎదుర్కొన్నాము. అప్పుడు ప్రపంచంలోనే గొప్ప ఆర్థిక శాస్త్రవేత్త డా. మన్మోహన్‌సింగ్‌గారు ఈ దేశానికి ఆర్థికమంత్రిగా ఉన్నారు. ఆయన సరళీకృత ఆర్థిక విధానాలు ప్రవేశపెట్టి ఆరోజు ఆ కార్యక్రమాలు తీసుకున్నప్పుడు చాలామంది తెలిసో తెలియకో దూరదృష్టి లోపంతో ఈ విధంగా చెప్పడం జరిగింది. The Economic Reforms do not have a Human Face. అయితే అలాంటి వారు వెనుకకు తిరిగి ఒకసారి ఆలోచన చేస్తే గతంలో మనం తీసుకున్న కార్యక్రమాలు ప్రత్యేకంగా పేద బలహీన వర్గాల వారికి ఎదుర్కోగలిగే విధంగా సంస్కరణలు చేపట్టాము. రూరల్ సెక్టార్‌లో ఇన్‌వెస్ట్‌మెంట్సు ఏ విధంగా ఉన్నాయి, హెల్త్ సెక్టార్‌లో ఇన్‌వెస్టిమెంట్సు ఏవిధంగా ఉన్నాయని మనం ఆలోచన చేయవలసిన అవసరం ఉంది.

9 శాతానికి పెరిగిన జిడిపి, ఆర్థిక మాంద్యం వల్ల కొంత తగ్గినా రాబోయే రెండు సంవత్సరాలలో ఆస్థాయికి చేరుకుంటామంటే , ఈ దేశానికి కాంగ్రెసు పార్టీ ద్వారా మన్మోహన్ సింగ్ నాయకత్వం ద్వారా అది సాధ్యమవుతుంది. ఇటీవల ప్లానింగ్ కమీషన్ ఉపాధ్యక్షుడు మాంటేగ్ సింగ్ అహ్లువాలియా మాట్లాడుతూ, he stated "India's fiscal deficit is now better than Britain and USA."

గతంలో 2009లో ఎన్నికలు జరగకముందు బిజెపి నాయకులు శ్రీ ఎల్.కె.అధ్వానీ ప్రధానమంత్రిగారిని ఉద్దేశించి ఒక వ్యాఖ్య చేశారు. "He is the weakest Prime Minister." మన్మోహన్ సింగ్‌గారు ఇండో – యు.ఎస్. న్యూక్లియర్ డీల్‌ను విజయవంతంగా పూర్తి చేయగలిగారు. కేంద్రంలో

ఉండే ప్రభుత్వానికి లెఫ్ట్ పార్టీలు సపోర్ట్ విత్‌డ్రా చేసుకుంటామనే మాట చెప్పినప్పటికి వారు దానిని ధైర్యంగా ఎదుర్కొని ముందుకుపోయారు. రాష్ట్రం ఎదుర్కొంటున్న అనేక సమస్యల గురించి నేను ప్రస్తావన చేయడం జరిగింది.

2009వ సంవత్సరంలో ఎప్పుడూ లేని విధంగా ప్రభుత్వం 1068 కరువు మండలాలను డిక్లేర్ చేయడం జరిగింది. అప్పుడు కరువును ధైర్యంగా ఎదుర్కొన్నాము. ఈ రాష్ట్రంలోని ప్రజలను ప్రత్యేకంగా రైతులను ఆదుకుంటామనే తరుణంలో ప్రకృతివైపరీత్యాలు సంభవించాయి. చరిత్రలోనే కనీవినీ ఎరుగని విధంగా కృష్ణా గోదావరి నదుల వరదల వల్ల నాలుగు జిల్లాలు అస్థవ్యస్థంగా మారాయని మనవి చేస్తున్నాను. 15 గంటలు కంటిన్యువస్‌గా 25 లక్షల క్యూసెక్కు వరద నీరు వచ్చింది. అంతకుముందెప్పుడూ అంత నీరు రాలేదు. 9.85లక్షల క్యూసెక్కుకన్నా ఎక్కువగా వరద నీరు ఎప్పుడూ రాలేదు. 5.68లక్షల మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించడం జరిగింది. ఆ సమయంలో గౌరవ ముఖ్యమంత్రిగారు మూడు రోజుల పాటు రాత్రిపూట కూడా సెక్రటేరియట్‌లో ఉండి గంట గంటకు వరద పరిస్థితిని రెవ్యూ చేస్తూ సహాయక చర్యలను చేపట్టడం జరిగింది. ఆ రోజులలో ప్రధానమంత్రిగారు మన రాష్ట్రాన్ని పర్యటించినప్పుడు రూ.1000కోట్లు కేంద్రం తరపున మంజూరు చేయడం జరిగింది. ఈ వరదలు సంభవించినప్పుడు 90మంది ప్రాణాలు కోల్పోవడం జరిగింది. పక్కన ఉన్న కర్నాటకలో చూస్తే వందల మంది ప్రాణాలు కోల్పోవడం జరిగిందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ప్రభుత్వం లక్షమందికి ఇళ్లు నిర్మించే కార్యక్రమం చేపట్టడం జరిగింది.

ఈ రక్షణ కార్యక్రమాలు అందచేయడంలో ప్రత్యేకంగా నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ సభ్యునిగా ఉంటూ , నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ ద్వారా మన రాష్ట్రానికి చేసిన సేవల గురించి స్వయంగా గౌరవ ముఖ్యమంత్రిగారు వ్రాసిన లేఖలో భాగాన్ని నేను చదవదలచుకున్నాను. "I also commend the courage, commitment and compassion shown by you in providing rescue relief operations in Flood-affected areas in Andhra Pradesh." నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్సుకు ప్రత్యేకమైన బెటాలియన్ మన రాష్ట్రంలో ఏర్పాటు చేయడానికి చొరవ తీసుకోవడం జరుగుతుందని, ప్రధానమంత్రిగారు దానిని సూత్రప్రాయంగా అంగీకరించడం జరిగింది.

మొన్న గవర్నర్‌గారి ప్రసంగంలో ప్రస్తావించిన రెండు ప్రాజెక్టు ప్రపంచబ్యాంకు అసిస్టెన్సుతో ఉన్నాయి. అవి ఎ. పి.రోడ్ సెక్టార్ ప్రాజెక్ట్, ఎ.పి.మున్సిపల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ . వీటితోపాటుగా ఇంకొక ప్రాజెక్టు ఫైనల్ స్టేజికి వచ్చింది. జాతీయ స్థాయిలో కోస్తా ప్రాంతంలో ఉన్న 9 రాష్ట్రాలు, 4 కేంద్రపాలిత ప్రాంతాలకు సంబంధించిన నేషనల్ సైక్లోన్ రిస్క్ మిటిగేషన్ ప్రాజెక్ట్ ద్వారా ఈ రాష్ట్రానికి రూ.600కోట్లు వస్తాయి. దానిలో 80 శాతం వరకు కేంద్ర ప్రభుత్వం నుండి గ్రాంట్‌గా వస్తుంది. మనం గతంలో జరిగినవి ఒకసారి గుర్తు చేసుకుంటే రాజీవ్‌గాంధీగారు అనేకసార్లు చెప్పారు. ప్రభుత్వం చేపట్టే

కార్యక్రమాలు 15 శాతం వరకు మాత్రమే చేరవలసిన వారికి చేరుతున్నాయని రాజీవ్‌గాంధీగారు అన్నారు. దివంగత ముఖ్యమంత్రి డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డిగారు 2009లో ఎన్నికల తరువాత చెప్పిన మాటలు ఒకసారి గుర్తు చేసుకోవాలి.

మ 12.20

ఈ రాష్ట్రంలో చేపట్టినటువంటి సంక్షేమ కార్యక్రమాలు ఇందిరమ్మ గృహ నిర్మాణ కార్యక్రమం అయితేనేమి, తెల్ల రేషన్ కార్డులు పంపిణీ చేసే కార్యక్రమం అయితేనేమి లేక గ్రామీణ ఉపాధి హామీ పథకం కార్యక్రమం అయితేనేమి కొన్ని అక్రమాలు జరిగిన మాట కూడా వారు చెప్పారు. ఏ రకంగా ఇలాంటి అక్రమాలు జరగకుండా ప్రభుత్వం ఉద్దేశించిన విధంగా పేదవారికి సరైనటువంటి విధంగా, లాభాలు చేకూర్చే విధంగా తీసుకొనే దానిలో ఎందుకు మనం విఫలం అవుతున్నాము అనే మాట ఒకసారి మనం ఆలోచన చేస్తే నాకు బాగా గుర్తుంది. గతంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో వున్నప్పుడు వాళ్లు మల్టీ పర్పస్ కార్డ్‌ను ప్రవేశపెట్టాలనే ఆలోచన చేసినప్పటికీ అది కేవలం ఆలోచన విషయంగా మిగిలిపోయిందనే విషయాన్ని నేను మనవి చేస్తున్నాను. అయితే ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం నేషనల్ యూనిక్ కార్డ్ ఐ.డి. అనే దానిని ప్రవేశ పెట్టడం జరుగుతుంది. దీని వల్ల ఇలాంటి అవకతవకలు , ఫ్రాడ్ జరగకుండా ఇవన్నీ కూడా పేదవారికి ఉద్దేశించిన సాంఘిక సంక్షేమ రంగంలో మనం పేదవారికి అందజేసినటువంటి లాభాలు వారికి అందేటట్లు ఇదెంతైనా దోహదం చేస్తుందనే మాట ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

ఈ రోజు ట్రాన్స్‌పరెన్సీ. మనకు ప్రభుత్వం కల్పించే దానిలో ట్రాన్స్‌పరెన్సీ రావాలనే మాట. డాక్టర్ రాజశేఖర రెడ్డి గారు చెప్పినటువంటి మాటలు, 2009వ సంవత్సరం ఎన్నికల తరువాత వారు చెప్పినటువంటి మాటలు మరొక్కసారి గుర్తుచేసుకుంటున్నాను. అవినీతి పెరిగిపోయిందనే మాట వారు చెప్పడం జరిగింది. అవినీతి నిరోధక శాఖకు వారు ఆదేశాలు ఇచ్చారు. ఖచ్చితంగా అవినీతిని నిరోధించే విధంగా కార్యక్రమాలు తీసుకోవాలనేటటువంటి మాట. అవినీతి పెరుగుతుందనే దానిని మన దేశంలో, మన రాష్ట్రంలోనే కాదు. ఎక్కడ చూసినా ఈ అవినీతి అనేటటువంటిది పెద్ద సమస్యగా మారుతున్న ఈ తరుణంలో శ్రీమతి సోనియా గాంధీ గారు ఎంతో దూరదృష్టితో ఆలోచన చేసి నేషనల్ అడ్వయిజరీ కౌన్సిల్‌కు చైర్‌పర్సన్‌గా వున్నప్పుడు రైట్ టు ఇన్‌ఫర్‌మేషన్ చట్టాన్ని ప్రవేశ పెట్టడం జరిగింది. సామాన్యుడు ప్రభుత్వ కార్యకలాపాలలో ఏ విధంగా నిర్ణయాలు తీసుకుంటున్నారు అనే దానిని అధికారికంగా తెలుసుకొనే అవకాశాన్ని కల్పించి వారు empowerment చేస్తూ ఈ రకంగా అవినీతిని నిరోధించడానికి ఇదెంతైనా దోహదం చేస్తుందనే మాట నేను మనవి చేస్తున్నాను. సోనియా గాంధీ గారు నేషనల్ అడ్వయిజరీ కౌన్సిల్‌కు చైర్‌పర్సన్‌గా వున్న సమయంలో ఇంకొక కార్యక్రమం గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కూడా దేశంలో ప్రవేశపెట్టినటువంటి మాట నేను మనవి చేస్తున్నాను. దేశంలోనే మన

రాష్ట్రం ప్రథమ స్థానంలో వుందనేది చెప్పుకోడానికి మనకు ఎంతో సంతోషంగా వుంది. 6,040 కోట్ల రూపాయలతో కోటి మందికి ఈ రోజు మనం పని కల్పించేటటువంటి ఈ కార్యక్రమాన్ని తీసుకోవడం జరిగింది. మనం అలాంటి కార్యక్రమాలు తీసుకున్న దాని వల్ల ఎలాంటి ప్రభావం, ఏ విధంగా అది ప్రజలకు మేలు కలిగిస్తుందనేది మనం తెలుసుకోవలసిన అవసరం వుంది. ఈ నేపథ్యంలో ఇటీవల ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ వారు చేసినటువంటి ఒక స్టడీలో డా. శ్యామికా రవి గారు చేసిన స్టడీ, దానిలో వుండే రిజల్ట్స్ ఒకసారి చూస్తే, the significant impact in alleviating the rural poverty by improving the food security, increasing the financial inclusion and reducing the anxiety and depression levels among the participating households అనే అబ్జర్వేషన్ చేయడం జరిగింది. అంతేకాకుండా దీనిలో చాలామటుకు డ్రాపవుట్ అయిన వాళ్లు కూడా సక్సెస్‌ఫుల్ హౌస్‌హోల్డ్స్ అయిన మాట చెప్పడం జరిగింది. ఏ ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందో అది మనం బాగా చేయగలుగుతున్నాము. అయితే దీనిలో వున్నటువంటి అక్రమాలను నిర్మూలిస్తే ఇదింకా బాగా పనికొస్తుందనే మాట మనవి చేస్తున్నాను.

రాజశేఖర రెడ్డి గారు సెప్టెంబరు రెండవ తేదీన చనిపోయారు. సెప్టెంబరు ముందు వారంలో ప్రధాన మంత్రి గారు అప్పటికి బిహెచ్ఇయల్, యన్‌టిపిసి ఉమ్మడిగా నిర్వహించేటటువంటి పవర్ ఎక్విప్‌మెంట్ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్‌ను ప్రధానమంత్రి గారు మన్నవరంలో ఇనాగరేట్ చేస్తారనేది ఆనాటికే అనుకోవడం జరిగింది. అయితే రాజశేఖర రెడ్డి గారు మరణించిన తరువాత ఈ ప్రాజెక్టు వస్తుందా, లేదా అనే విధంగా పలు అనుమానాలు వ్యక్తమయ్యాయి. మన రాష్ట్రంతోబాటు రాజస్థాన్, మహారాష్ట్ర నుండి కూడా తీవ్రమైన కాంపిటీషన్ ఎదుర్కోవడం జరిగింది. స్వయానా మహారాష్ట్ర ఉప మాజీ ముఖ్యమంత్రి శ్రీ విలాస్‌రావ్ దేశముఖ్ గారు ఈ రోజు కేంద్రంలో హెవీ ఇండస్ట్రీస్ మినిష్టరుగా అక్కడ వుండడం వల్ల మహారాష్ట్రకు పోతుందేమోనని పత్రికలలో కూడా చాలాసార్లు చూశాము. అయితే ఒక్క విషయం నేను మనవి చేయదలచుకున్నాను. గౌరవ ముఖ్యమంత్రి రోశయ్య గారు ఈ మధ్య కాలంలో ఢిల్లీకి వెళ్లినప్పుడల్లా ప్రధానమంత్రి గారిని కలిసినప్పుడు గానీ, కేంద్ర నాయకత్వాన్ని కలిసినప్పుడు గానీ ఈ ప్రాజెక్టు ఖచ్చితంగా ఆంధ్ర ప్రదేశ్‌కు రావాలని పట్టుబట్టి సాధించారనే మాటను మనవి చేస్తూ గౌరవ ముఖ్యమంత్రి గారిని హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను.

( సభలో చప్పట్లు )

ఆరు వేల మందికి డైరెక్ట్ ఎంప్లాయిమెంట్, 25 వేల మందికి ఇన్‌డైరెక్ట్ ఎంప్లాయిమెంట్ ఈ ప్రాజెక్టు ఇస్తుంది. మన రాష్ట్ర అభివృద్ధికి, పారిశ్రామిక అభివృద్ధికి ఇదెంతైనా దోహదం చేస్తుందనే మాట ఈ సందర్భంగా నేను మనవి చేస్తున్నాను.

గవర్నరు గారి ప్రసంగంలో ప్రస్తావించినటువంటి విషయాన్ని నేను ఇంతకు ముందు కూడా చెప్పాను. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ఎప్పుడూ కూడా పేద, అట్టడుగున వున్నటువంటి పేద వర్గాల గురించి ప్రత్యేకమైనటువంటి శ్రద్ధ చూపించే ప్రభుత్వం అనే మాట మనవి చేశాను.

ఇటీవల గౌరవ ముఖ్యమంత్రి గారు గిరిజన సాధికారిత విధానం ముసాయిదాను రిలీజ్ చేయడం జరిగింది. ఇది చాలా సంతోషం. రాష్ట్ర ప్రభుత్వం గిరిజన ఉద్ధరణకు, అంకిత భావానికి ఇది అద్దం పట్టే విధంగా వుందనే మాట నేను మనవి చేస్తున్నాను. గతంలో కూడా కేంద్రంలో యుపిఏ ప్రభుత్వం ఒక చారిత్రాత్మకమైనటువంటి చట్టాన్ని తేవడం, Forest Rights Act for STs. తీసుకొని రావడం కూడా నేను ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఈ ముసాయిదాలో ఉద్దేశించినటువంటి అంశాలు మనం తొందరగా పూర్తి చేసి ఈ రకంగా రాష్ట్రంలో వున్న గిరిజనులకు తగిన గౌరవం కల్పించి, వారు గౌరవంగా జీవించే విధంగా మనం ఈ కార్యక్రమం తీసుకోవాలని చెప్పి, ఈ విధానం క్రింద ఉద్దేశించిన అంశాలను నేను ప్రస్తావిస్తాను. లాభదాయకమైన ఆదాయాన్ని అందించే ఆస్తులు సమకూర్చడం ద్వారా 2015 నాటికి ప్రతి గిరిజన కుటుంబం ఆదాయాన్ని రెండింతలు చేయడం, ఇతర ప్రాంతాలతో సమానంగా జన సంఖ్య, విద్య, ఆరోగ్యం, జీవనోపాధి వంటి నిర్దిష్ట అంశాలలో మానవ అభివృద్ధిని సాధించడం, ఒక విస్తృత విధానం ద్వారా గిరిజన యువతలో నిరుద్యోగ సమస్యను తీర్చడం, 2015 నాటికి ఒక లక్ష గిరిజన యువతకు నైపుణ్యాలు మెరుగుపరచడం ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించి దోపిడీని పటిష్టంగా ఎదుర్కోడానికి గిరిజనులకు సాధికారతను కల్పించడం, గిరిజన ఉప ప్రణాళిక కేటాయింపులను పటిష్టవంతంగా వినియోగించడం ద్వారా, గిరిజన అభివృద్ధి కార్యక్రమాల అమలుకోసం అవసరం కాగల వనరులను గుర్తించి వినియోగించుకోవడం, క్షేత్ర స్థాయిలో వివిధ కార్యకలాపాలను పటిష్టంగా నిర్వహించడం ద్వారా మెరుగైన సేవలు అందించడం. ఈ ముసాయిదా తొందరగా అమలుచేస్తే వచ్చే 5 సంవత్సరాలలో గిరిజనులకు ఏదైనా మేలు జరుగుతుందనే విశ్వాసం నాకు వుంది. మరొక్కసారి నేను ముఖ్యమంత్రి గారిని, మన రాష్ట్ర ప్రభుత్వాన్ని కూడా అభినందిస్తున్నాను. గవర్నరు గారు చేసినటువంటి ప్రసంగంలో పేర్కొనబడింది. వెనుకబడిన గిరిజన ప్రాంతాలకు సహాయ పడడం కోసం చిన్నతరహా సాగునీరు, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సాగునీరు సంస్థ 2,768 కోట్ల రూపాయలతో పెట్టుబడి పెట్టే కార్యక్రమాలు చేస్తున్నారనే మాట కూడా చెప్పడం జరిగింది. మనం ఇంకొక ప్రధానమైనటువంటి సమస్య ఈ మధ్య ఒక హైకోర్టు రూలింగ్ ద్వారా మనం ఎదుర్కొంటున్నాము. గతంలో గౌరవ ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి గారు ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్ కల్పించినటువంటి కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. అయితే ఈ మధ్య వచ్చినటువంటి కోర్టు తీర్పును చూసినప్పుడు కొంత మందికి ఆందోళనగా వుంది. With your permission Speaker Sir, I would like to say a few things in Urdu language.

جناب مری ششیدھر ریڈی: ڈپٹی اسپیکر صاحب! مسلمانوں کو دئے گئے چار فیصد تحفظات کے بارے میں اردو میں کچھ کہنا چاہتا ہوں۔ ابھی حال ہی میں ہائی کورٹ کا جو فیصلہ آیا ہے، اس کی وجہ سے لوگوں کو ایک شبہ ہے کہ شائد یہ مسلم تحفظات ختم کر دئے جائیں گے، کانگریس کی حکومت نے پچھلے پانچ سال میں خاص کر آندھرا پردیش کے مسلمانوں کیلئے جو خاص کام کیا ہے، وہ پیچھے ہٹ جائے گا۔ آج میں ایک بات کا ذاتی طور سے یقین دلانا چاہتا ہوں کہ مسلمانوں کے بارے میں سوچنے کی، اقلیتوں کے بارے میں سوچنے کی ہم کو جو وراثت ملی ہے، یہ وراثت مہاتما گاندھی سے ملی ہے۔ اقلیتوں کی فلاح و بہبود کے بارے میں سوچنا، ان پر کوئی مہربانی کی بات نہیں ہے، بلکہ ہم اسے ایک ذمہ داری کی بات سمجھتے آئے ہیں، اور کانگریس ہمیشہ اس اصول پر قائم رہے گی، چاہے ہمیں کیسے ہی مشکلات کا سامنا کیوں نہ کرنا پڑے۔ مجھے یقین ہے کہ کانگریس کی حکومت ڈاکٹر روشیا صاحب کی قیادت میں پچھلے پانچ سالوں سے جو وعدے کئے تھے، اس سے بھی بڑھ کر کئے کام انجام دے گی۔ خاص کر مسلم تحفظات کے لئے جو بنیادی بات ہے کہ کئی مرتبہ کورٹ میں اس کے خلاف فیصلے آئیں ہیں، میں سمجھتا ہوں کہ جو بنیادی بات ہے، اس چیز کو ہمیں ٹھیک کرنے کی ضرورت ہے۔

మ.12.30

I think what has been faulty is the basis on which reservation has been carried out and I think it is not just a question of appealing to the Supreme Court. In the Governor's Address, the Government has come forward with its commitment to say that they will take all necessary steps to ensure that 4% reservation is implemented. I am sure this will be done and I think the basic issue needs to be looked into. It is not just a legal issue but the basic foundation on the basis of which a survey was done in the past. Probably, that has been faulty and unless we correct the basic lacunae, this may again suffer the same fate. That is not correct. So, I would request the Hon'ble Chief Minister through you that all these issues need to be taken into consideration.

جناب مری ششیدھر ریڈی: میں درخواست کرتا ہوں ہمارے چیف منسٹر صاحب سے کہ آپ Consultants کو لیجئے، اچھے Legal Advisors جو موجود ہیں، ان کو ساتھ بٹھا کر، اور اگر ضرورت ہو تو پھر ایک بار Backward Classes Commission کو سروے کا یہ کام سپرد کیجئے۔ میں ایک بات یہ کہنا چاہوں گا کہ کسی چیز کو بھی جلد بازی میں کرنا ٹھیک نہ ہوگا۔ میں سمجھتا ہوں کہ ہم جو بھی کام کریں گے، پختہ کام کریں گے تا کہ آندھرا پردیش کے مسلمانوں کے لئے ہماری جو commitment ہے، اس کو پوری طرح سے قائم رکھا جائے، اور اس چیز کو آگے لے جانے کی کوشش کی جائے۔

చివరికి, ఈ రోజు మన రాష్ట్రంలో చాలా మంది దీని గురించి ప్రస్తావిస్తున్నారు. గత మూడు మాసాలుగా రాష్ట్రం అంతటా కూడా తెలంగాణా సమస్య గురించి ఆందోళన జరుగుతుందనే విషయాన్ని నేను మనవి చేస్తున్నాను.

తెలంగాణా సమస్య గురించి మాట్లాడే ఈ సందర్భంలో నేను ఒక విషయాన్ని గుర్తు చేయదలచుకున్నాను. 2000 సంవత్సరంలో మూడు రాష్ట్రాలు ఏర్పడ్డాయి. ఛత్తిస్ఘడ్, జార్కండ్, ఉత్తరాంచల్. ఈ మూడు రాష్ట్రాలు ఏర్పడిన విషయం మనకు తెలుసు. నేను ఛత్తిస్ఘడ్ని ఉదాహరణగా తీసుకోదలచుకున్నాను. 1994 సంవత్సరం మార్చి 8వ తేదీన ఛత్తిస్ఘడ్ .... ఆ రోజు మధ్యప్రదేశ్లో భాగంగా ఉండేది. మధ్యప్రదేశ్ అసెంబ్లీ వారు ఒక తీర్మానం ఏర్పాటు చేయడం జరిగింది. అది ఏకగ్రీవంగా జరిగిన తీర్మానం అనే మాటను మనవిచేస్తున్నాను. రాష్ట్రం ఏర్పడడానికి ఆరు సంవత్సరాలు పట్టింది. 1994 నుండి 2000 సంవత్సరం వరకూ పట్టింది. ఎకగ్రీవంగా తీర్మానం చేసినప్పటికీ కూడా, రాష్ట్ర ప్రక్రియకు ఏ రకంగా సమయం పట్టింది అనేది అర్థం చేసుకోవడానికి దీనిని నేను ఉదాహరణగా చెబుతున్నాను. దాని ప్రక్రియ ఏ విధంగా జరిగిందంటే, గతంలో మొట్టమొదటిసారి ఛత్తిస్ఘడ్ని వేరే రాష్ట్రంగా ఏర్పాటు చేయాలనే ఆలోచన 1924 సంవత్సరంలో జరిగింది. రాయపూర్ లో ఉన్న కాంగ్రెస్ వాళ్లు ఛత్తిస్ఘడ్ని వేరే రాష్ట్రంగా చేస్తే బాగుంటుందని ఆలోచించి ఆ విధంగా చేశారని నేను మనవి చేస్తున్నాను. 1924 - 1994 అంటే డెబ్బై సంవత్సరాల తరువాత ఒక ఇన్స్టిట్యూషనల్ ఎరేంజ్మెంట్ ... ఒక పద్ధతి ప్రకారం అసెంబ్లీలో తీర్మానాన్ని ఆ రోజు మనం ఆమోదించుకున్నామని మనవిచేస్తున్నాను. 1998వ సంవత్సరంలో ఎన్నికలు జరిగాయి. మరొకసారి రాష్ట్ర అసెంబ్లీ తీర్మానం చేసుకోవలసిన పరిస్థితి ఆ రోజు వచ్చింది. ఆ విధంగా ఆరు సంవత్సరాల తరువాత రాష్ట్రం ఏర్పడిందని నేను ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. మన రాష్ట్రానికి వస్తే ప్రత్యేక తెలంగాణా వాదం వచ్చింది. దీని పైన ఒక సమయంలో ఏకాభిప్రాయం వచ్చింది అనేటువంటి ఒక ఇంప్రెషన్ కలిగినప్పటికీ వాస్తవంగా చూస్తే ఏకాభిప్రాయం రాకుండా పోయిన పరిస్థితిని మనం చూసాము. కనుక ఇది ఛత్తిస్ఘడ్ కంటే జటిలమైన సమస్యగా గుర్తించవలసిన అవసరం ఉంది. ప్రత్యేక రాష్ట్రం గురించి మాట్లాడినా, సమైక్యాంధ్ర గురించి మాట్లాడినా ఇది ఎంతో జటిలమైన సమస్యగా మనం గుర్తించవలసిన అవసరం ఉంది. ప్రజలను మనం రెచ్చగొట్టే విధంగా ఇరుపక్షాల వారు ఎవరు మాట్లాడే ప్రయత్నం చేయకూడదని నేను సవినయంగా మీ ద్వారా రాష్ట్ర ప్రజలను ఇక్కడున్నటువంటి వారిని హృదయపూర్వకంగా కోరుకుంటున్నాను. ఈరోజు కేంద్రప్రభుత్వం శ్రీకృష్ణ కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. కమిటీకి విధివిధానాలను ఖరారు చేయడం జరిగింది. శ్రీకృష్ణ కమిటీని ఏర్పాటు చేస్తున్నామనే మాట చెప్పినప్పుడు, కొన్ని పార్టీలు ... నేను పేర్లు చెప్పదలచుకోలేదు. We are prepared to wait till

2014 అని కొంతమంది అన్నారు. వెంటనే రాజీనామాల ప్రక్రియ మొదలు పెట్టారు. ఏదైనా కాని, ఈ దశకు చేరుకున్న తరువాత ........................

MR. DEPUTY SPEAKER: Sashidhar Reddy garu, may I advise you to please confine to the Governor's Address to the Joint Houses of Legislature. Please hear me. If you wish to dwell on the law and order situation, then you can elaborate on that point. But if you come up with these issues at this point of time which is a Motion of Thanks to the Governor's Address, this is something which is not contained in the Governor's Address.

SRI M ARRI SASHIDHAR REDDY: Sir, I would like to draw your attention to the Governor's Address. The Governor has referred to the law and order situation in the State. It is in this context that I am looking at the background and also as to what has happened in the last few months. Now, what is happening is that unfortunately, the students of the State, the youth of the State, కొన్ని సందర్భాలలో తెలియకుండానో, తెలిసో, రాత్రికి రాత్రి ఒక రాష్ట్రం మనం సాధించుకునే ప్రక్రియ జరిగిపోతుందనే విధంగా, వాళ్లను రెచ్చగొట్టే విధంగా కొన్ని కార్యక్రమాలు జరుగుతున్నాయి. పిల్లలకు వాళ్ల విద్యా సంవత్సరం పూర్తి అయ్యే విధంగా, వాళ్ల చదువులు పాడుకాకుండా ఉండే విధంగా చూసుకునే బాధ్యత అందరి పైనా ఉంటుందని గుర్తుంచుకోండి. రాష్ట్రంలో శాంతియుత వాతావరణం నెలకొల్పే విధంగా, ఇక్కడున్న సభ్యులందరూ, బయట ఉన్న వారు, ఈ రకంగా అందరూ కూడా శ్రీకృష్ణ కమిటీకి పూర్తి సహకారాన్ని అందించాలని కోరుతున్నాను. ఈ రాష్ట్రంలో శాంతియుత పరిస్థితులుండి, మనకున్న సమస్యలను శాంతియుతంగా పరిష్కరించే దిశలో, అందరం కలసి కృషి చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది. ప్రత్యేకంగా, విద్యార్థులు ఎంతో మంది ప్రాణాలను కోల్పోవడం జరిగింది. మొన్న జరిగిన హింస గురించి ఒకసారి ఆలోచిస్తే, చంద్రశేఖర రావు గారు హాస్పిటల్‌లో ఉన్నపుడు కొంతమంది విద్యార్థులు వారిని చూడడానికి అక్కడకి వెళ్లి, మెయిన్ రోడ్ లో ఉన్నటువంటి బిజినెస్ ఎస్టాబ్లిష్‌మెంట్స్‌పై రాళ్లు రువ్వడం వల్ల ఎంతో నష్టం జరిగింది. ఆ సందర్భంలో వాళ్లతో వెళ్లినటువంటి ఒక విద్యార్థి .....................

(తెలుగుదేశం పార్టీకి చెందిన శ్రీ ఎ. రేవంత్‌రెడ్డిచే అంతరాయం)

వారితో వెళ్లినటువంటి ఒక విద్యార్థి, నేను మాట్లాడినప్పుడు స్వయంగా చెప్పినటువంటి మాట ఏమిటంటే, విద్యార్థులు కాకుండా, బయటి వారు ............

(INTERRUPTIONS)

MR.DEPUTY SPEAKER: When you get an opportunity to speak, you can definitely speak on the subject. Let the Hon'ble Member complete his speech. Listen to what the Hon'ble Member is saying.

శ్రీ మర్రి శశిధర్ రెడ్డి: అధ్యక్షా, వారు పొరపాటు పడుతున్నారు. విద్యార్థులను అవమానించే విధంగా నేను మాట్లాడడం లేదు. అక్కడికి వెళ్లినటువంటి విద్యార్థులు స్వయంగా చెప్పారు. కొంతమంటి బయటి వారు విద్యార్థులతో కలిసి వచ్చి ఇలాంటి ...

(తెలుగుదేశం పార్టీకి చెందిన శ్రీ ఎ. రేవంత్‌రెడ్డి చే అంతరాయం)

MR. DEPUTY SPEAKER: He is clarifying. The Member is clarifying.

శ్రీ మర్రి శశిధర్ రెడ్డి: నేను విద్యార్థులను అవమానించే విధంగా చెప్పడం లేదు. ఉస్మానియా యూనివర్శిటీలో సమస్య వచ్చింది. ఏ పార్టీకి సంబంధించిన వారైనా దయచేసి తెలుసుకోండి.

మ.12.40

అక్కడ ఉండే సమస్యల గురించి అనేక సందర్భాల్లో అక్కడికక్కడే నిలబడి వారి సమస్యలను పరిష్కరించిన సందర్భాలున్నాయి. వారికి ఆ విషయం తెలియదని నేను అనుకుంటున్నాను. ఆ రోజు ఆ సంఘటన జరిగినపుడు బస్సులలో ప్రయాణిస్తున్న విద్యార్థులు స్వయంగా నాకు చెప్పిన మాటలే చెబుతున్నాను. ఏమి జరిగిందో, ఎలా జరిగిందో, దానికి మాకూ సంబంధం లేదని చెప్పారు.

(అంతరాయం)

బయటివాళ్లు కొంత మంది వచ్చి రెచ్చగొట్టే విధంగా చేశారని చెప్పారు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ ః గౌరవసభ్యులు చెప్పేది మీరు వినండి. What is this? You first listen to him. The Hon'ble Member is clarifying.

శ్రీ మర్రి శశిధర్ రెడ్డి : నేను చెప్పేది వింటే మీకు స్పష్టంగా అర్థమవుతుంది.

(అంతరాయం)

నేను ఇంకా గట్టిగా మాట్లాడతాను రేవంత్‌రెడ్డిగారూ. విద్యార్థులకు నేనేమీ ఆపాదించడంలేదు. ఆ సమయంలో అక్కడ ఉన్న విద్యార్థులే స్వయంగా నాకు చెప్పిన మాట చెబుతున్నాను. బయటివారు వారితో వచ్చి విధ్వంసాన్ని సృష్టించే ప్రయత్నం చేశారని చెప్పారు. అలాంటివి జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత మనందరి మీద ఉంది. సభలోని ఇరువైపుల వారి మీద ఉంది. సభలో ఉండే వారే కాకుండా, బయటివారు కూడా విద్యార్థులను ఈ విధంగా తప్పుదోవ పట్టించే విధంగా ఎలాంటి కార్యక్రమాలు చేయకూడదని చెబుతున్నాను.

(అధికారపక్ష సభ్యుల నుంచి చప్పట్లు)

ఈ రాష్ట్రంలో శాంతిభద్రతలకు ముప్పు వాటిల్లే విధంగా చేస్తే బాగుండదని చెబుతున్నాను. దయచేసి మీరు తప్పుదోవ పట్టించే పని చేయవద్దని మరోమారు కోరుతున్నాను. గవర్నర్‌గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానాన్ని బలపరచి, ఆమోదించి గవర్నర్‌గారికి మన ధన్యవాదాలు తెలపాలని హృదయపూర్వకంగా కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

## సభా కార్యక్రమము

## మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించిన బిల్లుల చెల్లింపుపై ప్రభుత్వ వివరణ గురించి

(శ్రీ రావుల చంద్రశేఖరరెడ్డి నుంచి అంతరాయం)

డా.ఎస్.శైలజానాథ్(శింగనమల) : అధ్యక్షా, గవర్నర్‌గారు ఉభయసభలను ఉద్దేశించి.........

(అంతరాయం)

MR.DEPUTY SPEAKER : I will pursue that. స్టేట్‌మెంట్ చేస్తానన్నారు. నేను ఫాలో అప్ చేస్తాను. శైలజానాథ్‌గారూ, ఒక్క నిమిషం ఆగండి.

శ్రీ రావుల చంద్రశేఖరరెడ్డి (వనపర్తి): అధ్యక్షా, మధ్యాహ్న బోజన పథకానికి సంబంధించిన బిల్లుల చెల్లింపు గురించి కోరడానికి వచ్చిన కార్యకర్తలమీద విశాఖలో దాడి జరిగిన విషయాన్ని మేం ఉదయం వాయిదా తీర్మానంలో కోరాం. దానిపై మేం వాయిదా తీర్మానం ఇచ్చినపుడు స్పీకర్‌గారు

ప్రభుత్వం నుంచి స్టేట్‌మెంట్ చేపిస్తానని చెప్పారు. అందుకోసం ప్రభుత్వానికి ఒక డైరక్షన్ ఇవ్వండి. ఎందుకంటే అంగన్‌వాడీ కార్యకర్తలు చాలా ఆందోళనలో ఉన్నారు. ఇది చాలా ముఖ్యమైన అంశం .

MR.DEPUTY SPEAKER : You have already had an opportunity.

శ్రీ రావుల చంద్రశేఖరరెడ్డి : అధ్యక్షా, స్పీకర్‌గారు ఉదయం చెప్పారు సార్.

MR.DEPUTY SPEAKER : You have to give some time.

శ్రీ రావుల చంద్రశేఖరరెడ్డి : దానిమీదనే మేం వాయిదా తీర్మానం ఇచ్చాం. స్పీకర్‌గారు ఈ రోజు స్టేట్‌మెంట్ ఇప్పిస్తానని చెప్పారు.

MR.DEPUTY SPEAKER : How can you talk like that? మీరు కూర్చోండి.

(తెలుగుదేశం సభ్యులు సార్, సార్ అని కోరసాగారు)

డా.ఎస్.శైలజానాథ్ : అధ్యక్షా, గవర్నర్‌గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానాన్ని నేను బలపరుస్తున్నాను. ఈరోజున........

(అంతరాయం)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : స్పీకర్‌గారి దృష్టికి మరొకసారి తీసుకెళ్లి మీకు చెబుతాను. మీరు కూర్చోండి.

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడు : ప్రభుత్వాన్ని స్టేట్‌మెంట్ ఇవ్వమనండి.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : వాయిదా తీర్మానం విషయంలో స్పీకర్‌గారు మీ కోరికను మన్నించి స్టేట్‌మెంట్ చేయమని ప్రభుత్వానికి డైరక్షన్ ఇచ్చారు. అందుకు సమయం కేటాయించడం ఆయన చేతుల్లో ఉంటుంది. ఆయన డిసైడ్ చేస్తారు. మీరు దయచేసి కూర్చోండి. He will decide when the statement will be made.

(అంతరాయం)

Please don't have this habit. It is very unfortunate. You cannot demand when the statement should be made. You have to request. Please sit down. The Hon'ble Speaker has directed the Government. He will decide the time for it. Please sit down. We cannot run the House like this.

(అంతరాయం)

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడు ః స్పీకర్‌గారు ప్రామిస్ చేశారు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ ః స్పీకర్‌గారు డిసైడ్ చేస్తారు. ప్రభుత్వం నుంచి స్టేట్‌మెంట్ ఎపుడు రావాలో స్పీకర్‌గారు డిసైడ్ చేస్తారు.

(తెలుగుదేశం సభ్యులు తమ సీట్ల నుంచి లేచి నిలబడ్డారు)

This is not correct. We cannot run the House like this. మీరు లేచి మీ అంశం మీదే పట్టుదలతో టేకప్ చేయమంటే ఎలా? We have to go on to the Motion of Address. This is not correct. This is obstruction of the business of the House. కూర్చోండి మీరు. మనం బీఏసీలో నిర్ణయించిన అజెండా మేరకు పూర్తి చేసుకుందాం. సభను సజావుగా జరపడానికి మీరేమైనా ప్రయత్నం చేస్తున్నారా, అడ్డుపడడానికి మీరు నిర్ణయించుకున్నారా? డిసైడ్ చేయండి.

(అంతరాయం)

మీరు ప్రతిసారి సభను ఇలా అడ్డుకుంటుంటే ఎలా?

శ్రీ వెలగపూడి రామకృష్ణ బాబు(విశాఖపట్నం ఈస్ట్)ః ఏడు నెలల నుంచి వారికి జీతాలు రావడంలేదు. బకాయిలు ఉన్నాయి.

శ్రీ గాలి ముద్దుకృష్ణమనాయుడు ః మైక్ ఇవ్వండి.

MR.DEPUTY SPEAKER : This is not correct. Will you listen to what I am saying? మీ సమస్యకు ప్రాధాన్యత ఉందనే గదా స్పీకర్‌గారు చెప్పారు. మీరు కూర్చోండి. Hon'ble Speaker will decide the time. I will get back to you. I will give you the information.

(అంతరాయం)

డా.ఎస్.శైలజానాథ్ ః తెలుగుదేశం పార్టీ సభ్యులు సంయమనం పాటించాలి. నీటి గన్నులతో, గుర్రాలతో తొక్కించిన ఘనత వారిది. వీరికి అంగ్‌వాడీ వర్కర్ల మీద ప్రేమ కాదు. చంద్రబాబు నాయుడుగారు వారికి వార్నింగ్ ఇచ్చి వెళ్లారు.

(అంతరాయం)

మేం అనుకుంటే సభ నడవదని చూపించడానికి చంద్రబాబు నాయుడుగారు వీరిని పంపించారు. దయచేసి వారిని కంట్రోల్ చేయండి.

(అంతరాయం)

అంగన్‌వాడీ కార్యకర్తలను గతంలో వారు గుర్రాలతో తొక్కించారు. చంద్రబాబునాయుడు గారి మెచ్చుకోలు కావాలని తెలుగుదేశం సభ్యులు అనుకుంటున్నారు. మీరు కూర్చోండి. అధ్యక్షా, ఈరోజు మీరు నాకు ఒక గొప్ప అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

(తెలుగుదేశం సభ్యులు పోడియం వద్దకు వచ్చారు)

గవర్నర్‌గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై ప్రసంగించే అవకాశం నాకు ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

(తెలుగుదేశం సభ్యులు పోడియం వద్ద నిలబడి గౌరవ డిప్యూటీ స్పీకర్‌తో వాగ్వాదానికి దిగారు)

(అంతరాయం)

MR.DEPUTY SPEAKER : You have made it a habit. మీరు ఒక్క నిమిషం వినండి. మీరు లేవనెత్తిన అంశానికి ప్రాధాన్యత ఉందని గమనించి స్పీకర్‌గారు ప్రభుత్వంనుంచి స్టేట్‌మెంట్ ఇప్పిస్తానని మాట ఇచ్చారు. ఇంకా ఏమిటి? You don't want the House to run. సభ జరుపుకోవాలని లేదా? మీకు ఎవరికీ బాధ్యత లేదా? స్టేట్‌మెంట్ కావాలంటే సభ జరగాలి కదా! మీరిలా ప్రవర్తిస్తుంటే ఎలా? ప్రభుత్వం స్టేట్‌మెంట్ ఇవ్వాలంటే సభ జరగాలి కదా! సభను జరగకుండా చేస్తే స్టేట్‌మెంట్ ఎలా వస్తుంది? What is this? మనం ఎక్కడికి పోతున్నాం? ఈ విధంగా సభ జరగకుంటే ఎలా చెప్పండి.

(తెలుగుదేశం సభ్యులు పోడియం వద్ద నిలబడి గౌరవ డిప్యూటీ స్పీకర్‌తో వాగ్వివాదం చేయసాగారు)

You don't want the business to go on. There is nothing anybody can do. I am requesting you again. మీరు అడిగిందే స్టేట్‌మెంట్ ఇవ్వాలని. స్టేట్‌మెంట్ ఇవ్వాలంటే సభ జరగాలి కదా. సభ జరగకుండా చేస్తే ఎలా?

శ్రీ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ (పొన్నూరు) : ఒక్క అవకాశం ఇవ్వండి.

MR.DEPUTY SPEAKER : Please go back to your seats. అసలు సభా మర్యాదలు, సభా గౌరవాలు, సభను ఏవిధంగా నడుపుకోవాలనే ఫీలింగ్ మీకు లేకపోతే ఎలా? What is this?

(Interruptions)

This is not correct. మీరు ఒక్క నిమిషం కూర్చొని వినండి. ముందుగా నిర్ణయించిన అజెండా ప్రకారం సభను నడుపుకోకపోతే ఎలా? మీమీద నేనేమీ కామెంట్ చేయలేదు. దయచేసి కూర్చోండి.

మ.12.50

డా.కె.రోశయ్య : అధ్యక్షా, ఒక్క మాట. శశిధర్‌రెడ్డి గారు మాట్లాడుతూ ముగిస్తున్న సమయంలో చంద్రశేఖర్‌రెడ్డి గారు "స్టేట్‌మెంట్ ఉదయం చేస్తామని అన్నారు" అని ప్రస్తావన చేయడానికి ప్రయత్నం చేశారు. సరే in between తమరు అనుమతించారు, వారు అడిగారు. సార్, ఇప్పుడు స్టేట్‌మెంట్ చేస్తారు అని స్పీకర్ గారు చెప్పిన తరువాత గవర్నమెంట్ చేయకుండా ఉంటుందనే సందేహం వారికి అక్కరలేదు. ఒకటి హోమ్ మినిస్టర్ గారు ఇక్కడ లేరు, కౌన్సిల్‌లో ఉన్నారు. రెండు పర్టిక్యులర్ డిపార్టుమెంటుకు సంబంధించిన వాళ్లు అందరూ కలిసి తయారు చేయాలి. ప్రభుత్వం ఒక స్టేట్‌మెంట్ చేస్తామన్న తరువాత, సభకు హామీ ఇచ్చిన తరువాత, స్పీకర్ గారు ఎనౌన్స్ చేసిన తరువాత వెనక్కు వెళ్లే ప్రశ్నే లేదు. అయితే టైముకి సంబంధించినంత వరకు మీకు ఆదుర్దా ఉంటే మరలా కబురు పెడతాను. దయచేసి అర్థం చేసుకోండి. ఒక డిపార్టుమెంటు కాదు, రెండు డిపార్టుమెంటులు కలిపి ఆఫీసర్లు కూర్చొని తయారు చేయవలసి ఉంది. నేను అందర్నీ ఏమని ప్రార్థిస్తున్నానంటే మన సభలోనే మనం నిబంధనలను, ఒకరి పట్ల ఒకరికి ఉండవలసిన గౌరవం లేకుండా నడచుకుంటే బయటి ప్రజలు మనల్ని చూచి ఏమనుకుంటారు?

శ్రీ రావుల చంద్రశేఖర్ రెడ్డి : మేము ఇప్పుడు ఏమన్నాము?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : దయచేసి కూర్చోండి. ముఖ్యమంత్రి గారు మాట్లాడుతున్నారు, దయచేసి కాసేపు వినండి. ముఖ్యమంత్రి గారు చెప్పేది వినండి.

డా.కె.రోశయ్య : అధ్యక్షా, మేము ఏమన్నామని వారు అంటున్నారు. నేను మీరేమని అన్నారని కూడా నేను అనలేదు. సభను మనమందరం సజావుగా నిబంధనలకు అనుగుణంగా నడుపుకుందామని అంటున్నాను. దానికి మీరెందుకు ఉలిక్కి పడతారు? చంద్రశేఖర్‌రెడ్డి గారు అనుభవజ్ఞులు. వారికి అపారమైన అనుభవం ఉంది. వారు ఒక మాట అడిగారు. స్పీకర్ గారు అనుమతించారు. దానికి తోడ్పాటుగా ఇంత మంది పోడియం దగ్గరకు వచ్చి మేమన్నామని అంటే ఎట్లాగండి? ఇది పద్ధతి కాదు. దయచేసి పేషెంట్‌గా ఉండండి. వారికి కబురు పెడతాను. Statement will be made. స్టేట్‌మెంట్ ప్రిపేర్ కాగానే there is no question of going back. Statement will be made.

(ఆ సందర్భంలో తెలుగుదేశం పార్టీ సభ్యులు ఈరోజే స్టేట్‌మెంట్ ఇప్పించాలని కోరసాగారు)

సార్, వారు చాలా కాలం ప్రభుత్వాన్ని నడిపారు. రెండు డిపార్టుమెంట్లు కలిపి మాట్లాడుకొని ప్రిపేర్ చేయాలని చెప్పాను.

## గవర్నరు ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ (కొనసాగింపు)

డా.ఎస్.శైలజానాథ్ : అధ్యక్షా, దయచేసి గవర్నర్ గారి ప్రసంగంపై ధన్యవాదాలు తెలపడానికి నాకు అవకాశం ఇవ్వమని కోరుతున్నాను. ఇప్పటి ప్రభుత్వం మన ముందు పెట్టిన గవర్నర్ ప్రసంగంలో నిర్భయంగా, నిజాయితీగా వాస్తవికమైన పరిస్థితిలో ఉన్న అంశాలను పొందుపరుస్తూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజానీకానికి గవర్నర్ గారు సందేశమిచ్చారు. అట్లాగే ఏ మాయ మాటలు చెప్పడానికి ప్రయత్నం చేయలేదు. ఈ రాష్ట్రంలో ఏమి జరుగుతున్నది? ఈ రాష్ట్రంలో నిజమైన స్టేక్ హోల్డర్లైన, అంతిమ ప్రభువులైన ప్రజలకు వాస్తవ విషయాలు చెప్పే ఒక ప్రయత్నం. అట్లాగే ఇంత కాలం దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి గారు, అలాగే పరిపాలన దక్షత కలిగిన ప్రస్తుత ముఖ్యమంత్రి డా.కె.రోశయ్య గారి ప్రభుత్వమైన తమ (గవర్నర్) ప్రభుత్వంలో ఈ రాష్ట్ర ప్రజానీకానికి అందిస్తున్న వివిధ అభివృద్ధి పథకాలు దానితోపాటుగా కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ నమ్మే సంక్షేమ పథకాల్ని కూడా చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది.

అధ్యక్షా, రెండు, మూడు అంశాల్ని మనం పరిశీలిస్తే ఇంత స్పష్టంగా చెప్పడం ఎవరికీ చేత కాదు. మరొక్కసారి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం, డా.రోశయ్య గారి నాయకత్వంలో పనిచేస్తున్న ఈరోజుల్లో దానికి అధిపతైన గవర్నర్ గారు చెప్పిన మాటల్ని మనం ఒకసారి విందాం. 'నా ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల సంక్షేమానికి కట్టుబడి ఉందని'' అత్యంత సుస్పష్టంగా ప్రకటించి ముందుకు సాగుతున్న ఈ ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ యొక్క దశాబ్దాల భావజాలంలో నుంచి ముందుకు సాగుతుందని చెప్పడానికి నేను గర్వ పడుతున్నాను. ఈరోజు ఏఅంశమైనా పరిశీలించుకోవచ్చు. సాధారణంగా కొంత మంది చాలా గొప్పలు చెప్పుకొని మాట్లాడుతుంటారు. గత కాలం అంతా ఆర్థికాభివృద్ధి చాలా గణనీయంగా పెరిగిన పరిస్థితి ఉంది. 2004 సంవత్సరానికి ముందు 3 శాతం దరిదాపుల్లో ఉన్న ఈ రాష్ట్ర ఆర్థికాభివృద్ధి అటు తరువాత రాజశేఖర్‌రెడ్డి గారి హయాంలో అది 10 శాతానికి పెరిగిన సంగతిని మనం గుర్తుకు తెచ్చుకుందాం. అంతేకాకుండా కష్టం వచ్చినప్పుడు, ఈ రాష్ట్రంలో ప్రతికూలమైన పరిస్థితులు ఏర్పడినప్పుడు 5.5శాతానికి తగ్గినట్లు చెప్పిన విషయాన్ని కూడా మనం గుర్తుకు చేసుకుందాం. అంతే కాకుండా తరచూ అప్పులకు వెళ్లిన మీ చేత (తెలుగుదేశం ప్రభుత్వం) ఆర్థిక నిర్వహణ విషయాన్ని చెప్పించుకోవలసిన అగత్యం నాడూ కాంగ్రెస్ పార్టీకి లేదు, ఈరోజూ లేదు, వచ్చే కాలంలో కూడా ఉండదు. దానికి సూచికగానే ఈ జరుగుతున్న అభివృద్ధి సూచిక 7.5 శాతానికి పెరుగుతున్న విషయాన్ని కూడా గుర్తు పెట్టుకోమని కోరుతున్నాను.

ఈరోజున ప్రకృతి విలయ తాండవం చేసినప్పుడు, [illegible] తో ఈ రాష్ట్రం కరువుతో ఒకవైపు, వరదలతో ఒకవైపు బాధపడిన సంగతిని కూడా గుర్తు పెట్టుకోమని కోరుతున్నాను. బహుశా తెలుగుదేశం పార్టీ వాళ్లకు కరువులు కాటకాలతో, వరదలతో ఈ రాష్ట్రం బాధపడుతుంటే వారికేమన్నా ఆనందం వేసిందేమో కానీ మాకు మాత్రం ఆనందం లేదు.

(ఈ సందర్భంలో తెలుగుదేశం పార్టీ సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేశారు)

ఇట్లా అయితే కష్టం. వాళ్లకేమన్నా ఆనందం వేసిందేమో కానీ మాకయితే అది అత్యంత క్లిష్టమైన పరిస్థితి. అటువంటి క్లిష్టమైన పరిస్థితుల్లో రాష్ట్ర ప్రజల్ని కాపాడవలసిన గురుతర బాధ్యత మరచిపోని పరిపాలన దక్షత కలిగిన కాంగ్రెస్ పార్టీ, రోశయ్య గారి నాయకత్వంలో ఏ విధంగా ఎదుర్కొన్నామో ఈ రాష్ట్ర ప్రజానీకానికి తెలుసు.

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే సభకు అంతరాయం)

ఎవరూ ఉలిక్కి పడవలసిన పని లేదు. నేను ఉన్న విషయం చెప్పాను. ఉదాహరణకు కరువు వస్తే మేము ఇన్‌పుట్ సబ్సిడీ ఇస్తాము. కరువు వస్తే వందల కోట్ల ఇన్సూరెన్స్ తెచ్చి ఇచ్చే వాళ్లము మేము. కరువు వస్తే ప్రజలకు తోడుగా ఉండే వాళ్లము మేము. కరువు వస్తే మోనోక్రోటోఫాస్ ఇచ్చి ఆగమని చెప్పేవాళ్లు మీరు. కాబట్టి దయచేసి వాళ్లను కొంచెం సంయమనం పాటించమని నేను కోరుకుంటున్నాను. నేను సబ్జెక్ట్‌కి వస్తున్నాను. వ్యవసాయం గురించి మాట్లాడుతున్నాను, వినమని కోరుతున్నాను. కేవలం వ్యవసాయం గురించే మాట్లాడుకుందాం. చాలా ధైర్యంగా చెప్పుకోవచ్చు. ఒక్కసారి వ్యవసాయ సూచికలను ఇంత కష్టకాలంలో కూడా గమనించమని కోరుతున్నాను.

మ.1.00

అధ్యక్షా, ఈ రోజున ఈ కరువు కాటకాల్లో ఉత్పత్తులు తగ్గే పరిస్థితి వుంది గాని మీ కాలంలో వున్నంత అధమాదమ పరిస్థితిలోకి మాత్రం వెళ్లడం లేదనే విషయాన్ని కూడా గుర్తుపెట్టుకోమని నేను కోరుతున్నాను. ఈ రోజుకు కూడా ఆహార ధాన్యాల జాతీయ వృద్ధి రేటులో ఆంధ్రప్రదేశ్‌కు గణనీయమైన స్థానం వుందనే విషయాన్ని గుర్తుపెట్టుకోమని కోరుతున్నాను. ఒక మూడేళ్ల క్రితం వరకూ కూడా 8.9 శాతంగా వున్న ఒక సూచికను కూడా గుర్తుపెట్టుకోమని నేను కోరుతున్నాను. అగ్రికల్చర్‌లో టార్గెట్టే 4 శాతం అయితే, ఆంధ్రప్రదేశ్‌లో అది ఇప్పటికే 6.4 శాతం వున్న విషయాన్ని గుర్తుపెట్టుకోమని

కోరుతున్నాను. కానీ, ఎక్కడైనా మనం మాట్లాడుకోవచ్చు. ఇచ్చే ఇన్‌పుట్ సబ్సిడీలు కావచ్చు, సీడ్స్ కావచ్చు, వివిధ అంశాలపైన సబ్సిడీ కావచ్చు, రైతులకిచ్చిన రుణాలు కావచ్చు, లేకపోతే రూ.12 వేల కోట్లు అప్పులు మాఫీ చేసిన ఘనత కావచ్చు, అప్పులు మాఫీ కాని వాళ్లకి రూ.5 వేల చొప్పున ఇచ్చిన 36 లక్షల మంది బెనిఫిషరీలు కావచ్చు, ఎక్కడైనా మీతో మాట్లాడటానికి సిద్ధంగా వున్నామని మీ ద్వారా తెలియజేస్తున్నాను.

(ప్రధాన ప్రతిపక్ష సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేయసాగారు)

వినండీ.. ఈ రాష్ట్ర ప్రభుత్వం.. ఏ మూలైనా సరే మీరు, మాతో పోటీపడటానికి మాత్రం ప్రయత్నం చేయవద్దని నేను కోరుతున్నాను అధ్యక్షా. చివరికి గిట్టుబాటు ధరలు కూడా.. సరే పోల్చుకోండి. ప్రధాన ప్రతిపక్ష నాయకులందరినీ కోరుతున్నాను. ఒకసారి పోల్చుకోండి. మీ కాలంలో వున్న పరిస్థితి ఏది, ఈ రోజు వున్న పరిస్థితి ఏది? నేను పండగ అని మాట్లాడను గాని, ఒకసారి వరి పండించిన రైతుని అడగండి చెబుతాడు కాంగ్రెస్ పార్టీ గొప్పతనం.. కాంగ్రెస్ పార్టీ నాయకత్వం గొప్పతనం, స్వర్గీయ డా. వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి గారి గొప్పతనం, ప్రస్తుత ముఖ్యమంత్రి రోశయ్య గారి గొప్పతనం తెలుసుకోమని చెబుతున్నానే తప్ప నేనేం మాట్లాడటం లేదు. అధ్యక్షా..

(ఈ సందర్భంలో తెలుగుదేశం పార్టీ గౌరవ సభ్యులు శ్రీ డి. నరేంద్ర కుమార్ గారు తమ స్థానం నుండి స్పీకర్ సార్ అంటూ మాట్లాడేందుకు అవకాశమివ్వాలని గౌరవ ఉపసభాపతిని అభ్యర్థించసాగారు)

ఇక నరేంద్ర గారు కరువు గురించి మాట్లాడదామా, వరద గురించి మాట్లాడదామా? వరద అనే కార్యక్రమాన్ని ఈ ప్రభుత్వం ఎంత ఎఫెక్టివ్‌గా డీల్ చేసిందో ఒక్కసారి గమనించమని కోరుతున్నాను. కాస్త మెచ్చుకోండి. కష్టకాలంలో ఈ ప్రజానీకాన్ని బయటకు వేసినవాళ్లం. వాళ్ల ఆశలకు, ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేసిన వాళ్లం. పది వేల సంవత్సరాలకు ఒకసారి దాదాపు గంటకు 25 లక్షల క్యూసెక్కులు, దాదాపు 25 గంటలు కంటిన్యూయెస్‌గా అంత పెద్ద వరద వస్తే కూడా ఆ వరదను ట్యాకిల్ చేసిన పరిస్థితిని గమనించమని కోరుతున్నాను. చిన్న మెచ్చుకోలు.. చిన్న మెప్పుదల.. వూరికే కేకలు పెట్టొద్దని నేను కోరుకుంటున్నాను.

(ప్రధాన ప్రతిపక్ష సభ్యుల నుంచి అభ్యంతరాలు)

సరే.. ఏడ్చుడం అన్నది ఎవరికీ మంచిది కాదు కాబట్టి, ఏడుపు గురించి నేను మాట్లాడటం లేదు. కాబట్టి, అధ్యక్షా అనేక విషయాలు మాట్లాడుకోవచ్చు. ఈ ఆంధ్రప్రదేశ్‌లో ఏవైతే సంస్కరణల పేరు మీద మానవత్వాన్ని మరచిపోయి, వ్యవసాయ రంగాన్ని ఆఖరి పేజీల్లో దాచిపెట్టిన కాలం నుండి దాన్ని

బయటకు తెచ్చి ఈ రోజున అత్యంత స్పష్టంగా 36 శాతం వ్యవసాయాదాయం కలిగిన రాష్ట్రాల్లో ఒక రాష్ట్రంగా నిలిపిన ఘనత ఈ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానిది. రోశయ్య ప్రభుత్వానిది, అట్లాగే గవర్నర్ నరసింహన్ గారి ప్రభుత్వానిది, దివంగత నాయకుడు డా. వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి గారి ఆశీస్సులతో, ఆయన స్ఫూర్తితో.. అధ్యక్షా, కావాలంటే ఈ రోజున లెక్కలు చూసుకోండి. ఈ రోజున దేశంలో, అదే నేషనల్ యావరేజ్ దాదాపు దేశాభివృద్ధిలో పదిహేను శాతం వుంటే, ఈ రోజు మన రాష్ట్రంలో వ్యవసాయం ద్వారా 23.89 శాతం సాధించారనే విషయం కూడా గుర్తుపెట్టుకోవాలని కోరుతున్నాను.

అధ్యక్షా, లెక్కల్లోకి పోను గాని, కౌలుదారులకు అప్పులిచ్చిన వాళ్లం మేమే, ఈ ప్రభుత్వమే. మర్చిపోవద్దండీ. కౌలుదారులకు హక్కులు, అప్పులిచ్చిన ప్రభుత్వమేదైనా వుందంటే కేవలం డా. వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి గారి స్ఫూర్తితో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తప్ప ఇంకొకటి కాదనే విషయాన్ని గుర్తుపెట్టుకోమని కోరుతున్నాను. ఎక్కువ భయపడమాకండి.

(ఈ సందర్భంలో తెలుగుదేశం పార్టీ గౌరవ సభ్యులు శ్రీ బి.కె. పార్థసారధి గారు ‘మాకేం భయం లేదు’ అని అనసాగారు)

మా అన్న పార్థసారధి గారికి భయముండదు గాని.. అధ్యక్షా, ఇట్లా చెప్పుకుంటూ పోవచ్చు. ఇంత గొప్ప ప్రభుత్వమిది. ఇన్ని చేసినప్పటికీ కూడా కష్టమొచ్చింది, కష్టకాలంలో వున్నాం. ఈ కష్టకాలంలో ఆర్థికాభివృద్ధి కుంటుపడుతోంది, దీని కోసం కష్టపడాలి. కష్టపడి పని చేసి ఈ రాష్ట్రంలో వున్న అనేక అంశాలను కాపాడుకోవాలని, నిర్ద్వంద్వంగా, నిర్మొహమాటంగా వాస్తవ దృష్టితో ఆ వాస్తవాన్ని ఈ సభ ద్వారా ప్రజానీకానికి తెలిపిన నిజాయితీ కలిగిన ప్రభుత్వమని నేను తెలియజేస్తున్నాను. అధ్యక్షా, అంతేగాకుండా ఈ రోజున.. ఇవన్నీ ఇష్టముండదు అధ్యక్షా మిత్రులందరికీ. ఎందుకంటే, ఇవన్నీ మర్చిపోయిన అంశాలు వాళ్లకి. సంస్కరణల ముసుగులో మనుషుల్ని, మానవీయ సంబంధాల్ని, మానవ అవసరాలను కూడా పక్కకు తోసిపెట్టి, మిషన్లను, కంప్యూటర్లను, టూరిస్టులను నమ్ముకున్న సిద్ధాంతం వాళ్లది, వాళ్లకివన్నీ అర్థం కావు..

(ప్రధాన ప్రతిపక్ష సభ్యుల నుంచి అభ్యంతరాలు)

అధ్యక్షా, don’t forget it. ఏ రోజు కూడా మనుషుల్ని నమ్మని ప్రభుత్వాలు మీవి. మనుషుల గురించి ఆలోచించని ప్రభుత్వాలు మీవి. మర్చిపోకండి. అధ్యక్షా, అటు తరువాత 1995 నుండి 2004 వరకు జరిగిన ఒక ఘోర అమానవీయమైన పరిపాలన తరువాత సంక్షేమ రంగాన్ని ఉద్ధరించిన, దానికి

గుర్తింపు తెచ్చిన, ఈ ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు పాటుపడిన ఈ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తరపున..

(హాస్టల్స్ లేవు అని తెలుగుదేశం పార్టీ గౌరవ సభ్యులు అనసాగారు)

వాస్తవమే! తమరి హయాంలో ఒక్క హాస్టల్ పెంచలా, పది రూపాయల ఫీజు పెంచలా, లేకపోతే ఇంకేం చేసారని చెప్పుకోవాలి. చివరికి బట్టల జతలు పెంచలేదు. ఎందుకు మాట్లాడతారు మీరు? మాట్లాడటానికి మీకేం హక్కు లేదు. ఇప్పుడు కాదు.. ఇంకొక పదిసార్లు ఓడిపోయినా సరే మీరు ఈ రాష్ట్ర ప్రజానీకానికి చేసిన పాప పరిష్కారం మాత్రం కాదన్న విషయాన్ని ఇక్కడ చెప్పాలనుకుంటున్నాను. మాట్లాడండి లెక్కలేందో, మీ టైంలో వున్న హాస్టల్ డబ్బులేందో, ఎంతమంది పిల్లలకి ఇచ్చారో? కనీసం విద్య పట్ల సరైన ధృక్పథం లేకుండా పరిపాలించిన పరిపాలన మీది. గుర్తుపెట్టుకోమని కోరుతున్నాను. అధ్యక్షా, ఈ రోజున ఈ ప్రభుత్వానికి విద్యపట్ల వున్న కన్‌సర్న్‌ని పరిశీలించాలని కోరుతున్నాను. ఈ రోజున మైనారిటీ వర్గాలు, వెనుకబడిన వర్గాలు, ఎస్సీ, ఎస్టీలు, మహిళలు వీళ్ళందరి యొక్క ధైర్యం, వీళ్ళందరి యొక్క శక్తి చదువులోనే వుందని గుర్తించిన ప్రభుత్వమిది. గమనించమని నేను కోరుతున్నాను. ఆ గుర్తింపులోనుండే ఈ రోజు దాదాపు అన్ని జిల్లాల్లో కూడా యూనివర్సిటీలు వుండాలని నిర్ణయించుకున్న ప్రభుత్వమిది. ఇప్పటికే 18 కొత్త యూనివర్సిటీలను ప్రారంభించిన ప్రభుత్వమిది. లెక్కలు చూసుకోండి. మీ మీ జిల్లాల్లో పోయి యూనివర్సిటీలను చూసిరండి. కనీసం ప్రజలన్నా సంతోషపడతారు. కస్తూర్బా విశ్వవిద్యాలయాల పేరిట గాని, కొత్త డిగ్రీ కాలేజీలు గాని, కొత్త జూనియర్ కాలేజీలు గాని, పాలిటెక్నిక్‌లు గాని,చివరికి కాన్‌స్టిట్యూయెన్సీకి ఒక్కొక్క ఐటిఐని ఇవ్వాలన్న గొప్ప ప్రభుత్వమిది. గుర్తుపెట్టుకోమని కోరుతున్నాను. ఏదీ తమరి లెక్కలు ఒక్కసారి చెప్పండి ! విందాం. జనాలు చూస్తారు. మీ గొప్పతనముంటే మీక్కూడా జేజేలు పలుకుతారు. లేదు.. మీ దగ్గరేది కూడా. ఉన్న దాంట్లో లొసుగులు వెతకడం, వీలు కాకపోతే బెదిరించడం, బ్లాక్ మెయిల్ చేయడం తప్ప.. మీకు ఇంకేది చేత కాదనే విషయాన్ని స్పష్టంగా చెప్పాలనుకుంటున్నాను. అధ్యక్షా, ఈ రోజున...

(ప్రధాన ప్రతిపక్ష సభ్యుల నుంచి అభ్యంతరాలు)

కాసేపు వినమని కోరుతున్నాను అధ్యక్షా.. నేనేమీ అబద్దాలు మాట్లాడటం లేదు. నా యొక్క ప్రతి మాటకు కూడా చాలా పుస్తకాల్లో ఆధారాలుంటాయి. వైద్య రంగం గురించి కూడా అధ్యక్షా.. ఈ రోజున 80 శాతం మంది ప్రజానీకానికి ఈ రాష్ట్రంలో ఆరోగ్యాన్ని గ్యారంటీ చేసిన ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమని గుర్తుపెట్టుకోమని కోరుతున్నాను. ఆ ప్రభుత్వానికి నేను ధన్యవాదాలు అర్పిస్తున్నాను. రావచ్చు, మాట్లాడుకుందాం.. అధ్యక్షా, ఈ రోజున వట్టి మాటలు కాదు, 5 లక్షల పైగా శస్త్ర చికిత్సలు

జరిపించిన ప్రభుత్వమిది. చిన్న పిల్లలకు గుండె జబ్బులు వస్తే అవి ఆగిపోకుండా ఆపిన ప్రభుత్వమిది. ఏమాత్రం చేతకానివాడు, ఒక కటిక పేదవాడు చివరికి కార్పోరేట్ వైద్యం పొందే హక్కును, అధికారాన్ని కల్పించిన ప్రభుత్వమిదని తెలియజేస్తున్నాను. అధ్యక్షా, ఎవరికైనా యాక్సిడెంట్ అయితే.. మనలో చాలామంది గౌరవ శాసన సభ్యులు రోడ్డుపై పోతూవుంటే, మన కార్లలో, మన జీపుల్లో యాక్సిడెంట్ అయిన వాళ్లను ఎక్కించుకోమేమో గాని అక్కడినుంచి అందరం ఒకే ఒక ఫోన్ నెంబర్‌కు ఫోన్ చేస్తాం 1 0 8 అని. ఆ ప్రభుత్వమిదని గుర్తుపెట్టుకోవాలని కోరుతున్నాను.

మ.1.10

అధ్యక్షా, ఈ రోజున అనేక అవకతవకలన్నింటినీ నిషేధించి, వాటిని అడ్డుకొని, ప్రజా ఆరోగ్య రంగాన్ని స్థిరస్థాయిగా, ప్రజా ఆరోగ్య రంగాన్ని సామాన్య ప్రజానీకం ఇంటి దగ్గరకు పంపిన, పంపిస్తున్న ప్రభుత్వం ఇది. కావాలంటే 104కి ఫోన్ చేసుకోండి, మీకు (ప్రధాన ప్రతిపక్ష సభ్యులను ఉద్దేశించి) సమాధానం వస్తుంది.

(అంతరాయం)

ఇబ్బంది ఏమి లేదు. గత ఎన్నికల్లో 108 వెహికల్ తిరిగితే ఓట్లు ఎక్కడికో పోతాయని, కోర్టుకెళ్లి నాయకుల బొమ్మ మీద పేపర్లు అంటించిన వాళ్లు మీరు (ప్రధాన ప్రతిపక్ష సభ్యులను ఉద్దేశించి) మర్చిపోతే ఎట్లా!

శ్రీ రావుల చంద్రశేఖర్ రెడ్డి (మైక్ లేకుండా) ః పాయింట్ ఆఫ్ ఆర్డర్ సార్..

డా.ఎస్.శైలజానాద్ ః మీ గుండెల్లో.. మీ గుండెల్లో.. 108 సైరన్ వినబడితే మీ గుండెల్లో రైళ్లు పరిగెడతాయనేది వాస్తవం కాదా! అని కూడా అడుగుతున్నాను. ఈరోజున ఈ రాష్ట్ర అభివృద్ధిని నికరంగా నిజాయితీగా, త్రికరణశుద్ధితో ఆలోచిస్తున్న ప్రభుత్వం ఇది. ఒక్క రంగం కాదు, రాష్ట్రం యొక్క సర్వతోముఖాభివృద్ధికి పారిశ్రామిక రంగం కావచ్చు, వ్యవసాయ రంగం కావచ్చు..

(గౌరవ ప్రధాన ప్రతిపక్ష సభ్యుల నుండి సభకు అంతరాయం)

అరవకండీ.. ఆహార ధాన్యాల ఉత్పత్తి కావచ్చు, పాల ఉత్పత్తి కావచ్చు, చేపల ఉత్పత్తికావచ్చు, మాంసం ఉత్పత్తి కావచ్చు, పాలు, పండ్లు ఏదైనా సరే.. మొదటి, రెండు, మూడవ స్థానాలలో ఈ రాష్ట్రాన్ని నిలబెట్టిన ప్రభుత్వం ఈ ప్రభుత్వం గుర్తుపెట్టుకోమని కోరుతున్నాను.

అధ్యక్షా, ఈ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో కూడా పైన ఉంచడానికి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరుడిగా, ఈ ప్రపంచంలోనే ఒక గొప్ప పేరు సంపాధించి పెట్టడానికి, ఆదాయాన్ని, ఆదాయ వనరుల్ని పెంచి, తద్వారా ఈ రాష్ట్రంలో ఉన్న సగటు మానవుడి జీవితాన్ని ఆనందంగా ఉంచడానికి చేసే కార్యక్రమాలన్నింటినీ కూడా ఈ ప్రజలు గమనిస్తున్నారు. మీకు అనుమానముందా? (ప్రధాన ప్రతిపక్ష సభ్యులను ఉద్దేశించి) మీ కాలంలో వచ్చిన విదేశీ పెట్టుబడులెన్ని? మీరు పెట్టిన ఫ్యాక్టరీలెన్ని? మీ కాలంలో మీరు కల్పించిన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఎంత? రండీ.. ఎన్ని విమానాశ్రయాలు కట్టారు మీరు? ఎన్ని సీ-పోర్టులు కట్టారు? ఎన్ని రోడ్లు వేశారు? మాట్లాడుదాం. రండీ..

(గౌరవ ప్రధాన ప్రతిపక్ష సభ్యుల నుండి సభకు అంతరాయం)

గనుక ఈ రాష్ట్రం యొక్క సర్వతోముఖాభివృద్ధికి ... I am not yielding to anybody. ఈ రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి, ఉన్న అన్ని అవకాశాలను, అన్ని రంగాలను, వాస్తవ దృష్టితో, నిజాయితీగా పరిశీలించి, పరిశోధించి, ఈ రాష్ట్ర ప్రజల అవసరాలకు అనుగుణంగా మార్పు చెందించి, పరిపాలించిన ప్రభుత్వానికి నేను ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ రావుల చంద్రశేఖర్ రెడ్డి (మైక్ లేకుండా) : పాయింట్ ఆఫ్ ఆర్డర్ సార్..

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : ఒక్క నిమిషం శైలజానాద్‌గారు.. ఎస్.. చంద్రశేఖర్ రెడ్డిగారూ..what is your point of order?

శ్రీ రావుల చంద్రశేఖర్ రెడ్డి : అధ్యక్షా, మామూలుగా గవర్నర్‌గారు అసెంబ్లీలో ఆర్టికల్ 176 క్రింద ప్రసంగం చేస్తారు. దానికి ధన్యవాదాలు ఒకరు ప్రతిపాధిస్తారు, ఒకరు దానికి మద్దతు తెలుపుతారు. ఇక్కడ శైలజానాద్‌గారి స్పీచ్ ఏమిటంటే.. గవర్నర్‌గారి అడ్రస్, పాలసీ డాక్యుమెంట్ ఆఫ్ ది గవర్న్‌మెంట్. ఆ పాలసీ ఏమిటి సార్.. మమ్ములను అభిశంసించే పాలసీనా సార్.. మేం ఇప్పటిదాక మాట్లాడనేలేదు.

MR.DEPUTY SPEAKER: What is your Point of Order?

SRI RAVULA CHANDRASEKHAR REDDY: Under 342 what is the business before the House? Motion of the thanks to the Governer's address. ఇవ్వాళ హౌస్ ముందున్న బిజినెస్ ఏమిటి సార్? గవర్నర్‌గారికి ధన్యవాదాలు తెల్పాలి. ఒక్క సెంటెన్స్ కూడా గవర్నర్ గారి ప్రసంగం జోలికి పోకుండా, శైలజానాద్‌గారు.. చాలా జాగ్రత్తలు తీసుకున్నారు. I must appreciate

him. అప్పుడప్పుడు ఒక్కసారి గవర్నర్ గారిని కూడా తీసుకొని.. ఆయన స్పీచ్ అంతా చూస్తే, మేం ఒక్కళ్లం కూడా మాట్లాడలేదు. ఒక్క మాట కూడా ఆన్ రికార్డ్ ఇప్పటివరకు చెప్పలేదు.

MR.DEPUTY SPEAKER: It allows wide range of issues that can be brought to the notice of the House.

శ్రీ రావుల చంద్రశేఖర్ రెడ్డి : ఐ అగ్రీ సార్.. మీరు రూలింగ్ ఇస్తారు. నేను ఆయనకు సవినయంగా విజ్ఞప్తి చేస్తున్నాను. మేం ఇప్పటివరకు మాట్లాడలేదు. మీరే రెండవ స్పీకర్‌గా ఉన్నారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : మీ పార్టీకి అవకాశం వచ్చినపుడు తప్పకుండా మీరు కూడా ప్రస్తావించండి.

శ్రీ రావుల చంద్రశేఖర్ రెడ్డి : ఆరేళ్ల క్రిందటి ప్రభుత్వం మీద ఇవ్వాళ ఆయన అవిశ్వాసం పెడుతున్నాడు.

డా.ఎస్.శైలజానాద్ : అధ్యక్షా, నేను మాట్లాడేటప్పుడు అడ్డుపడితే, ఇట్లాగే మాట్లాడతాను. నేను మాట్లాడేది ప్రశాంతంగా వినమనండి. తరువాత వారిని కూడా మాట్లాడమని చెప్పండి. పెద్దలు గుర్తుపెట్టుకోవాలి. పుస్తకాలు చదవడం ద్వారా మీకు బహుశా సమాచారం రావచ్చు, జ్ఞానం మాత్రం రాదు. జ్ఞానాన్ని మీరు పొందాలంటే సత్యాన్ని తెలుసుకోవాల్సిందే. సత్యాన్ని తెలుసుకునే ప్రయత్నం చేయమని నేను కోరుతున్నాను.

(గౌరవ ప్రధాన ప్రతిపక్ష సభ్యుల నుండి సభకు అంతరాయం)

సత్యమిది ఈరోజున ... అంత ఘనమైన ప్రభుత్వానికి.. అంత ఘనమైన పరిపాలనా .. ఉదాహరణకు దాదాపు 2.7 మిలియన్ రోగుల్ని పరీక్షించి, దాదాపు 5 లక్షలకు పైగా ఆపరేషన్లు చేపించి, ఈరోజుకి 752 అబులెన్స్‌లతో ఈరాష్ట్ర ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతున్న ఘనమైన ప్రభుత్వానికి ధన్యవాదాలు తెల్పడానికి నాకు అవకాశం లేకపోతే ఎట్లా.. ధన్యవాదాలు తెల్పుతున్నాను. అంతకంటే ఏదీ కాదు. (ప్రధాన ప్రతిపక్ష సభ్యులను ఉద్దేశించి) వారు మాట్లాడుకుంటే వారివైపు చూడాల్సిన అవసరం కూడా నాకులేదు. ఎందుకంటే, చూడటానికి అంత అవసరం లేదు అక్కడ. నేర్చుకోవడానికి నాకేమి మిగలలేదు అక్కడ కాబట్టి..

(అంతరాయం)

ఈరోజున విశాలమైన ఈ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అనేక ఖనిజాలున్నాయి, అనేకమైన న్యాచురల్ రిసోర్సెస్ ఉన్నాయి. వాటన్నింటినీ కూడా మదింపు చేసుకొని, వాటి ఫలితాలను ఈ రాష్ట్ర ప్రజానీకానికి అందిస్తున్న ప్రక్రియ. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ చేయడం కోసం, రోడ్లుకావచ్చు, సీ-పోర్టులు కావచ్చు, ఎయిర్‌పోర్టులుకావచ్చు వాటిని డెవలప్ చేసిన ప్రభుత్వం దానికోసం ఈ ప్రభుత్వానికి, గవర్నర్‌గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

(అంతరాయం)

అంతేకాదు, అరుపులొద్దు.. అరుపులు తప్ప అక్కడింకేమి లేని పరిస్థితి. అంతెందుకు, మొన్న వరద సహాయాన్ని లెక్కిద్దాం.. వరద సహాయం విషయంలో వీళ్లంతా ఏమి చేశారు? వరద సహాయాన్ని మేం పెంచాం. మృతిచెందితే ఎక్స్‌గ్రేషియాగా దాదాపు రూ.2 లక్షలను ఒక్కసారిగా వందశాతం పెంచి అందించిన ప్రభుత్వం ఈ ప్రభుత్వం. అంత మానవత్వం కలిగిన ప్రభుత్వం ఈ ప్రభుత్వం. ఎక్కడైన ముట్టుకోడానికి ప్రయత్నం చేయకండి.

(అంతరాయం)

దయచేసి గౌరవ ప్రతిపక్ష సభ్యులు మాట్లాడకుండా వినాలని కోరుతున్నాను. ఒక పారదర్శకమైన ప్రభుత్వం. ఇంత గొప్పగా చెప్పడానికి ఎవరికీ ధైర్యం చాలదు. ఆ ధైర్యం కేవలం ఈ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి, ఈ దేశ ప్రజల కోసం ఈ రాష్ట్ర ప్రజల కోసం, బడుగు బలహీన వర్గాలు, ఎస్సీల, ఎస్టీల, మైనారిటీల, మహిళల, భావి-భారత పౌరులైన పిల్లల యొక్క సంక్షేమానికి, త్రికరణశుద్ధిగా దశాబ్దాల కాలంపాటు పనిచేస్తున్నా ఈ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి తప్పా ఇంకెవరికీ కూడా అంత ధైర్యముండదు. ఒక్కసారి వినమని కోరుతున్నాను. గవర్నర్‌గారి మాటల్లోనే.. నా ప్రభుత్వం అన్ని స్థాయిలలోనూ పారదర్శకమైన, స్వచ్ఛమైన, సమర్థవంతమైన పరిపాలనను అందించడానికి పూర్తిగా కట్టుబడి ఉంది. సమగ్రాభివృద్ధి సర్వతోముఖాభివృద్ధి, సమాజంలోని అన్ని వర్గాల వారి సంక్షేమం, రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల అభివృద్దే మా ప్రధాన లక్ష్యం, మా విధానాలు, ప్రాజెక్టులు, కార్యక్రమాలు అన్నింటి ప్రాధాన్యత, అంతా ప్రజల కోసమే, పేద ప్రజల కోసమని చెప్పుకున్న ఘనమైన ప్రభుత్వమని, గమనించమని అందరినీ కోరుతున్నాను. దయచేసి, గవర్నర్ ప్రసంగాన్ని ఘనంగా చాటమని నేను కోరుతున్నాను. ఈరోజున ఏ అంశాన్నైనా పరిశీలించడానికి, ఎక్కడ చూసినా కూడా ఒక రిఫ్లెక్షన్.. ఈరోజున ఒక నాలుగైదు నెలల కాలంలో కరువులు, ఇబ్బందులు వచ్చి ఉండొచ్చు. ఎప్పుడు నెగెటీవ్ మైండ్‌తో ఆలోచించవద్దని, దానిని ప్రక్కకు పెట్టమని కోరుతున్నాను. పోజిటీవ్‌గా చూడమని గౌరవ సభ్యులను కోరుతున్నాను.

ఈరోజున అనేవి విషయాలను మనం చూస్తున్నాం. స్టీల్ రంగం కావచ్చు, పేపర్ రంగం కావచ్చు, ఎరువులు, ఫుడ్ ప్రోసెసింగ్, గ్రానైట్, ఇంజనీరింగ్, జెమ్స్ అండ్ జువెలరీ వంటి రంగాలు, ఈరోజున యువతకి ఉపాధి అవకాశాలను కల్పించేవిగా ఉన్నాయని, ఈ ప్రయత్నాన్ని గుర్తించమని, గౌరవించమని నేను కోరుతున్నాను. నేను ఎక్కువ మాట్లాడదలచుకోలేదు.

అధ్యక్షా, ఇంతకు ముందు గౌరవ సభ్యులు ఏదో పేపర్‌ని చూపించారు. మహిళల గురించి, మహిళాసాధికారిత గురించి, మహిళలే ఈ రాష్ట్రానికి పునాది రాళ్లు అనే దాని గురించి, ఆలోచించి అదొక విధానంగా, అలవాటు చేసుకొని, పరిపాలించిన ప్రభుత్వమని గుర్తించమని కోరుతున్నాను. స్వయంసహాయక బృందాలను కేవలం వాళ్ల ప్రచార బృందాలుగా వాడుకున్న కాలంనుండి స్వయంసహాయక బృందాలను ఈ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో, ఈ రాష్ట్ర ఆర్థిక ప్రగతిలో ప్రధానమైన స్టేక్ హోల్డర్‌గా మార్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని, ఈ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అనుమానం ఎందుకు? పావలావడ్డీ, లక్షలాది రూపాయల అప్పులు, ఈరోజుకి కూడా గ్రామీణ ప్రాంతాలలో ఉన్న ఆర్థిక వ్యవస్థను శాసించగల స్థాయికి అక్కాచెల్లెండ్లను నిలబెట్టిన ఘనత ఈ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానిది. దానికి నేను ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

మ.1.20

అధ్యక్షా, అరవై సంవత్సరాలు పైబడిన వారికి కనీసం రూ.500/- పింఛన్‌ను ఇవ్వాలనే ఉద్దేశ్యంతో అభయహస్తం స్కీమ్ క్రింద ఇవ్వడం జరుగుతున్నది.

(టి.డి.పి సభ్యులు నవ్వుతూ రూ.500/- మాకు ఇస్తున్నారా అని అన్నారు)

డబ్బుల విషయం అనగానే మీకేనని అనుకుంటారయ్యా. డబ్బుల గురించి చెప్పేది ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమం గురించి కాని మీ గురించి కాదు. అభయహస్తం స్కీమ్ క్రింద ఇచ్చే పింఛను కేవలం అమ్మలకు మాత్రమే, మీకు కాదు(తెలుగుదేశం పార్టీ సభ్యులనుద్దేశించి). మీ ఊర్లలో ఎవరైనా అరవై సంవత్సరాలు వయసు నిండి అర్హత కలిగిన అమ్మ వుంటే దయచేసి పంపించండి, డబ్బులు ఇప్పిద్దాం, అంతేకాని దయచేసి మీకు అనుకుంటే మాత్రం అది పొరపాటు. పొరపాటున మీరు(టి.డి.పి సభ్యులనుద్దేశించి) అప్లై చేయకండి. ఒక వేళ మీరు అప్లై చేసేరు, అప్లై చేస్తే కనుక మాకు డబ్బులు ఇంకా రాలేదు అని పేపర్లు పట్టుకుని వస్తే కష్టమౌతుంది.

గ్రామీణ ప్రాంతాలలో అరవై సంవత్సరాలు పనిచేసి వృద్ధాప్యంలో వున్న వారికి పది రూపాయలు కూడా ఇవ్వడానికి ఇబ్బందిపడే కొడుకులున్న కాలమిది. తల్లిదండ్రులను బయటికి నెట్టివేసే కాలమిది. మీ

ప్రభుత్వంలో రూ.75/- ఇవ్వడానికే పదిసార్లు తిప్పి తిప్పి ఇచ్చినట్లు గాకుండా గవర్నమెంట్ ఉద్యోగస్తుని మాదిరిగా వృద్ధులకు రూ.200/-రూపాయలు ఇంటి గడపకు పంపిన ఘనత మా ప్రభుత్వానిదేనని గుర్తు పెట్టుకోవాలని కోరుతున్నాను.

అభయహస్తం అనేది కేవలం స్త్రీలకు చెందినది, అరవై సంవత్సరాలు పూర్తి అయి వుండి, వారు స్వయం సహాయక సభ్యుల బృందంలో సభ్యులుగా వుండాలి. అభయ హస్తం లబ్దిదారులు ఇనిషియల్‌గా కొంత డబ్బు ప్రభుత్వానికి కట్టవలసి వుంటుంది. కాబట్టి వృద్ధాప్యంలో ఉన్న అమ్మల గురించి గొప్పగా ఆలోచించిన ఘనత మా ప్రభుత్వానిదే. వృద్ధాప్యంలో వారి జీవనానికి ఒక గ్యారంటీనిచ్చిన ఈ ప్రభుత్వాన్ని నేను గౌరవిస్తున్నాను, బలపరుస్తున్నాను.

మీ పాలనా కాలంలో(టి.డి.పి ని ఉద్దేశించి) విద్యార్థులను గురించి పూర్తిగా విస్మరించి, ప్రక్కకు పెట్టి, విద్య అనేదాన్ని ప్రక్కకు నెట్టివేసి , *చివరకు విద్యార్థులను ఎక్కడో ఒక మూలకు నెట్టివేసిన తమ విధానాలను గుర్తు తెచ్చుకోమని కోరుతున్నాను. అటువంటి దర్థశ నుండి శాచురేషన్ కాన్సెప్ట్ క్రింద విద్యార్థుల ఫీజులు, స్కాలర్‌షిప్పులు, ప్రోత్సాహకాలు ఏవైనా సరే విద్యార్థులు బాగా చదువుకునే విధంగా చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదే. సమాజంలో డబ్బులు లేని కారణంగా ఎవరైనా ఏ విధమైన అవకాశాన్నైనా అందిపుచ్చుకోకుండా పోతే అది సమాజం తప్పవుతుంది. సమాజమంటే ప్రభుత్వానికి దూరం కాదు కాబట్టి ప్రభుత్వ బాధ్యతగా శాచురేషన్ కాన్సెప్ట్‌పై ప్రతి ఒక్కరికి నాణ్యమైన విద్యను అందించాలని ఆలోచన చేసిన ప్రభుత్వం మా ప్రభుత్వం . రాష్ట్రంలోని మూడు ఐఐఐటి లలో దాదాపుగా ఆరువేల మంది చదువుకుంటున్నారు. ప్రతిపక్షాలు ఒక్కసారి చూసివస్తే మా గొప్పతనం అర్థమవుతుంది. మేం ఏం చేస్తున్నామో, అక్కడి పిల్లలు ఏ విధంగా ఉన్నారనేది* ఒక్కసారి చూడమని ప్రతిపక్షాలను కోరుతున్నాను. మూడు ఐఐఐటిలలో చదివే ఆరువేల మంది పిల్లలు పల్లెలలో కూలి పని చేసుకునే వారి పిల్లలు. అటువంటి ఆరువేల మంది పిల్లలను జెమ్స్ మాదిరిగా తయారు చేయడానికి మేం కృషి చేస్తున్నాం.

(టి.డి.పి సభ్యుల నుంచి అంతరాయం)

వాస్తవాలు వినడానికి చాలా బాధగా ఉవ్నట్టుంది. నాకు చాలా నచ్చిన మాటను పెద్దలు రోశయ్యగారు చెబుతుండేవారు. అది ఏమిటంటే అప్పులు, ఆస్తుల లెక్క. రాష్ట్రాన్ని దివాలా తీసే పరిస్థితి నుండి, ఆస్తులకంటే అప్పులు ఎక్కువగా పెట్టుకుని, తెచ్చుకున్న అప్పులను విలాసాలకు ఉపయోగించి ఈ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో కూర్చేసిన ఘనత ................

(అధికారపక్ష సభ్యులు షేమ్, షేమ్ అని అనసాగారు)

రిజర్వ్ బ్యాంకుకు తిరిగిన ఆనాటి మీ నాయకులకు ఎంత ఓపిక వుందో నాకు తెలియదు కాని 365 రోజులు రిజర్వ్ బ్యాంకు గేటు దాటకుండా ఆపించి ట్రాన్సాక్షన్‌లు పూర్తి చేయించిన చరిత్రగల మీరు ఆరిస్తే ఎలా? మీరు ఆస్తులకంటే అప్పులు ఎక్కువ పెడితే ఈరోజున మా ప్రభుత్వం అన్ని అప్పులకంటే కూడా ఆస్తులు ఎక్కువ చేసిన ఘనత కలిగిన ప్రభుత్వం మాదేనని తెలియజేస్తున్నాను.

(టి.డి.పి సభ్యుల నుండి అంతరాయం)

ఈరోజున నిలకడ, నిజాయితీ నిబద్ధతతో రాష్ట్రంలో ఖచ్చితమైన ప్రణాళికా లక్ష్యాన్ని పెట్టుకుని రాష్ట్రంలో వున్న SC,ST,BC Minority లు, రాష్ట్రంలో వున్న అన్ని వర్గాలు, రాష్ట్రంలో వున్న అందరి సమస్యలను పరిష్కరించే దిశగా మేం పరిపాలిస్తామని ప్రభుత్వం తరపున ప్రవేశపెట్టబడిన గవర్నర్‌గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలుపుతూ ఈ సందర్భంగా నేను ఇంకొక్క మాట చెప్పి ముగిస్తాను.

(టి.డి.పి సభ్యులు సబ్జెక్టుకు సంబంధించి మాట్లాడాలని అన్నారు)

నన్ను ఏ సబ్జెక్టు గురించి మాట్లాడమన్నా మాట్లాడతాను నాకేం అభ్యంతరం లేదు. *మీ జిల్లాల అభివృద్ధి గురించి* మాట్లాడమన్నా నేను మాట్లాడతాను.

ఈ సందర్భంగా దివంగత ముఖ్యమంత్రి డా.వై.యస్.రాజశేఖర్ రెడ్డి గారిని గుర్తు తెచ్చుకోవాల్సిన అవసరాన్ని నేను గుర్తు చేస్తున్నాను. గవర్నర్ గార్కి నేను ప్రత్యేక ధన్యవాదాలు అర్పిస్తున్నాను. రాజశేఖర్‌రెడ్డి గారు రాష్ట్ర భవిష్యత్తును మార్చిన నాయకుడు. రాష్ట్రానికి దశ, దిశ నిర్దేశించిన నాయకుడు. ఈ రాష్ట్రంలోని ప్రజలు అత్యంత కష్టాలలోఉన్నా ఎవరూ పట్టించుకోకుండా రోజు రోజుకు సమాజంలో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేదవారు, దళితులు, గిరిజనులు , మైనారిటీలు, ఒక్కరేమిటి అన్ని రంగాల వారిని, చివరకు *మరణశయ్యపై వున్న వ్యవసాయ రంగాన్ని కూడా ఉద్దీపన గావించి* మరొక్కసారి పట్టాలెక్కించి ప్రముఖమైన రంగాలుగా తీర్చిదిద్దారు. *చివరకు ఎవరూ పట్టించుకోకుండా మెకనైజేషన్ కాలంలో చారిత్రాత్మకంగా అంతరించి* పోతున్న చేనేత రంగాన్ని కూడా ఉద్ధరించడానికి ప్రత్యేకమైన ప్యాకేజీని రూపొందించిన మహానుభావుడు రాజశేఖర్‌రెడ్డి గారు. అతని కార్యక్రమాలను, సంక్షేమ పథకాలను అతని స్ఫూర్తితో కొనసాగిస్తామని చెప్పిన గవర్నర్ గార్కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతున్నాను.

మ. 1.30

ఈ రాష్ట్ర ప్రజానీకానికి, మీద్వారా ఒక విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ క్లిష్ట కాలాన్ని ఎదుర్కొనడానికి సమర్థవంతమైన నాయకత్వం ఈ రోజున మన దగ్గర వుంది. పరిపాలనా అనుభవం కల్గిన, పరిపాలనా దక్షత కల్గిన డా.రోశయ్య గారు ఈ రాష్ట్ర ముఖ్యమంత్రిగా వున్నారు. ఉక్కు క్రమశిక్షణతో ఈ రాష్ట్రాన్ని పరి పాలించడానికి గవర్నరు గారు సిద్ధంగా వున్నారు. ఇటువంటి కష్ట కాలంలో మన మహా నాయకులు ఇచ్చిన స్ఫూర్తితో, మన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రజల యొక్క పోరాట స్ఫూర్తితో ముందుకెళ్దాం. ఈ రాష్ట్రాన్ని సుసంపన్నంగా, ఈ రాష్ట్రాన్ని సర్వతోముఖాభివృద్ధి చెందిన ఒక గొప్ప రాష్ట్రంగా, ఈ రాష్ట్రాన్ని సంక్షేమ రాష్ట్రంగా, ఈ రాష్ట్రాన్ని ఈ దేశంలోనే అందరు కూడా ఉదాహరణగా, ఆదర్శంగా చెప్పుకునే రాష్ట్ర నిర్మాణం కోసం, రాష్ట్ర ప్రజల సహకారం, వారి యొక్క మద్దతు ఈ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి ఇవ్వా ల్సిందిగా కోరుకుంటూ, మరొకసారి ఇంత ఘనమైన ప్రభుత్వానికి, నీతి, నిజాయితీ, నిష్కర్ష, పారదర్శకత కల్గిన పేదప్రజల పట్ల, త్రికరణశుద్ధి కల్గిన, నిజాయితీ కల్గిన ఈ ప్రభుత్వం పట్ల మన అధినాయకుడు, గవర్నర్ గారి ఉపన్యాసం పట్ల నేను నా అభినందనలు తెలియజేస్తూ, ఈ అభినందన తీర్మానాన్ని బలప రుస్తూ ముగిస్తున్నాను.

(సభలో అధికార పక్షం వైపు నుండి చప్పట్లు)

మిస్టర్ డిప్యూటి స్పీకర్: గౌరవ సభ్యుడిని అందరూ అభినందిస్తుంటే, ఎంకరేజ్‌మెంట్ అందరికీ వుంటుంది. You should continue the spirit. Dr.Jaya Prakash Narayan garu from Lok Satta party.

డా. జయప్రకాష్ నారాయణ్: అధ్యక్షా, నాకు రెండు రకాలుగా ఇబ్బందులు పెడుతున్నారు మీరు. ఒకటేమో తలవని తలంపుగా ఇప్పుడు మాట్లాడమన్నారు. రెండవదేమో అందరికి ఆకలి వేసే టైమ్. ఒకటిన్నర గంట అయిపోయింది. వినే మూడ్‌లో లేరు. అందుచేత కొన్ని అంశాలు మసాలా లేకుండా మనవి చేస్తాను.

(సభలో నవ్వులు)

గవర్నర్ గారి ప్రసంగం ఇంగ్లీషులో ఒక సామెత చెప్పినట్టుగా వుంది. ''It is like a curate fact – good in parts – bad in parts''. నేను చాలా దుర్భిణి వేసి చదివాను నిజాయితీగా నలభై పేజీలు కూడా, ఆసాంతం, మళ్లీ, మళ్లీ చదివాను. దీనిలో క్రొత్తవి, మనకు పనికి వచ్చేవి, రాష్ట్ర భవిష్యత్తుకు, మన బిడ్డల భవిష్యత్తుకు ఏమిటని చెప్పి నేను చాలా జాగ్రత్తగా మంచికోసం చూశాను. కొన్ని కనిపించినాయి. కానీ, చాలా చెడు కూడా కనిపిస్తోంది. దుర్భిణి వేసి చూస్తే క్రొత్తవి, మంచిని ఏమిటని అంటే, మొట్టమొ దటిది ఫుడ్ ప్రాసెసింగ్ శాఖను ప్రారంభిస్తామని చెప్పారు. ఖచ్చితంగా వ్యవసాయ రంగంలో రైతు చేసిన ఉత్పత్తికి అదనపు విలువలు చేకూర్చడం కోసం ప్రాధాన్యత నివ్వడం చాలా అవసరం. జాతీయ స్థాయిలో

మొదలు పెట్టారు. రాష్ట్ర స్థాయిలో దాని గురించి పట్టించుకోలేదు. కాగితాలకే పరిమితం గాకుండా, నిజాయితీగా రైతు ఉత్పత్తికి అదనపు విలువలు వచ్చేట్టుగా ఏర్పాటు చేస్తారని, అదిఈ సంవత్సరమే ప్రారంభమవుతుందని నేను ఆశిస్తున్నాను. రెండవది పాతవైనా కూడా మళ్లీ చెప్పారు. చెప్పుకోదగ్గవే. మూడు రంగాల్లో మనం బాగున్నామని. దేశంలో క్రొత్త పెట్టుబడుల్లో మూడవ స్థానంలో వున్నాం. బహుశా మహారాష్ట్ర, గుజరాత్ తరువాత అయి వుంటుంది. ఎన్.ఆర్.ఇ.జి.పి. వినియోగంలో మొదటి స్థానంలో వున్నాం. ఆరు వేల కోట్ల పైచిలుకు సంవత్సరానికి. సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్. గతంలో మాదిరిగానే ఇప్పుడు కూడా మొదటి స్థానంలో వున్నాం మనం. అందుకు నేను ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. ఇంకొకటి నాకు క్రొత్తగా కనిపించింది ఏమిటంటే, విశాఖపట్నం-కాకినాడ పెట్రో కెమికల్స్ కారిడార్. దాన్ని గట్టిగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. అది చాలా అవసరం. ఇప్పటికే చాలా ఆలస్యం అయింది. మరొకటి గవర్నర్ గారి ప్రసంగంలో కాస్త చెప్పుకోదగ్గది ఏమిటంటే, రోడ్ల అభివృద్ధి కోసం, మౌలిక సదుపాయాల కోసం పెద్దయెత్తున ప్రపంచ బ్యాంకు నిధులతో గానీ, ప్రభుత్వ, ప్రయివేట్ రంగ భాగస్వామ్యంతో గానీ మేము కేటాయింపులు చేస్తామని, దాన్ని గట్టిగా చేపడతామని చెప్పారు. జాతీయ స్థాయిలో ఎడెనిమిది నెలల క్రితమే ప్రారంభమైంది రోడ్ల అభివృద్ధి. ఇప్పటికైనా రాష్ట్రంలో చేపడుతామని అంటున్నారు. చాలా సంతోషం. ఇవన్నీ కూడా చెప్పుకోదగ్గవే అధ్యక్షా. కానీ, ప్రస్తావనకు నోచుకోనివి గానీ, తప్పుదారిన మళ్లుతున్నవి గానీ చాలా అంశాలు వున్నాయి. నిజాయితీగా వాటి గురించి ప్రస్తావించుకోవాలి. మొట్టమొదటిది క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్. ఆర్థిక మాంద్యం ఎంత వున్నా కూడా, బడ్జెట్ కష్టాలు ఎంత వున్నా కూడా పెట్టుబడులు తగ్గ కూడదు. విజ్ఞత గల ఏ కుటుంబమైనా సరే వున్న ఆస్తులను అమ్ముకోదు. అప్పుల్ని పెట్టుబడి కోసం ఉపయోగిస్తుంది. అప్పుల భారం పెరుగుతూ వుండగా, గవర్నర్ గారే తన ప్రసంగంలో ఒప్పుకున్నారు. క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ తగ్గుతుందని చెప్పి, నెగటివ్‌లోకి వెళ్లిందని చెప్పారు. పార్టీల సంగతి అనవసరం. ఇది ఖచ్చితంగా చాలా ప్రమాదకరమైన విషయం. క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ తగ్గిందంటే క్షమించగలను నేను. కానీ, ఆ గ్రోత్ రేట్ తగ్గితే పర్వా లేదు గానీ, నెగటివ్‌లోకి వెళ్లడమనేది చాలా ప్రమాదకరమైన దోరణి. చాలా ఖచ్చితంగా దాన్ని పరిశీలించవలసిన అవసరం వున్నది. రెండవది ప్రస్తావన చేసిన వాటిలో కూడా ఫ్యాన్సీ ఐటమ్స్ వున్నాయి కానీ, దీర్ఘకాలిక దృష్టి లేదు. ఉదాహరణకు హైదరాబాదు నగరంలో గ్యాస్ గ్రిడ్ అని చెప్పారు. గతంలో గవర్నర్ గారి ప్రసంగంలో చూశాను. ఇప్పుడు కూడా చూశాను.

మహాశయా, ఈ రాష్ట్రానికి కావల్సింది హైదరాబాదు నగరంలో గ్యాస్ గ్రిడ్ కాదు. ఇక్కడ ఏ ఇంటిలో కూడా గ్యాస్ సిలెండర్ లేక మేమేమి సతమతమవడం కావడం లేదు. కాకపోతే ఇంట్లో గ్యాస్ గ్రిడ్ పెడితే, మేము ఆ యొక్క గ్యాస్ పైపు నుంచి తీసుకుంటాం. లేకపోతే గ్యాస్ సిలెండర్ వస్తుంది. రాష్ట్రం పారిశ్రామికంగా అభివృద్ధి కావాలి. దాదాపుగా రెండు వందల మిలియన్ క్యూబిక్ మీటర్ల గ్యాస్ ఈ రాష్ట్రంలో వచ్చే అవకాశం వుంటే, దాన్ని పరిశ్రమల కోసం వాడాలని చెబుతున్నారు. రాష్ట్రంలో పారిశ్రా

మిక గ్యాస్ గ్రిడ్ కావాలి. గుజరాత్‌లో ఏడు గ్యాస్ పైప్ లైన్స్‌ను గ్రిడ్ కోసం వారు గ్యాస్ ఎలొకేషన్ లేకుండనే ముందు చూపుతో ఏర్పాటు చేసుకున్నారు. ఇన్ని సార్లు చెప్పక కూడా, ఇప్పటికి కూడా రాష్ట్రంలో గ్యాస్ గ్రిడ్ గురించి మాట్లాడకుండా, హైదరాబాద్ నగరంలో వంటింటి గ్యాస్ గ్రిడ్ గురించి మాట్లాడుతున్నారు. అంటే, ప్రభుత్వానికి ఆర్థికాభివృద్ధి గురించిన అవగాహన ఏ మాత్రం లేదు. కటువైనా మాటైనా సరే చెప్పాల్సివస్తున్నది. దాని గురించి ఆలోచన లేదు.

మూడవది, నిస్సందేహంగా మొన్నటి వరదల్లో ప్రభుత్వం గానీ, ప్రయివేట్ రంగం గానీ, స్వచ్ఛంద సంస్థలు గానీ, రాజకీయ పార్టీలు గానీ, పత్రికలు, టి.వి. ఛానళ్లు గానీ, ఎప్పుడు లేనంత వి ధంగా బాగా స్పందించాయి. అందుకు నేను అభినందిస్తున్నాను. కానీ దీర్ఘకాలంగా సంగతేమిటి. గవర్నర్ గారి ప్రసంగంలో మేము ప్రాణాలు రక్షించామని అన్నారు. ఖచ్చితంగా దానికి ప్రభుత్వానికి మార్కులు రావాలి. అందుకు నేను ఒప్పుకుంటున్నాను. తాత్కాలిక సేవలందించామని అన్నారు. సంతోషం. దానికి కూడా నేను ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. కానీ, దీర్ఘ కాలిక సంగతి ఏమిటి? ముఖ్యమంత్రిగారు ఎప్పుడు లేనంతగా పెద్దయెత్తున రూ.68,450/-లు వరద ప్రాంతాల్లో ఒక్కొక్క ఇంటికి ఇందిరా ఆవాస్ యోజన క్రింద మంజూరు చేశారు.కానీ కాగితాల మీద మనం ఇక్కడ వ్రాస్తే చాలదు. అధ్యక్షా, మనకు క్షేత్ర స్థాయిలో ఏమి జరుగుతుందో కూడా చూడాలి. ఉదాహరణకు మహబూబ్‌నగర్ జిల్లాలో నేను స్వయంగా వెళ్లి చూశాను. ఒక్కొక్క జిల్లాలో ఒక్కో గ్రామాన్ని మా లోక్‌సత్తా పార్టీ దత్తత తీసుకున్నది. ఇప్పటికి కూడా ఒక్క ఇంటికి కూడా పునాది పడలేదు అధ్యక్షా. వరద వచ్చిందేమో అక్టోబర్‌లో. ప్రస్తుతం ఫిబ్రవరి మాసం నడుస్తోంది. డబ్బులున్నాయి మంజూరు చేశామని ప్రభుత్వం చెబుతోంది. ఒక్క ఇంటికి కూడా పునాది పడలేదు. నేను చెప్పేది అతిశయొక్తి కాదు. నేను అబద్ధం ఆడడం లేదు. పూర్తిగా వాస్తవం నేను చెప్పేది. ఉదాహరణకు మహబూబ్‌నగర్ జిల్లా, ఐజ మండలంలోని కేశవరం గ్రామంలో ఒక్క ఇంటికి కూడా ఇంత వరకు పునాది పడలేదు. అలాగే ఒక్క ఎకరం పొలానికి కూడా తుంగభద్ర వరద వస్తే, ఆ పొలాల్లో ఇసుక మేటలు వేస్తే, ఒక్క ఎకరం పొలానికి కూడా ప్రభుత్వం నుంచి ఋణంగానీ, సబ్సిడీ గానీ అందలేదు. సహకార బ్యాంకుల నుంచి గానీ ఋణం రైతులకు ఇప్పించలేకపోయారు. రైతులు స్వంతంగా అప్పో సొప్పో చేసి ఒక వంద ఎకరాల పొలాన్ని మాత్రం బాగుచేసుకున్నారు. గ్రామంలోని మిగితా రెండు వందల ఎకరాల్లో ఇసుక మేటలు అలాగే వున్నాయి. ఏ ఒక్క ఎకరం పొలానికి ఋణం ఇంతవరకు అందలేదు. అంటే ఖచ్చితంగా డబ్బు లేకపోవడం కాదు. ప్రభుత్వం తీరులో, యంత్రాంగం పనితీరులో మౌలికమైన లోపం వుందని నిజాయితీగా అంగీకరించి చెప్పి తీరాలి. ఇక దీర్ఘ కాలికంగా వరద నివారణ చర్యలు. నిజమే, మొన్న వచ్చిన వరదఅసాధారణమైనది. పదివేల సంవత్స రాల కాలంలో ఒకసారి వచ్చేది. ఇరవై ఐదు లక్షల క్యూసెక్కుల నీరు కృష్ణానదిలోకి రావడమనే విష యాన్ని చరిత్రలో ఎప్పుడూ మనం వినలేదు. అలా జరుగుతుందని చెప్పి ఎప్పుడు అనుకోలేదు. కానీ ఇప్పుడు వచ్చింది. కాబట్టి భవిష్యత్తులో రాదనే నమ్మకం లేదు. కానీ ఒక్కటంటే ఒక్కమాట గవర్నర్ గారి

ప్రసంగంలో వుంటుందని నేను చూశాను. ఇక నుంచి కృష్ణా డెల్టాలో ఇరవై ఐదు లక్షల నీటి ప్రవాహానికి తగ్గట్టుగా మేము దీర్ఘకాలికంగా ఫ్లడ్ ప్రూఫింగ్ చేపడతాము. వరదలు వచ్చినా కూడా తట్టుకునేట్టుగా చేపడతాము. పది లక్షల క్యూసెక్కుల నీరు వస్తే బెంబేలెత్తే పరిస్థితి గాకుండా, ఇరవై ఐదు లక్షల క్యూసెక్కుల నీరు వచ్చినా కూడా తట్టుకునేటట్టుగా అందుకోసం కరకట్టలు గానీ, ఫ్లడ్ ప్రూఫింగ్ గానీ చేస్తామనే మాట వుంటుందేమోనని చూశాను. పొరపాటుగా కూడా నలభై పేజీల గవర్నర్ గారి ప్రసంగంలో ఎక్కడా లేదు. నేను చెప్పే దాంట్లో ఏమైనా తప్పుగా వుంటే క్షమించండి అధ్యక్షా. నాకు మాత్రం ఒక వ్యాక్యం కూడా ప్రసంగంలో కనిపించలేదు. అంటే, మళ్లీ ఇందాక చెప్పినట్టుగానే, తాత్కాలిక మైన ఏర్పాట్లు తప్ప, దీర్ఘకాలికంగా బాగు చేయడానికి గూర్చిన అవగాహన ప్రభుత్వంలో కొరవడిందని మాత్రం స్పష్టంగా కనబడుతోంది.

ఇక వ్యవసాయం గురించి. ప్రభుత్వం మళ్లీ, మళ్లీ చెప్పుకునేది. 8.98 శాతం ఆహారధాన్యాల ఉత్పత్తి గత ఐదేళ్లలో పెరిగింది. అద్భుతంగా చేశాం. దేశంలో మూడు, నాలుగు శాతం వ్యవసాయ రంగంలో ఆహారధాన్యాల ఉత్పత్తి జరిగితే మాది ఆరు శాతం అని చెప్పారు. చాలా సంతోషం. కానీ, అధ్యక్షా, గత సంవత్సరం పదమూడు వేల కోట్ల రూపాయలు ఈ రాష్ట్రంలోనే ఋణ మాఫీ ద్వారా గానీ, తీసుకున్న ఋణాలు తీర్చిన రైతులకు మళ్లీ ఐదు వేల రూపాయల ప్రోత్సాహకం ద్వారా గానీ దేశంలోని ఏ రాష్ట్రంలో కూడా లేనంతగా పద మూడు వేల కోట్ల రూపాయలను రైతులకు ఇవ్వగా, ఉచితంగా విద్యుత్తును, రాష్ట్ర ఖజానా ఖాళీ అవుతున్నా కూడా భారాన్ని వేసుకుని ఇస్తుండగా, మరొన్నో సబ్సిడీలను రైతులకు అందిస్తుండగా, కాస్తంత దుర్భిక్షానికి గురికాగానే ఒక్కసారి నలభై లక్షల టన్నుల ఆహారధాన్యం పడిపోయిందే ఉత్పత్తి. అంటే, ఎన్నేళ్లుగా, ఎన్నో ప్రయత్నాలు చేసి, ఇన్ని వేల, లక్షల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టినా జలయజ్ఞన్ని గురించి మనం ఎన్ని మాటలు చెప్పుకున్నా, వరుణ దేవుడు కరుణించకపోతే, ఒక్క సంవత్సరం............

మ.1.40

ఒక మూడు నెలల పాటు వర్షం తగ్గితే ఆ దెబ్బకి ఆహారధాన్యాల ఉత్పత్తి తగ్గిపోతుంది. ఆహారమే కాదు వ్యవసాయ ఉత్పత్తి మొత్తం తగ్గిపోతుంది. నెగిటివ్ గ్రోత్‌కి వచ్చివేశామే అంటే ఏమిటి వరుణ దేవుడు కటాక్షాన్ని మన గొప్ప తనంగా చెప్పుకుంటున్నాము. వేల కోట్ల రూపాయలు ఓట్ల కోసమని డబ్బులు పంపిణి చేస్తున్నాము. వ్యవసాయాన్ని, గ్రామాలని మాత్రం బాగుచేయలేకపోతున్నాము. నిజాయితీగా నిష్కర్షంగా ఒప్పుకోవాలి. మన విధానల్లో వాటి అమల్లో మౌలికమైనటువంటి లోపం మనది. అది గుర్తించ కుండా గతానుభావాన్ని గురించి వాగాడంబరాలు చేస్తే లాభం లేదు.

ఇక ఆర్థిక నిర్వహణ: మన ముఖ్యమంత్రిగారికి దేశంలో వున్న ప్రత్యేకమైన పేరు ఏమంటే ఆర్థిక నిర్వహణ విషయంలో ఎఫ్‌బిఆర్‌ఎంని చాలా జాగర్తగాపాటించడం కాని పొదుపుగా వనరులను వినియోగించడంలో కాని దానిలో ఎవరు రోశయ్యగారికి సరిపోరు అందుకు వారిని అభినందిస్తున్నాను. దుబారా ఖర్చును అరికట్టడంలో ఇప్పటిదాకా అనుకున్నంత విజయాన్ని సాధించలేదు. చేసిన ఖర్చుకి ఫలితం వచ్చే ఏర్పాటు చేయకపోతే ఎంత ఖర్చు పెట్టినా ఉపయోగం లేదు. ఇవాళ ప్రశ్నోత్తరాల సమయంలో మహబూబ్‌నగర్ జిల్లా గురించి చర్చ వచ్చింది. 4 పథకాలకు 6 వేల కోట్ల రూపాయలు పైచిలుకు మంజూరు చేశామని చెప్పి సగర్వంగా ఇరిగేషన్ మంత్రిగారు చెప్పారు. ఇప్పటికి నేను లెక్కవేస్తే 3,638 కోట్ల రూపాయులు ఖర్చు అయినది. ఒక్క ఎకరం కూడా ఇరిగేషన్ రాలేదు అంటే ఏమి జరుగుతుంది. నెమ్మదినెమ్మదిగా ప్రతి సంవత్సరం 10 శాతం ఖర్చు పెట్టి వడ్డీ భారం పెంచిపారేసి రాష్ట్రం నడ్డి విరగకొట్టడమే తప్ప ప్రాధాన్యాల ప్రకారం చేపట్టి పెట్టిన ఖర్చుకి ఫలితాలు వెంటనే ఇచ్చి వ్యవసాయాన్ని గ్రామాల్ని బాగు చేద్దామన్న స్పృహలేదు. ఖర్చు చూపెడుతున్నారు కాని ప్రజల ప్రయోజనాన్ని చూపించడం లేదు. ఇప్పటికైన ముఖ్యమంత్రిగారు దయచేసి మీరు ఆర్థిక మంత్రిగా పెట్టే ఖర్చుకి ఫలితాలు వచ్చేటట్లుగా ఈ పథకాలను పునసమీక్షచేసి రిఓరియంటెడ్ చేయండి లేకపోతే లక్షా 76 వేల కోట్ల రూపాయలు ఖర్చు అవుతుంది ఫలితాలు రావు. నేను ఖచ్చితంగా వచ్చే 5 సంవత్సరాలలో జరగబోయేది ఇవాళ ప్రివ్యూ చూపెడుతున్నాము. 4 సంవత్సరాల తరువాత మనం మనల్ని బాధపెట్టుకోవడం కాకుండా ఇప్పటికైనా సరే గత అనుభావాలను దృష్టిలో ఉంచికొని ఈ డబ్బుని పథకాల్లో ఖర్చు పెడితే ఫలితాలు వస్తాయి, రైతులకు న్యాయం జరుగుతుంది, రాష్ట్రం బాగుపడుతుంది దానిని ముందు పెట్టండి తరువాత రెండవది పెట్టండి, తరువాత మూడవది పెట్టండి సంత్సరానికి ఒక పథకం కంప్లీట్ అవుతుంది. 2013, 2017లో పథకాలు అన్నీ పూర్తి అవుతాయని ఊరించే కంటే సంవత్సరానికి 2,3 పథకాలు ప్రతి జిల్లాలో పూర్తి చేయండి, దానికి ఏర్పాటు చేస్తారని ఆశిస్తున్నాను. ఆర్థిక భారం ఎంత వున్నా కూడా ఖర్చు పెట్టే చోట ఖర్చు పెట్టాలి. విత్తనాలు కొనడం కోసం వెర్చినట్లయితే రైతు అప్పులుపాలు అవుతాననే భయంతో వచ్చే సంవత్సరం పంట రాదు. ఆర్థికాభివృద్ధికి కావలసిన విషయంలో ఖర్చు పెట్టకపోతే అవసరానికి ఖర్చు పెట్టకపోతే అనవసరానికి ఖర్చు పెట్టి ఫలితం రాకుండా పోతే రెండు రకాలుగా దివాలాతీస్తాము. ఆర్థిక నిర్వహణ విషయంలో వెసులుబాటు ప్రదర్శించవలసిందిగా ప్రత్యేకంగా కోరుకుంటున్నాను.

విద్యుత్ రంగం : ఈ సంవత్సరం పుష్కలంగా వర్షం వద్దు అన్నా కూడా వానవచ్చి వరదలు, రిజర్వాయర్లు అన్ని కూడా ఎప్పుడు వూహించనంత స్థాయిలో నిండిపోయిన తరువాత కూడా ఇవాళ రాష్ట్రంలో విద్యుత్ కొరత. ఇవాళ కూడా విద్యుత్ కోత పెడుతున్నారు. హైద్రాబాదు నగరంలో కూడా కోత పెడుతున్నారు. అంటే విద్యుత్ నిర్వహణ ఎంత బాధకరంగా వుందో స్పష్టంగా తెలుస్తుంది. గవర్నర్‌గారి ప్రసంగంలో కొత్త విద్యుత్ ఉత్పాదనలు ఎన్ని వేల మెగావాట్లు మొదలు పెట్టారో చెప్పక దివాలా తీసే

పథకాలు చెబుతున్నారు. కాబట్టి విద్యుత్ పంపిణీని బాగు చేయడం కాని, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థని బాగు చేయడం కాని, విద్యుత్ రంగంలో వున్న లోటు నివారించడం ఎట్లాగన్న ఆలోచన పొరపాటున కూడా సూచన ప్రాయంగా చెప్పడంగాని చేయలేదు.

విద్యా, ఆరోగ్యం: ప్రభుత్వం కేటాయింపులు, ఖర్చు గురించి మాట్లాడుతున్నది. కొన్ని పథకాల గురించి 104, 108, అరోగ్యశ్రీ, అలాగే విద్యారంగంలో సర్వశిక్షాభియాన్, రాబోతున్న సెకండరీ ఎడ్యుకేషన్ మిషన్ వీటి గురించి మాట్లాడుతున్నాము, ఫలితాల్ని గురించి మాట్లాడడం లేదు. విద్యా రంగంలో ఈ సంవత్సరంలోనే మూడు నెలల క్రితం యాన్యువల్ స్టేటస్ ఎడ్యుకేషన్ రిపోర్టు, ప్రయివేటు రంగం నుంచి స్వచ్ఛందసంస్థల నుంచి ప్రతి సంవత్సరం వస్తుంది. ఈ సంవత్సరం కూడ వచ్చింది అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వంలో వున్న అధ్యాపకుల ద్వారా సర్వేలు చేయించింది. రెండు కూడా ఒకే మాట చెబుతున్నాయి. స్కూల్సుకు వెళుతున్న పిల్లల్లో 30 నుంచి 40 శాతం మందికి 7వ తరగతిలో చదవడం రావడం లేదు. 60శాతం మందికి 7వ తరగతిలో చిన్నచిన్న లెక్కలు రావడంలేదు. విద్యా, ఆరోగ్యం అంటే ఎన్ని వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టాము అన్నది మాత్రమే కాదు దానివల్ల ఫలితాలు ఏమి వస్తున్నాయి. ఆరోగ్యం సంగతి మళ్లీ, మళ్లీ ప్రస్తావన, నిన్న డెంగు వ్యాధి, ఇతర వ్యాధుల గురించి వచ్చింది. ఆరోగ్యం పరిష్కారం ఏమి కాదు, రాష్ట్రంలో మలేరియా వ్యాధికి వేలమంది చనిపోతున్నారు. డెంగు వ్యాదికి వేలాదిమంది చనిపోతావుంటే దోమల్ని నియంత్రిచలేనినటువంటి వ్యవస్థ. ప్రజారోగ్యం అంటే కనీసం అర్ధం కాని వ్యవస్థ ఎన్ని వేలు ఖర్చు పెడితే అంత ఎక్కువ ప్రజలకు న్యాయం చేసే వ్యవస్థ ఈ దేశంలో ఆరోగ్యాన్ని విద్యని బాగుచేయలేవు. ఒక వైద్యుడిగా ప్రజారోగ్యంపట్ల లోతైన స్పృహ వున్న వాడిగా జాతీయ ఆరోగ్య మిషన్ని రాసిన వాడిగా నేను స్పష్టంగా చెబుతున్నాను. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి ఆరోగ్యం అంటే కనీసం అవగాహన లేదు. వేలాది కోట్లరూపాయలు ఖర్చు పెట్టడమే తప్ప ప్రజల ఆరోగ్యం సాధించాలంటే దీనిని పునసమీక్షించడం ఎట్లాగో తెలియదు. దయచేసి ఇప్పటికైనా సరే జాతీయ ఆరోగ్య మిషన్ని స్ఫూర్తిని అర్ధం చేసుకొని విద్యని ఆరోగ్యాన్ని ప్రజలకు అందించే ఏర్పాట్లు నిజాయితితో చేయకపోయినట్లయితే ఎన్ని వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టినా కూడా ప్రజాధనం వృధా అవుతుంది తప్ప ప్రజలకు న్యాయం జరగదు.

మైనింగ్ పాలసీ:దేశంలో మాకు అత్యధికంగా రెవిన్యూ వస్తుందని చెప్పినారు. గత సంవత్సరం చాలా వివాదం దీని మీద చెలరేగింది. ఇనుప ఖనిజం మీద ముందు 16 రూపాయలు వసూలు చేసి ఇవాళ 130,150 రూపాయలు వసూలు చేసి విండ్‌ఫాల్ ప్రాఫిట్ ట్యాక్స్ ప్రయివేటు సెక్టారు వస్తావుంటే ఫస్టు కం ఫస్టు సర్వ్ అని చెప్పి మీరు మైన్సుని కేటాయించి అవినీతికి, ఆశ్రిత పక్షపాతానికి బంధు ప్రీతికి పెద్దపీట వేస్తున్నారు తప్పా రాష్ట్రంలో ఖజానా నింపడంలేదు, వచ్చే లాభం ప్రజలకు అందే ఏర్పాట్లు చేయడం లేదు. విండ్‌ఫాల్ ప్రాఫిట్ ట్యాక్స్ ఉండాలి ఫస్టు కం ఫస్టు సర్వ్ బేసిస్ దాని మీద కాకుండా వచ్చిన వాళ్ల మధ్య

కాంపిటీషన్ బిడ్డింగ్ పెట్టి అంతర్జాతీయ మార్కెట్టులో వున్న పరిస్థితిలను బట్టి ఖనిజానికి డిమాండ్ ఎంత వుందో చూసి ఎవరు ఎక్కువ రేటు ఇస్తామంటే వారికే ఇచ్చే ఏర్పాటు చేయాలి. అలా కాకుండా నాకు ఇష్టమైన వాడికి నేనే అప్లికేషన్ పెట్టించి5నిముషాల ముందు నోటిఫికేషన్ పెట్టించి వాళ్లు ఇచ్చిన కాగితమే మొట్టమొదటిదని చెప్పి ఇచ్చినంతకాలం బంధు ప్రీతి వుంటుంది. అశ్రితపక్షపాతం వుంటుంది కాని ప్రజాధనానికి నిజమైన పోటిపుండదు. నేను వ్యక్తిగతమైన ఆరోపణలు చేయడం లేదు.విధానపరమైన విషయాలను సహేతుకమైనవి చేస్తున్నాను.నాకు ఆ పార్టీఈ పార్టీ అని తేడాలేదని సంగతి అందరికి తెలుసు. నాకు కావలసింది వచ్చే లాభాలు అన్నీ రాష్ట్ర ఖజానాకు వెళ్లాలి కాని కొందరి జేబులోకి మాత్రము కాదు. నిజమైన ఆరోగ్యకరమైన పోటీ వుండాలి కాని పోటీ వ్యవస్థలో ఆశ్రిత పక్షపాతం, అర్జెంటు అప్లికేషన్ ఇచ్చిన వాడికి మైన్సు మంజూరు చేయడం కాదు. ప్రభుత్వ రంగంలో వున్న ఫ్యాక్టరీలకు స్టీల్ ప్లాంటు కావచ్చు మరొకటి కావచ్చు వారికి కావలసిన మేరకు ఖనిజాన్ని కేటాయించాలి కాని దానిని వదిలివేసి ప్రయివేటు రంగానికి పెద్దపీట వేయడం కాదు. ఈ మూడు కూడా చాలా హేతుబద్ధమైనవి, కొత్త విషయాలు ఏమి కాదు మీకు తెలుసు వాస్తవం ఏమిటో, జరిగింది ఏదో జరిగిపోయింది. ఇప్పటికైన మొదలు పెట్టండి లేకపోతే ఖనిజాల మీద ఆదాయం ఎక్కువ వచ్చింది అంటే మీకు 10 రూపాయలు వస్తే పోయేది వంద రూపాయలు అవుతుంది. నాకు చాలా ఆశ్చర్యాన్ని కల్గించేది 3 అంశాల గురించి ప్రస్తావన మాట మాత్రం కూడా లేదు. అంటే నేను భారత దేశంలో ఉన్నానా, మరి ఏ దేశంలో ఉన్నానో నాకే ఆశ్చర్యంగా వున్నది. ఒక అమెరికన్ స్ట్రేటజీ అడ్రస్ చూస్తే ఇలాంటి ఈ ప్రస్తావన లేకపోతే నేను ఆశ్చర్యపడను ఎందుకంటే ఇవి అన్ని కూడా వాళ్లకి అక్కరలేదు.వాళ్లకి ఈ సమస్యలు చాలా మేరకు పరిష్కారం అయినాయి. మన రాష్ట్రంలో సంవత్సరానికి ఒకేసారి వచ్చే గవర్నర్‌గారి ప్రసంగంలో ప్రభుత్వ విధానాన్ని ప్రభుత్వ మార్గాన్ని స్పష్టంగా చూపెట్టేటటువంటి దిశ నిర్దేశించే ప్రసంగంలో ఒక్క మాట కూడా మచ్చుకు కూడా ప్రస్తావన లేదు అంటే అసలు ప్రభుత్వానికి ఇది సమస్యగాకనిపించలేదు.

మ.1.50

అధ్యక్షా, 1. అవినీతి విశృంఖలముగా రాష్ట్రంలో వేలాది కోట్ల రూపాయల ప్రజాధనాన్ని తరలించుకుపోతున్నారు. ప్రభుత్వోద్యోగులు కాని, అధికారములో వున్న వారు కాని, అవకాశం వున్న వారు ఈ దేశానికి, ప్రజలకు హాని చేస్తున్నారు. ఎన్నో సందర్భాలలో మనమే ప్రతి సంవత్సరం అగస్టు, 15 మరియు జనవరి, 26వ తేదీలలో అవినీతి గురించి మాట్లాడుతున్నాం. మచ్చుకైనా సరే, కనీసం మాట వరుసకైనా సరే అవినీతిని అంతం చేస్తామనే మాట ప్రభుత్వం నుంచి గవర్నర్ నోటి ద్వారా ఒక మాట కూడా రాలేదంటే అవినీతే ప్రభుత్వ విధానమా, అవినీతిని మార్చలేమని ప్రభుత్వం పూర్తిగా చేతులు ఎత్తివేసిందా? ఈ సభ ముందే గతంలో గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానాన్ని చర్చలో నేను ఒక బిల్లును మీకు చూపించాను, అది మీకు, సభ నాయకులందరికీ పంపించాను. తర్వాత ప్రధాన ప్రతిపక్షం వారు ఇటీవల దానిని మేము చేపట్టుతాం. ఈ చట్టం వచ్చేటట్లుగా ఈ రాష్ట్రం గట్టిగా

ప్రయత్నం చేస్తామని అన్నారు. నేను ప్రభుత్వానికి, ప్రధాన ప్రతిపక్షానికి సవివరంగా మనవి చేస్తున్నాను. అయ్యా, ఈ రాష్ట్ర భవిష్యత్తును అందకారం చేయకుండా వుండాలంటే రాష్ట్రానికి ఈవేళ అవినీతి అన్నది మాయని మచ్చగా వున్నది. అవినీతి విశృంఖలముగా వున్న భారత దేశంలో కూడా ఢిల్లీ పురవిధులలో కూడా ఆంధ్రప్రదేశ్ అవినీతిని గురించి విపరీతంగా కథలు కథలు చెప్పుకుంటున్న మాట వాస్తవం. ఈ రాష్ట్రానికి వున్న అపప్రదను తొలగించండి. అవినీతి నిరోధం కోసం అవినీతిపరుల భరతం పట్టడం కోసం కఠినమైన చట్టాన్ని తీసుకొని వచ్చి ఇప్పటికైనా వుదాసీనతను వదలి ప్రజలకు న్యాయం చేయండి.

2. ఈ సంవత్సరం వచ్చే కొద్ది నెలలలో స్థానిక ప్రభుత్వాలకు ఎన్నికలు జరుగుతాయి. రాజ్యాంగ సవరణ వచ్చి 15 సంవత్సరాలు పూర్తి అయింది. ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక ప్రభుత్వాలు అత్యంత పేలవంగా వున్నాయి. మన పెడరల్ వ్యవస్థలో మూడవ స్థాయి సంస్థలు అతి బలోపేతంగా కావల్సిన సంస్థలు. జనం చేతులలో అధికారం పెట్టకపోవటము చేతనే ఆక్రోశం వల్ల ఈ రోజు ఉద్యమాలు వస్తున్నాయి. అధికారం పంచుకోవాలనే అరాటంతో ఎందరో మనుషులలో కసి పెరుగుతున్నది. 40 పేజీల గవర్నర్ గారి ప్రసంగంలో పెడరల్ వ్యవస్థ గురించి ఒక మాట కూడా రాలేకపోయింది. అధికారం మొత్తం ఎంఎల్‌ఏలు మరియు అధికారుల చేతులలో పెట్టివేసి ప్రజలకు నిరాశ మిగిలించారు. ప్రజలలో శాసనసభ మీద, ప్రభుత్వాల మీద, రాజకీయాల మీద ద్వేషం రగిలించి ఈ దేశాన్ని ఉద్యమాల కుంపటిగా మార్చడమే మన లక్ష్యమా? లేక జనం చేతులలో అధికారాన్ని పెట్టి మేము కట్టిన పన్ను డబ్బులు మాకు వినియోగమవుతాయనే నమ్మకాన్ని మాకు కలుగచేసి, మేము వేసిన ఓటు వల్ల మాకు మంచి జరుగుతుందనే విశ్వాసాన్ని కలుగజేసి అధికారం ఎక్కడ వుందో అక్కడే బాధ్యతను ఇచ్చి ప్రజాస్వామ్యాన్ని సార్థకం చేయడం మన లక్ష్యమా? దయచేసి రాజ్యాంగాన్ని ఇప్పటికైనా గుర్తించండి. స్థానిక ప్రభుత్వాలకు అధికారాలు ఇచ్చేందుకు ఇప్పటికైనా ఆలోచన చేయండి. కేవలం ఎన్నికలు జరపడం కాదు.

3. మనం గత 15 ఏళ్లుగా అభివృద్ధిపంథాన్ని చూశాం. ఏ పార్టీ అధికారంలోకి వచ్చిన కూడా అభివృద్ధిపంథం ఏమీ మారలేదు. ఇది కేంద్రీకృతమైన అభివృద్ధి. హైదబాదు నగరం చుట్టూ జరుగుతున్న అభివృద్ధి. ఈ రాష్ట్రంలో లక్షలాది యువతకు ఉపాధి కల్పించని అభివృద్ధి. ఈ రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతాలలో హాహాకారాలు పెంచే అభివృద్ధి. ఈ రాష్ట్రంలో గ్రామీణులు, రైతుల ఆత్మహత్యలను పెంచే అభివృద్ధి. అభివృద్ధి జరగడం లేదని ఎవరూ అనరు. కాని, 9 శాతం అభివృద్ధి కనిపించిన 5 ఏళ్ల కాలంలో ఇంకా పేదరికం తగ్గలేదు. ఇంకా ఉపాధి పెరగలేదు. ఇంకా ఉపాధి కోసం హైదరాబాద్‌కో, బొంబాయికో, బెంగుళూరుకో, చెన్నైకో తరలిపోవల్సి వచ్చిందంటే అంతకంటే సిగ్గు చేటు లేదు. వీరు పెద్ద పెద్ద ఉద్యోగాల కోసం తరలిపోవడం లేదు. నెలకు రూ. 15 వేలు లేక రూ. 5 వేల కోసమో తరలిపోవడం లేదు. కేవలం నెలకు రూ.3 వేలకు హైదరాబాద్ లేక బెంగుళూర్‌కు వెళ్లుతున్నారు. అందరికీ వికేంద్రీకరించని అభివృద్ధి. రాష్ట్రంలో కనీసం వేయి చిన్న పట్టణాలను ఏర్పాటు చేసి ఒకొక్క చిన్న

పట్టణానికి రూ. 50 వేలు మంజూరు చేసి పూర్తి మౌలికసదుపాయాల కల్పన చేయండి. అక్కడ ఉపాధి కల్పన కోసం శిక్షణను ఇచ్చి, అక్కడ పరిశ్రమల ఏర్పాటు కోసం ప్రోత్సాహకాలు ఇచ్చి, ఎన్ని పరిశ్రమలకు ఎన్ని వేల కోట్ల రూపాయలు సబ్సిడీలు ఇచ్చారని ఈవేళ ప్రస్తావనకు వచ్చింది. ఆ సబ్సిడీలు ఆ స్థాయిలో ఇచ్చి లక్షలాది మందికి ఉపాధి కల్పించే ఏర్పాట్లు చేయాలి. Food processing అందులో భాగంగా అయితే చాలా సంతోషం. దయచేసి వికేంద్రీకరించిన ఆస్తి కల్పన కోసం, ఉపాధి కల్పన కోసం మీరు ప్రయత్నం చేస్తారని ఆశిస్తున్నాను. చివరిగా ఒక మాట గాంధీజీ talisman గవర్నర్ గారి ప్రసంగంలో ఉదహరించారు. ఈ ప్రసంగాలు ఎవరు తయారు చేస్తున్నారో గాని చాలా చక్కటి కోర్స్ ఇస్తున్నారు. గతంలో గవర్నర్ గారి ప్రసంగంలో నారాయణన్ గారు అద్భుతంగా చెప్పిన మాటను ఉదహరించారు. ఆ మాటను ప్రభుత్వంలో వున్న వారు చదివారో లేదో, గుండెలలోకి ఎక్కించుకున్నారో లేదో ఈ రోజు ఏమో గవర్నర్ గారి ప్రసంగంలో గాంధీజీ talismanను నేను ఎప్పుడు నా ఎదురుగా పెట్టుకుంటాను, వాటిని నిజంగా పాటించే ప్రయత్నం చేస్తాను. దానిలో బాపూజీ చెప్పింది మరొకసారి సభ దృష్టికి తీసుకొని వస్తాను. బాపూజీ చెప్పింది మారుమూల పూరి గుడిసేలో వున్న వాడికి సహాయం చేయమని చెప్పలేదు. మారుమూల పూరిగుడిసెలో వున్న ఆ సామాన్యుడి జీవితం మీద తనకు అధికారం పెరిగేటట్లైతే ఆపని చేయండన్నాడు. ప్రజల శక్తి సామర్థ్యాలు పెంచండన్నారు, జవసత్వాలను పెంచండన్నారు, ఆత్మ స్థైర్యాన్ని, పెంచండన్నారు, ఆత్మ విశ్వాసాన్ని పెంచండన్నారు. వాళ్లను సంపద సృష్టించే పౌరులుగా తయారు చేయండి గాని బికారులుగా, బిచ్చగాళ్లుగా తయారు చేయకండి, మీరిచ్చే ఎంగిలి మెతుకుల కోసం నిరంతరం వేచి ఉండేవాళ్లుగా తయారు చేస్తే ఈ దేశంలో ఉండేది పౌరులు కాదు బిచ్చగాళ్లని మహాత్మాగాంధీ స్పష్టంగా, ప్రత్యక్షంగా, పరోక్షంగా ఎన్నోసార్లు చెప్పారు. గవర్నర్ గారి ద్వారా ఆ మాటలను మీరు వినిపించారు. దయచేసి ఆ మాటలను అర్థం చేసుకోమని కోరుతున్నాను.

అధ్యక్షా, ఒక తహషీల్దారు గారు ఉన్నారు. ఆ తహషీల్దారు గారి మీద కాన్ఫిడెన్షియల్ రిపోర్టు వ్రాయమని కలెక్టర్ గారి దగ్గరకు వచ్చింది. ఈయన ఇరవై సంవత్సరాల అనుభవం కలిగిన తహషీల్దారని వ్రాశారు. ఇది ఆ పై అధికారి దగ్గరకు వెళ్లింది. ఆయన ఏం వ్రాశారంటే "ఇది నేను ఒప్పుకోను. ఒక్క సంవతరం అనుభవాన్ని ఇరవై సంవత్సరాలు రిపీట్ చేసిన తహషీల్దార్ ఈయన అని అన్నారు " ఇవ్వాళ జరుగుతున్నది, గత అనుభవాన్ని బేరీజు వేసుకుని భవిష్యత్తును నిర్మించుకోవడమే కాకుండా గత అనుభవం నుంచి పాఠాలు నేర్చుకుని పంథాన్ని అవసరమైనచోట మార్చుకోవడం కాకుండా ఎంతసేపటికి చర్విత చర్వణం, ఎంతసేపటికి పాత చింతకాయ పచ్చళ్లు , ఎంతసేపటికి పాత విధానాలు, పాత మాటలు తప్ప ఈ దేశ అవసరాలు, ఈ జాతి అవసరాలు ఈ రాష్ట్రంలో అన్ని ప్రాంతాల ప్రజల అవసరాలు పట్టించుకునే శక్తి లేనటువంటి దురవస్థను మనం చూస్తున్నాం. గవర్నర్ ప్రసంగంలోని చాలా భాగాలు దానికి ఉదాహరణ. దయచేసి ఈ విమర్శను సహేతుకమైన విమర్శగా, ఆరోగ్యవంతమైన విమర్శగా మీరు స్వీకరించండి. దీని నుంచి పాఠాలు నేర్చుకుని ఈసారి గవర్నర్ ప్రసంగంలో గత సంవత్సరంలో

ఈ రకంగా దిశను మేము మార్చాం, దశ తిప్పాం, ఈ రాష్ట్ర భవిష్యత్తును మారుస్తున్నామని సగర్వంగా చెబుతారని ఆశిస్తూ గవర్నర్ ప్రసంగంపై నాకు మాట్లాడేందుకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ ముగిస్తున్నాను.

MR.DY.SPEAKER: The House is adjourned to meet again at 9-00 AM tomorrow, i.e., on Friday, the 19th of February 2010.

**(The House then adjourned at 1-58 PM to meet again at 9-00AM on Friday, the 19th of February 2010)**